అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 19-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 320 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల : 6.50

లంబాడీల ద్రోహి కేటీఆర్

కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లంబాడీలను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలునాయక్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ లంబాడీల ద్రోహి అని విమర్శించారు. లంబాడీల కోసం బీఆర్ఎస్ వద్ద ఎలాంటి ఎజెండా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కారిడార్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఉద్యోగాలొస్తాయని తెలిపారు. ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ముసుగులు వేసుకొని అధికారులపై దాడులు చేశారని ఆరోపించారు. అమాయక గిరిజనులను అడ్డం పెట్టుకొని పబ్బం గడపాలని కేటీఆర్ చూస్తున్నారని విమర్శించారు. 1,350 ఎకరాల భూమి లో 200ఎకరాలు మాత్రమే గిరిజనులవని స్పష్టం చేశారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ లగచర్ల ఘటనలో అరెస్టైన ఏడుగురికి భూములు లేవని తెలిపారు. ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా ప్రభుత్వం భూసేకరణ జరుపుతోందని చెప్పారు. భూములు కోల్పోయిన వారికి 4 రెట్లు రెట్టింపుగా పరిహారం చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్ మాట్లాడుతూ లగచర్ల ఘటన ముందస్తు కుట్ర అని విమర్శించారు. కేటీఆర్ నరేందర్ రెడ్డిని ఉసిగొల్పారనీ, రాళ్లు, కర్రలు తెప్పించుకుని అధికారులపై దాడులు చేయించారని ఆరోపించారు. కలెక్టర్లపై దాడులు చేయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

హౌసింగ్, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ : సమావేశానికి ఎంపీ చామల హాజరు

హౌసింగ్, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సమావేశానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో కమిటీ చైర్మెన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో రాజస్థాన్‌లో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పట్టణ వ్యవహారాల అధికారులు, హౌసింగ్ అధికారులు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

మహేష్ కుమార్ గౌడ్‌కు : ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు - 2024ను అందుకున్నారు. తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ అవార్డును ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అందజేశారు. మహేష్ కుమార్ గౌడ్‌ను శాలువా, జ్ఞాపిక ,పూలమాలతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జాతీయ సమైక్యత, మత సామరస్యం, శాంతి స్థాపనకై కృషి చేయాలని కోరారు. అవార్డు అందుకున్న సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కాళోజీ ఆత్మ ఘోషిస్తుంది..

● ఎస్ మధుసూదనాచారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్‌లోని కాళోజీ కళా మందిరాన్ని ప్రారంభిస్తే ఆయన ఆత్మ ఘోషిస్తుందని శాసన మండలి ప్రతిపక్ష నేత ఎస్ మధుసూదనాచారి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమ భరత్ కుమార్, డాక్టర్ ఆంజనేయ గౌడ్, పల్లె రవికుమార్, ఆలకుంట హరి తదితరులతో కలిసి మధుసూదనాచారి విలేకరుల సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభ జరుపుకుం టోందనీ, కాళోజీ సత్య వాది అయితే రేవంత్ రెడ్డి అసత్యవాది అని విమర్శించారు. ఏడాది పాలనలో ఏం ఉద్ధరిం చారని ప్రశ్నిం చారు. ఆ పార్టీ జరపాల్సింది విశ్వాస ఘాతుక సభలు, విధ్వంస సభలని ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయని కాంగ్రెస్‌కు వరంగల్‌లో సభ పెట్టే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ఏ ఒక్క వర్గం కూడా ఈ ఏడాది పాలనలో సంతోషంగా లేదని తెలిపారు.

ఫామ్ నెం. ఐఎన్‌సి -25 ఎ

రీజనల్ డైరెక్టర్ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సౌత్ ఈస్ట్ రీజియన్ వారి ముందు

2014, కంపెనీలు (ఇన్ కార్పొరేషన్) రూల్స్ లోని రూల్ 41 మరియు 2013 కంపెనీల చట్టంలోని అధికరణ 14, 2013, కంపెనీల చట్టం విషయంలో

మరియు

అస్పిరో ఫార్మా లిమిటెడ్ (CIN U24100TG2014PLC092771) విషయంలో దానియొక్క నమోదిత కార్యాలయం ప్లాట్ నెం.23, సర్వే నెం. 321, బయోటెక్ పార్క్ ఫెస్-III, కర్కపట్ల గ్రామం, మెదక్ మర్కుక్ మండల్, మెదక్ జిల్లా -502281 తెలంగాణ, ఇండియాలో కలిగియున్నది

......దరఖాస్తుదారు

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా అటువంటి మార్పు అమలుచేయుటకు 19-08-2024 జరిగిన అసాధారణ సాధారణ సమావేశములో జారీ అయిన ప్రత్యేక తీర్మానం ప్రకారం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలోనికి మార్పుటకు కొరకు మరియు ముందు చెప్పబడిన రూల్స్ తో చదువుకుని, 2013, కంపెనీల చట్టంలోని అధికరణ 14 కింద కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ప్రతిపాదించింది. కంపెనీ ప్రతిపాదించిన మార్పు / హోదా ద్వారా అమలుచేయుటకు ఏ వ్యక్తి అయినా వారి యొక్క ఆసక్తిని తెలియచేయవచ్చును లేదా తెలియచేయుటకు గల కారణాలు లేదా దిగువ పేర్కొనిన చిరునామా వద్దకు దాని యొక్క నమోదిత కార్యాలయం వద్దకు కంపెనీ దరఖాస్తుదారులకు ప్రతితో ఈ నోటీసు ప్రచురణ అయినా తేదీ నుండి పద్నాలుగు (14)రోజులలోగా సంబంధిత రీజినల్ డైరెక్టర్ (3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం గ్రామం, హయత్నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి వ్యతిరేకించుటకు గల కారణాలు మరియు అతని ఆసక్తి స్వభావము వివరిస్తూ అఫిడవిట్ సహకారం ద్వారా అతని అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపవలెను. ప్లాట్ నెం.23, సర్వే నెం. 321, బయోటెక్ పార్క్ ఫెస్-III, కర్కపట్ల గ్రామం, మెదక్ మర్కుక్ మండల్, మెదక్ జిల్లా -502281 తెలంగాణ, ఇండియా

దరఖాస్తుదారుని తరఫున
అస్పిరో ఫార్మా లిమిటెడ్
sd/-
Mr సుదర్శన్ పల్లప్
కంపెనీ సెక్రటరీ
M. No. ACS 14076

తేదీ : 19-10-2024
స్థలం: హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ : మల్కాజిగిరి సర్కిల్-28

నిట్ నెం. నిట్ నెం. 41/EE-28/SBZ/GHMC/2024-25 పని యొక్క పేరు మెయింటెనెన్స్ వర్క్స్ ఇతరత్రా-01 అంచనా మొత్తం (రూ.లక్షలలో) 15.00 బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది & సమయం/ బిడ్ స్వీకరణకు ముగింపు తేది & సమయం 19-11-2024 & మ.02:30 గం. 26-11-2024 & మ.02:30 గం. ఆఫీసర్ యొక్క పేరు & చిరునామా, సెల్ నెం. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, 9154796465 తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డివిజన్ నెం. 28, జిహెచ్ఎంసి.

DIPR R.O.No.6716-PP/CL/ADVT/1/2024-25, Dt: 18.11.2024

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా : ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, ప్లాట్ నెం.14, కెజిఆర్ నగర్ కాలనీ, బడంగ్‌పేట మెయిన్ రోడ్, కంచన్‌బాగ్ పి.ఓ. హైదరాబాద్, తెలంగాణ-500058.
Ph: 040-29345692E-Mail:br0692@sib.co.in

బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన బంగారం వేలం కొరకు

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయాలని కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఏదైతే ఉన్నదో ప్రాతిపదికన" & "అక్కడ ఏదైతే ఉన్నదో ప్రాతిపదికన" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత శ్రీ. అంబె జగపతిబాబు 0692.653.33384., డబ్ల్యూటి : 12 0692.653.33386.,డబ్ల్యూటి : 13 కొరకు 27.11.24న మ.12.00గం.ల నుండి సా.03.00గం.ల వరకు https://egold. auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును. మరింత సమాచారం కోసం ఆక్షన్ టైగర్‌ను 6352632523 వద్ద సంప్రదించగలరు.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
48-14-111, శ్రీ నిత్యా కాంప్లెక్స్, విశాఖపట్నం-530013.
ఫోన్ నెం: 0891-2567546 / 2505919. ఈ-మెయిల్: iob2579@iob.in

సెక్యూర్డ్ స్థిరాస్తి అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) / రూల్ 9(1) క్రింద జారీ చేయబడినది)

దిగువ వారికి
1) మెస్సర్స్ శ్రీ శివకామేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ, # 396/2ఎహెచ్, డోర్ నెం.5-353, విద్యా నగర్, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175.
2) శ్రీమతి మండవ సుజాత (తనఖాదారు & హామీదారు), భర్త. శ్రీ మండవ వెంకటేశ్వర రావు, డి.నెం.2-127/1, గాంధీ చౌక్, వీనస్ బజార్, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101.
3) శ్రీ మండవ శ్రీధర్ (తనఖాదారు & హామీదారు), తండ్రి. శ్రీ మండవ వెంకటేశ్వర రావు, డి.నెం.2-127/1, గాంధీ చౌక్, వీనస్ బజార్, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101.
4) శ్రీమతి మండవ కుసుమ కుమారి (తనఖాదారు & హామీదారు), భర్త. శ్రీ మండవ శ్రీధర్, డి.నెం.2-127/1, గాంధీ చౌక్, వీనస్ బజార్, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101.
5) శ్రీమతి దామచర్ల ప్రసన్న కుమారి (హామీదారు), ప్లాట్ నెం.301, కనక దుర్గ కాంప్లెక్స్, III ఫేజ్, శ్రీ కనక దుర్గ గుడి ఎదురుగా, KPHB కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500072.
6) శ్రీమతి దామచర్ల లక్ష్మీ కిరణ్మయి (హామీదారు), ప్లాట్ నెం.301, కనక దుర్గ కాంప్లెక్స్, III ఫేజ్, శ్రీ కనక దుర్గ గుడి ఎదురుగా, KPHB కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500072.
7) శ్రీమతి బోడె మాధవి (హామీదారు), డి.నెం.13-88, పోరంకి, పెనమలూరు మండలం, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521137

సర్ / మేడమ్,
1) సర్ఫేసి చట్టం 2002 యొక్క నిబంధనల ప్రకారం మీ పై రికవరీ చర్యలు తీసుకొనుటకు ఇది సూచన.
2) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 నిబంధన ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ యొక్క అధీకృత అధికారి గారు అయిన దిగువ సంతకందారునకు లభించిన అధికారములతో దిగువ తెలిపిన సదరు షెడ్యూల్ ఆస్తి స్వాధీనం చేసుకుంటూ **తేది.07.11.2024 న స్వాధీనత నోటీసు** జారీచేయడమైనది సదరు స్వాధీనత నోటీసును **తేది.12.11.2024 న నవ తెలంగాణ** దినపత్రికలలో ప్రచురించబడినది.
3) పైన తెలిపిన ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు అయిన మీరు విఫలమైనారు. కావున డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత **తేది.12.08.2024 న రూ.28,38,80,020/-** (అక్షరాల ఇరవై ఎనిమిది కోట్ల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల ఇరవై రూపాయలు మాత్రమే) **తేది.31.07.2024** నాటికి తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఎన్‌పిఎ తేది నుండి చెల్లించవలెను. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క రూల్స్ 2002 యొక్క సెక్షన్ 13(4) అనుబంధమైన రూల్స్ 8 & 9 ప్రకారం దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే"** అను పద్ధతిన విక్రయించుటకు నిర్ణయించడమైనది.
4) దిగువ సంతకందారునిచే ఇ-వేలం ద్వారా దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయిస్తున్నామని మీకు **30 రోజుల నోటీసు** జారీచేస్తున్నాము.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : (శ్రీ మెస్సర్స్ శివకామేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి పేరున గల ఆస్తి)
(దస్తావేజు నెం.404/2007, తేది.01.02.2007 ప్రకారం ఆస్తి)

కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట, విద్యానగర్, సబ్ డివిజన్ నెం.396/2ఎ2హెచ్, సర్వే నెం.396, డి.నెం.5-353 లోని విస్తీర్ణం ఎకరా 14.00 సెంట్లులోని వ్యవసాయేతర భూమి మరియు నిర్మాణంతో ఉన్న కాలేజ్ భవనం మెస్సర్స్ శ్రీ శివకామేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి పేరున కలదు. హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : శ్రీమతి వై. కమలమ్మ గారి ఆస్తి, ఉత్తరం : ఉమ్మడి దారి, దక్షిణం : శ్రీ జి. రంగా రావు గారి ఆస్తి.

ఆస్తి నెం.2 : (ఎకరా 15.50 సెంట్లులోని శ్రీ మండవ శ్రీధర్ గారి పేరున గల ఆస్తి మరియు ఎకరా 1.00 సెంట్లులోని శ్రీమతి మండవ కుసుమ కుమారి గారి పేరున గల ఆస్తి)
(దస్తావేజు నెం.473/2007, తేది.05.02.2007 మరియు దస్తావేజు నెం.4982/2007, తేది.22.10.2007 ప్రకారం ఆస్తి)

ఐటమ్ నెం.1 : కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట టౌన్ మరియు మండలం మరియు సబ్-రిజిస్ట్రీ వద్ద గల ఆర్.ఎస్.నెం.396/2ఎ2హెచ్/1 లోని విస్తీర్ణం ఎకరా 15.50 సెంట్లులోని వ్యవసాయేతర భూమి శ్రీ మండవ శ్రీధర్, తండ్రి. మండవ వెంకటేశ్వర రావు గారి పేరున కలదు.

ఐటమ్ నెం.2 : కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట టౌన్ మరియు మండలం మరియు సబ్-రిజిస్ట్రీ వద్ద గల ఆర్.ఎస్.నెం.396/2ఎ2హెచ్/1 లోని విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లులోని వ్యవసాయేతర భూమి శ్రీమతి మండవ కుసుమ కుమారి, భర్త. శ్రీధర్ గారి పేరున కలదు.

ఐటమ్ నెం.1 యొక్క హద్దులు : తూర్పు : శ్రీమతి ఏలూరి కమలమ్మ & ఇతరులు యొక్క ఆస్తి, పడమర : బైపాస్ రోడ్డు, ఉత్తరం : శ్రీమతి ఏలూరి కమలమ్మ & ఇతరులు యొక్క ఆస్తి, దక్షిణం : కాలువ (కెనాల్) భౌతిక వాగు.

ఐటమ్ నెం.2 యొక్క హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : శ్రీ మండవ శ్రీధర్ గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : శ్రీ మండవ శ్రీధర్ గారికి చెందిన ఆస్తి, దక్షిణం : శ్రీ మండవ శ్రీధర్ గారికి చెందిన ఆస్తి.

తేది : 16.11.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ | IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) | CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్‌పెట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

ది సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ లోన్స్ పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలు వారి సదరు ఆస్తుల తాకట్టు ద్వారా హామీచూపబడినవి. ఆ విధంగా వారు సదరు రుణ ఒప్పందాల నియమాలు& నిబంధనలను పాటించుటలో విఫలమయ్యారు. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణం ఎన్‌పిఏగా వర్గీకరించబడినది. వారిచే ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత ప్రత్యేకంగా వివరించి జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనుట జరిగింది మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ వర్తించబడుతుంది మరియు వారి సదరు తేదీల నుండి వర్తించుతూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం దానిని చార్జ్‌చేయుట జరుగుతుందని తెలియజేయనైనది.

క్ర. సం	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం
1	42565411 & 75083329	ఆస్తి పై రుణం	1. ఎస్. అశోక్ కుమార్ 2. ఎస్.లక్ష్మి	28.10.2024	INR 75,59,332.02/-

ఆస్తికి సంబంధించి ఇంటి నెం.1-11-62, దీని యొక్క నిర్మిత విస్తీర్ణం 1560చ.అ. (ఆర్‌సిసి), దీనితో పాటుగా స్థలం యొక్క విస్తీర్ణం 184.88చ.గ మరియు 39.92చ.గ. పిఎఫ్ ఉమ్మడి దారి, మొత్తం విస్తీర్ణం 224.88చ.గ లేదా 187.92చ.మీ. తోకట్ట గ్రామం, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, కంటోన్మెంట్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500011. మరియు హద్దులు: **తూర్పు: పొరుగువారి నివాసం ఇంటి నెం.1-11-77, పడమర: వీధి, ఉత్తరం: ఉమ్మడి దారి మరియు ఇంటి నెం.1-11-61 యొక్క పోర్షన్, 1-11-63& పోర్షన్, ఇంటి నెం.1-11-62, దక్షిణం: ఇంటి నెం.1-11-76.**

ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా పై పట్టికలో పేర్కొన్నట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)వారికి బకాయి వున్న మొత్తాలను వారి సదరు తేదీల నుండికాంట్రాక్చువల్ రేటుతో దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ।।వాటిని చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు బకాయి వున్న [illegible] మొత్తాల రియలైజేషన్ ఐ దినపై పేర్కొన్న ఆస్తుల తాకట్టు పై SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) క్రింద క్రింది సంతకందారుచే తగిన చర్యలు తీసుకొనుట ప్రారంభించబడినది. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేధింపబడినారు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

తేది:19-11-2024
ప్రదేశం: హైదరాబాద్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	క్రిస్టోఫర్ డెంట్ /ట్రెసా డెంట్/ LBHYD00005218575/ TBHYD00006434677	(రుణపత్రంలో వివరించినది/ఆస్తి పత్రంలో కవరైనది:- ఇంటి నెం.3-13-142/8 మొత్తం, ప్లాట్ నెం. 117, సర్వే నెంబర్ : 95లో, విస్తీర్ణం : 267 చ.గజాలు, 223.2 చ.మీటర్లు, చాణిక్యపురి వద్ద ఉన్నది, మల్లాపూర్ గ్రామం, ఉప్పల్ మండలం, కాప్రా మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, ఎస్.ఆర్.ఓ. ఉప్పల్ క్రింద మరియు సరిహద్దులు :- ఉత్తరం: ప్లాట్ నెం. 116, దక్షిణం :ప్లాట్ నెం. 118, తూర్పు : ప్లాట్ నెంబర్లు: 131 & 132, పడమర: 25' వెడల్పు రోడ్. / లాంఛనప్రాయ స్వాధీనత: 13.11.2024.	03/06/2024 Rs. 48,46,807.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 19, 2024
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

NETTLINX Your Power to Communicate

NETTLINX LIMITED, # 5-9-22, Flat No. 303, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad - 500 063 Telangana State. India. Tel : +91-40-23232200 Fax. +91-40-23231610, E-mail : secretarial@nettlinx.org | URL : www.nettlinx.com
CIN: L67120TG1994PLC016930

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ ("ద యాక్ట్") దీనితో పాటు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవదగిన రూల్స్ 20 మరియు వీటితో పాటుగా చదవదగిన నిబంధనలు మరియు రూల్స్, జనరల్ సర్క్యులర్ నెం.14/2020 మరియు (తేది.08 ఏప్రిల్, 2020), జనరల్ సర్క్యులర్ నెం.17/2020, (తేది.13 ఏప్రిల్, 2020). సర్క్యులర్ నెం.20/2020 (తేది:5,మే,2020), సర్క్యులర్ నెం.02/2021 (తేది:13,జనవరి,2021), సర్క్యులర్ నెం.19/2021 (తేది:8,డిసెంబర్,2021), సర్క్యులర్ నెం.21/2021 (తేది:14,డిసెంబర్,2021) మరియు సర్క్యులర్ నెం.2/2022 (తేది:5,మే,2022),సర్క్యులర్ నెం.10/2022 (తేది:28,డిసెంబర్,2022) మరియు సర్క్యులర్ నెంబర్ SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/4, తేది:5,జనవరి,2023, మాస్టర్ సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/PoD-2/CIR/P/2023/120,తేది:11,జులై,2023, సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/167,తేది:7,అక్టోబర్,2023 మరియు దీనితో పాటుగా చదవదగిన జనరల్ సర్క్యులర్ నెం.09/2024, తేది:19,సెప్టెంబర్,2024 మరియు పైన పేర్కొన్న సర్క్యులర్స్‌తో పాటుగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ద్వారా కొనసాగింపుగా జారీ చేయబడిన సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133,తేది:3, అక్టోబర్,2024 సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబీ"), సెక్రటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్ ("ఎస్ఎస్-2") దీనితో పాటు చదవదగిన మరియు వర్తింపదగిన చట్టాలు మరియు నిబంధనలు, ఎప్పటికప్పుడు సవరించిన నిబంధనలు (చట్టబద్ధమైన సవరణలు లేదా కాలానుగుణంగా రీఎనాక్ట్‌మెంట్స్) నెట్‌లింక్స్ లిమిటెడ్ (ద "కంపెనీ") యొక్క సభ్యుల ద్వారా ప్రతిపాదించిన తీర్మానాలను సభ్యులంతా పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటింగ్ నిర్వహించేందుకు నెట్‌లింక్స్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క సభ్యుల అంగీకారం కోసం ఇ-ఓటింగ్ నిర్వహించబడును ("పోస్టల్ బ్యాలెట్/ ఇ-ఓటింగ్").

క్ర.సం.	తీర్మానాల వివరణ	తీర్మానాల రకం
1	కంపెనీ యొక్క స్వతంత్ర్య డైరెక్టర్‌గా శ్రీ శ్రీనివాస రావు కుద్రా గారిని (డిఐఎన్ నెం.06386417) నియమించడం.	ప్రత్యేక తీర్మానం
2	కంపెనీ యొక్క స్వతంత్ర్య డైరెక్టర్‌గా శ్రీ సత్య రాజు శేఖర్ ప్రహరాజు గారిని (డిఐఎన్ నెం.10832201) నియమించడం.	ప్రత్యేక తీర్మానం

పైన పేర్కొన్న ఎంసిఏ సర్క్యులర్స్‌లోని నిబంధనలకు అనుగుణంగా, పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు ("నోటీసు") వివరణాత్మక స్టేట్‌మెంట్‌తో పాటుగా 18,నవంబర్,2024 తేదీన పంపించడం జరిగింది. సభ్యుల రిజిస్టర్/కంపెనీ ద్వారా నిర్వహించబడుతున్న లబ్దిదారులైన యజమానుల జాబితాలో పేర్లున్న సభ్యులకు/ సంబంధిత డిపాజిటరీలకు వాణిజ్య నిర్వహణ పని గంటల చివరలో అనగా 15,నవంబర్,2024 తేదీన ("ద కటాఫ్ తేది")మరియు ఎవరివైతే ఇ-మెయిల్ ఐడీలు కంపెనీ/డిపాజిటరీల వద్ద అందుబాటులో ఉన్నాయో వారికి పంపడం జరిగింది. పైన పేర్కొన్న సర్క్యులర్స్ ప్రకారం, సభ్యులంతా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే ఓటు నమోదు చేయవచ్చును. ఇంకనూ, పైన పేర్కొన్న సర్క్యులర్స్‌కు ప్రకారం, పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక కాపీలు మరియు పోస్టల్ బ్యాలెట్ ఫామ్స్ మరియు ప్రీపెయిడ్ బిజినెస్ ఎన్వెలప్‌లను సభ్యులకు పంపడం జరగదు.

నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.nettlinx.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్స్www.bseindia.com, www.msei.comలలో మరియు వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.vccipl.com లో అందుబాటులో ఉంటుంది.

రిమోట్ ఇ-ఓటింగ్ నిర్వహణకు సూచనలు :

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ మరియు దీనితో పాటు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 [illegible]

[illegible] 19,నవంబర్,2024 [illegible] 18,డిసెంబర్,2024 [illegible]

1. భౌతిక రూపంలో వాటాలున్న షేర్‌హోల్డర్స్: [illegible] info@vccilindia.com [illegible] cs@nettlinx.org, secretarial@nettlinx.org [illegible]

2. డీమ్యాట్ రూపంలో వాటాలున్న షేర్‌హోల్డర్స్: [illegible] info@vccilindia.com [illegible] cs@nettlinx.org, secretarial@nettlinx.org [illegible]

[illegible] www.nettlinx.com [illegible] www.bseindia.com, www.msei.com [illegible] www.vccipl.com [illegible]

[illegible] www.evotingindia.com [illegible] helpdesk.evoting@cdslindia.com [illegible] 022-23058542/43 [illegible] helpdesk.evoting@cdslindia.com [illegible]

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున ఆదేశాల మేరకు
For NETTLINX LIMITED
సం/-
మనోహర్ లోకా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00140229

ప్రదేశం: హైదరాబాద్
తేది:18-11-2024

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పి ఉదయచలరావు / పి రంగప్రసాద్ / LBHYD00006219412/ LBHYD00006234637	(రుణపత్రంలో వివరించినది/ఆస్తి పత్రంలో కవరైనది:- ఇంటి యొక్క రెసిడెన్షియల్ సౌతర్న్ పోర్షన్ మొత్తం మరియు భాగం, మున్సిపల్ నెం. 24-3/45/4 కలిగియున్నది, పిటిఐఎన్ నెం. 1170603370 (పాత ఇ.నెం. 24-4/19), ప్లాట్ నెం.19 యొక్క పార్ట్‌పై. విస్తీర్ణం :109.00 చ.గజాలు లేదా 91.13 చ.మీటర్లు, (81 చ.గజాలు+ 28 చ.గజాలు), గ్రౌండ్ ఫ్లోర్ యొక్క ప్లింత్ ఏరియా 900 చ.అడుగులు కలిగియున్నది మరియు మొదటి అంతస్తు యొక్క ప్లింత్ ఏరియా 900 చ.అడుగులు కలిగియున్నది. మొత్తం : 1800 చ.అడుగుల ఆర్‌సిసి, సర్వే నెంబర్లు : 513/1, 514/1 మరియు 515/1, విమలాదేవినగర్ వద్ద ఉన్నది, విష్ణుపురి ఎక్స్‌టెన్షన్, జిహెచ్ఎంసి మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం క్రింద, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా,తెలంగాణ మరియు సరిహద్దులు :- ఉత్తరం: ప్లాట్ నెం. 19 యొక్క పార్ట్‌పై ఇ: 24-3/45/4 యొక్క పార్ట్, దక్షిణం : ప్లాట్ నెం. 19 యొక్క పార్ట్‌పై ఇ: 24-3/45/4 యొక్క పార్ట్, తూర్పు : 20'-0" వెడల్పు రోడ్. పడమర: పొరుగువారి ఆస్తి / లాంఛనప్రాయ స్వాధీనత: 13.11.2024.	06.05.2024 Rs. 35,90,456.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 19, 2024,
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

SOM DATT FINANCE CORPORATION LTD.
CIN: L65921TS1993PLC188494
REGD OFFICE: 8-2-502/1/A, Ground Floor, JIVI Towers, Road No 7, Banjara Hills, Hyderabad, Telangana-500034, India.
Tel.: +9810228093, E-mail id: compliancesdfl@gmail.com,
Website: www.somdattfin.com

పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా సోమ్ దత్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క సభ్యులకు ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014, సవరించినట్లుగా ("మేనేజ్‌మెంట్ రూల్స్")ఈ లోని రూల్ 20 మరియు రూల్ 22తో చదవగల కంపెనీల చట్టం,2013 ("చట్టం")లోని సెక్షన్ 108 మరియు 110 ("చట్టం") ప్రకారం మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ సర్క్యులర్‌లు"), అలాగే సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది.8 ఏప్రిల్, 2020, 17/2020 తేది.13 ఏప్రిల్, 2020 మరియు ఇటీవలి ఒకటి జనరల్ సర్క్యులర్ నెం.09/2024 తేది.19 సెప్టెంబర్, 2024 ప్రకారం రిమోట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్ మాత్రమే ("రిమోట్ ఇ-ఓటింగ్") ద్వారా స్పెషల్ రిజల్యూషన్ గా ప్రత్యేక తీర్మానంగా ఆమోదించుటకు కంపెనీ యొక్క ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ.రాజీవ్ సింగ్ దిల్లార్ (డిఐఎన్: 08651668) యొక్క రీఅపాయింట్‌మెంట్ కొరకు వాటాదారుల ఆమోదం కోరుతున్నారు.

ఎంసిఏ సర్క్యులర్‌లకు అనుగుణంగా, కంపెనీ 18 నవంబర్ 2024, సోమవారం నాడు ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీసును 15 నవంబర్ 2024, శుక్రవారం ("కటాఫ్ తేదీ") పని వేళలుముగిసే సమయానికి, పంపడాన్ని పూర్తి చేసింది, వరుసగా కంపెనీ/డిపాజిటరీలచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్/ బెనిఫిషియల్ ఓనర్స్ జాబితాలో పేర్లు కనిపించిన కంపెనీ సభ్యులు) మరియు వీరి ఇ-మెయిల్ చిరునామాలు కంపెనీ/డిపాజిటరీలతో నమోదు చేయబడ్డాయి.

పోస్టల్ బ్యాలెట్ నోటీసు ("నోటీస్") కంపెనీ వెబ్‌సైట్: www.somdattfin.com లో, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("ఎన్ఎస్‌డిఎల్") వెబ్‌సైట్: www.evoting.nsdl.com లో మరియు కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు జాబితా చేయబడిన బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com లో అందుబాటులో ఉంది.

కంపెనీ తన సభ్యులందరికీ రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి ఎన్ఎస్‌డిఎల్ యొక్క సేవలను నిమగ్నం చేసింది. రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి 19 నవంబర్ 2024, మంగళవారం ఉ.9:00 గంటలకు (ఐఎస్‌టి) ప్రారంభమై మరియు 18 డిసెంబర్ 2024, బుధవారం సా.5:00 గంటలకు(ఐఎస్‌టి) ముగుస్తుంది. ఇ-ఓటింగ్ మాడ్యూల్ ఆ తర్వాత ఎన్ఎస్‌డిఎల్ ద్వారా నిలిపివేయబడుతుంది.

తమ ఇ-మెయిల్ చిరునామాలను అప్‌డేట్ చేయని సభ్యులు తమ డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో ఎలక్ట్రానిక్ రూపంలో కలిగి ఉన్న షేర్లకు సంబంధించి మరియు భౌతిక రూపంలో ఉన్న షేర్లకు సంబంధించి, కంపెనీ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ఆర్‌సిఎంసి షేర్ రిజిస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ ("ఆర్‌టిఏ") వారికి వ్రాసి రిజిస్టర్ చేసుకోవాలని అభ్యర్థించారు లేదా investor.services @rcmcdelhi.com కు ఇమెయిల్ ద్వారా లేదా ఇన్వెస్టర్ సెల్, ఆర్‌సిఎంసి షేర్ రిజిస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ బి-25/1, మొదటి అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-2, న్యూఢిల్లీ-110020 వారికి పోస్ట్ ద్వారా తెలియజేయవచ్చును.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను న్యాయంగా మరియు పారదర్శకంగా నిర్వహించడం కోసం బోర్డు స్క్రూటినైజర్‌గా శ్రీమతి జ్యోతి నారంగ్ (సభ్యత్వం నెం.5698, సిపి నెం.5199), నవీన్ నారంగ్ &అసోసియేట్స్ యొక్క పార్ట్‌నర్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్‌ను నియమించింది.

స్క్రూటినైజర్ ఇ-ఓటింగ్ యొక్క పరిశీలనను పూర్తి చేసిన తర్వాత బోర్డు లేదా బోర్డు ద్వారా అధికారం పొందిన ఇతర వ్యక్తికి తన నివేదికను సమర్పిస్తారు మరియు ఫలితాలు 20 డిసెంబర్ 2024, శుక్రవారంన లేదా అంతకు ముందు ప్రకటించబడుతుంది. ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్: www.somdattfin.com, ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్: www.evoting.nsdl.com మరియు కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు పేర్కొన్న తేదీలో జాబితా చేయబడిన బిఎస్ఇ లిమిటెడ్ ("బిఎస్ఇ") కి తెలియజేయబడుతుంది.

ఏవైనా సందేహాలు ఉంటే, మీరు షేర్‌హోల్డర్‌ల కోసం తరచుగా అడిగే ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) మరియు www.evoting.nsdl.com లో డౌన్‌లోడ్ సెక్షన్‌లో అందుబాటులో ఉన్న షేర్‌హోల్డర్‌ల కోసం ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ని చూడవచ్చు లేదా 022-4886 7000 మరియు 022-2499 7000 కి కాల్ చేయవచ్చు లేదా శ్రీ.అమిత్ విశాల్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, ఎన్ఎస్‌డిఎల్ లేదా శ్రీ.సంజీవ్ యాదవ్, అసిస్టెంట్ మేనేజర్, ఎన్ఎస్‌డిఎల్ evoting@nsdl.co.in. కు అభ్యర్థన పంపవచ్చును. మీరు ఎన్ఎస్‌డిఎల్, 4వ అంతస్తు, 'ఏ' వింగ్, ట్రేడ్ వరల్డ్, కమలా మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013 వారికి కూడా సంప్రదించవచ్చు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
సోమ్ దత్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కొరకు
సం/-
నేహా అగర్వాల్
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: నవంబర్ 18, 2024

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏదైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	బొట్టా రామలక్ష్మి /పిలిగేటి ఉపేందర్ / LBHYD00005191820	(రుణపత్రంలో వివరించినది/ఆస్తి పత్రంలో కవరైనది:- ప్లాట్ నెం. 41పై పాక్షికంగా పూర్తయిన ఇల్లు మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : 200 చ.గజాలు, 167.23 చ.మీటర్లకు సమానం, 1320 చ.అ.ల స్లాబ్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌లో, ఆర్.సి.సి. పైకప్పుతో, సర్వే నెంబర్ : 57/ఏఏ, 57/ఆఆ, ఎఇ, ఎఈ, 57/ఈఈ & 57/ఏ లో, ఇనాంగూడ గ్రామం వద్ద ఉన్నది, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మండలం, ఇనాంగూడ గ్రామపంచాయతీ క్రింద, రంగారెడ్డి జిల్లా మరియు సరిహద్దులు :- ఉత్తరం: ప్లాట్ నెం. 40, దక్షిణం :ప్లాట్ నెం. 42, తూర్పు : ప్లాట్ నెంబర్: 56, పడమర: 30' వెడల్పు రోడ్. / లాంఛనప్రాయ స్వాధీనత: 13.11.2024.	10/06/2024 Rs. 33,44,828.00/-	హైదరాబాద్
2.	వడ్లమాని కామేశ్ / వడ్లమాని సంధ్యా గాయత్రి/ LBHYD00005777014	ఆస్తి యొక్క షెడ్యూల్ "ఏ":- సర్వే నెంబర్లు : 663 యొక్క భాగం, 667, 668 మరియు 671 లోని భూమి మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : 51536 చదరపు మీటర్లు లేదా 554733 చదరపు అడుగులు లేదా 12 ఎకరాల 29.4 గుంటలు, కాప్రా గ్రామం వద్ద ఉన్నది, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా మరియు మొత్తం భూమి సరిహద్దులు :- ఉత్తరం : 18 మీటర్ల వెడల్పు రోడ్, దక్షిణం : సర్వే నెం.671 పార్ట్‌లోని భూమి, తూర్పు : సర్వే నెం.671లోని భూమి, పడమర: సర్వే నెం.671, 583 & 666 లోని భూమి., షెడ్యూల్ "బి" ఆస్తి :- (అపార్ట్‌మెంట్ యొక్క ఇక్కడ తెలిజేయనైనది) 5వ అంతస్తులోని నెం. ఎ2-509 కలిగిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ మొత్తం, బ్లాక్ నెం : బ్లాక్-ఎ2లో, "సితార ఎట్ జనప్రియ లేక్ ఫ్రంట్" పేరుగల ప్రాజెక్ట్‌లో, షెడ్యూల్ 'ఏ' ఆస్తిపై నిర్మించినది, 663 యొక్క భాగం, 667, 668 మరియు 671., కాప్రా గ్రామం వద్ద ఉన్నది, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం అది మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉన్నది, మరియు 589.53 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా కలిగియున్నది, బాల్కనీలు మరియు 63.83 చదరపు అడుగుల సర్వీస్ ఏరియా మరియు దామాషా కామన్ ఏరియా 201.64 చదరపు అడుగులు కాకుండా, మొత్తంగా అమ్మకపు ఏరియా 855.00 చదరపు అడుగులు కలిగియున్నది, అవిభాజ్య భూమిలో వాటా 15.58 చ.మీటర్లు లేదా 18.64 చ.గజాలతోపాటు(అనగా., కామన్ ఏరియాలోని దామాషా వాటా యొక్క నాన్ ఎక్స్‌క్లూజివ్ పోర్షన్ మరియు హౌసింగ్ సాధారణ అవసరాలు మరియు ప్రాజెక్ట్ యొక్క సౌకర్యాల కొరకు వినియోగించే కామన్ ఏరియాతో కలిపి), అప్పర్ సెల్లార్ లెవెల్‌లో కారు పార్కింగ్ స్థలం 120 చ.అడుగులు వినియోగించుకునే హక్కుతోపాటు మరియు అపార్ట్‌మెంట్ సరిహద్దులు :- ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఫ్లాట్ నెం. ఎ2-520, పడమర: స్టెయిర్ కేసుకి ప్యాసేజ్ & ఓపెన్ టు స్కై/ లాంఛనప్రాయ స్వాధీనత: 13.11.2024.	10/06/2024 Rs. 27,23,979.00/-	హైదరాబాద్
3.	వ్యాకరణం రమణారావు వెంకట / LBHYD00005842171	(రుణపత్రంలో వివరించినది/ఆస్తి పత్రంలో కవరైనది:- నెం. 2-2-185/25 కలిగియున్న ఇల్లు మొత్తం, విస్తీర్ణం : 200 చ.గజాలు, 167.2 చ.మీటర్లు, సర్వే నెంబర్ : 126/12లో, 400 చ.అడుగుల విస్తీర్ణం గల చిన్న ఇల్లుతోపాటు, రామకృష్ణానగర్ వద్ద ఉన్నది, అంబర్‌పేట, హైదరాబాద్., ఉత్తరం: 30' వెడల్పు రోడ్, దక్షిణం :పొరుగువారి ఇల్లు, తూర్పు : పొరుగువారి ఇల్లు (2-2-185/25/ఏ), పడమర: పొరుగువారి ఇల్లు (2-2-185/22) / లాంఛనప్రాయ స్వాధీనత: 13.11.2024.	12/06/2024 Rs. 1,23,49,903.00/-	హైదరాబాద్
4.	మహ్మద్ అజాం / మెహ్‌రాజ్ ఖాటూన్/ LBHYD00006233752 TBHYD00006230262	ఫ్లాట్ నెం. 501 మొత్తం, కొత్త అస్సెస్డ్ మున్సిపల్ నెం. 1-8-506/3/ఏ & బి/501 కలిగియున్నది, ఐదో అంతస్తులో, 1500 చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియా కలిగియున్నది(పడమర వైపున ఎన్‌క్లోజ్డ్ ఓపెన్ టెర్రస్‌తో కలిపి), అవిభాజ్య భూమిలో వాటా 54 చదరపు గజాలు లేదా 45.17 చదరపు మీటర్లతోపాటు, "ఏ.ఎల్.ఎం. రెసిడెన్సీ" గా తెలిసిన బిల్డింగ్‌లో, మున్సిపల్ నెం. 1-8-506//5/3, 1-8-506/3/ఏ, 1-8-506/3/బి మరియు 1-8-506/3/ఏ & బి (పార్ట్) కలిగిన ప్రాంగణంలో, ప్రకాశం నగర్ వద్ద ఉన్నది, బేగంపేట, హైదరాబాద్ మరియు సరిహద్దులు:- ఉత్తరం : స్టెయిర్‌కేసు, కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టెర్రస్, పడమర: ఓపెన్ టు స్కై /లాంఛనప్రాయ స్వాధీనత: 13.11.2024.	09/02/2024 Rs. 52,11,366.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 19, 2024
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 19-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 320

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

16 పేజీలు వెల : 6.50

హింసకు అడ్డుకట్ట వేయండి

వెంటనే జోక్యం చేసుకోండి : మణిపూర్‌పై కేంద్రాన్ని కోరిన సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై సీపీఐ (ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్రం తక్షణమే జోక్యం చేసుకొని, హింసకు అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడింది. శాంతి పునరుద్ధరణకు, మణిపూర్‌లోని అన్ని జాతుల వారి హక్కుల పరిరక్షణకు తీవ్రమైన కృషిని ప్రారంభించాల్సి ఉన్నదని తెలిపింది. మొదటి నుండీ రాష్ట్రంలో పరిస్థితి దిగజారడానికి ...7లో



ఢిల్లీ కాలుష్యంపై చర్యలకు జాప్యమా..?

సుప్రీంకోర్టు ఆగ్రహం

వివరాలు 15లో



గప్‌చుప్



- ముగిసిన 'మహా' ఎన్నికల ప్రచార పర్వం
- మూగబోయిన మైకులు
- రేపే పోలింగ్.. 23న తుది ఫలితాలు
- మహాయుతి, ఎంవీఏ కూటముల మధ్య గట్టి పోటీ
- 288 స్థానాలకు 4136 మంది బరిలో
- నమోదిత ఓటర్ల సంఖ్య 9.63 కోట్లకు పైనే
- లక్షలకు పైగా పోలింగ్ బూత్‌లు
- ఎన్నికల విధుల్లో ఆరు లక్షల మందికి పైగా ప్రభుత్వోద్యోగులు

7లో..

21న లగచర్లకు వెళ్తాం

వామపక్ష నేతల పర్యటనను అడ్డుకోవద్దు



- సమస్యను పరిశీలించి పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తాం
- గ్రామాల్లో నిర్బంధాన్ని ప్రయోగించడం సరికాదు
- ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దు
- వ్యవసాయేతర భూములనే పరిశ్రమలకు తీసుకోవాలి
- 2013 చట్టం ప్రకారమే పరిహారమివ్వాలి
- భూసేకరణపై ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం తగదు
- అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాలో ఫార్మా సంస్థ కోసం 1,375 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. అందులో 600 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందనీ, మిగతాది రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించిందన్నారు. ఇందుకు ప్రజాస్వామ్య పద్ధతిని పాటించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకెళ్లడం సరైంది కాదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన కలెక్టర్, ఇతర అధికారులపై దాడి చేయడాన్ని ఖండించారు. భౌతిక దాడి పరిష్కారం కాదన్నారు. అయితే ఘటన తర్వాతైనా సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తే బాగుండేదని సూచించారు. కానీ లగచర్ల పరిసర గ్రామాల్లో నిర్బంధాన్ని ప్రయోగించడం, ఇంటర్‌నెట్‌ను బంద్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రైతాంగానికి అండగా నిలబడేందుకు బాధిత కుటుంబాలను పరామర్శించడానికి ఈనెల 21న లగచర్లకు వామపక్ష నేతలు వెళ్తారని చెప్పారు. తమను వెళ్లనివ్వకుంటే లగచర్లకు పరిమితమైన సమస్య రాష్ట్ర వ్యాప్తమవుతుందన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల ...16లో

కాల్చేస్తున్నారు...

మణిపూర్‌లో ఆగని హింస

- భద్రతాదళాల తూటాలకు మరో నిరసనకారుడు మృతి
- ఎమ్మెల్యేలతో రాష్ట్ర సీఎం బీరెన్ సమావేశం

ఇంఫాల్ / న్యూఢిల్లీ : మణిపూర్‌లో హింసాత్మక పరిస్థితులకు అడ్డుకట్ట పడటం లేదు. ఆదివారం రాత్రి జిరిబామ్‌లో జరిగిన హింసలో భాగంగా పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక నిరసనకారుడు చనిపోయాడు. చనిపోయిన వ్యక్తిని ఖుంద్రక్‌పామ్ అతౌబా (20)గా గుర్తించారు. కె. బిషన్ (26) అనే వ్యక్తికి గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర సీఎం ఎన్. బీరెన్ సింగ్.. సోమవారం సాయంత్రం ఆరుగంటలకు నాన్-కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సీఎం సమావేశానికి కాంగ్రెస్ నుంచి ఐదుగురిని మినహాయించి.. మిగతా అందరి ఎమ్మెల్యేలను ఆహ్వానించినట్టు బీజేపీ ఎమ్మెల్యే చెప్పారు.

జిరిబామ్ పట్టణంలోని వీధుల్లోకి చేరి నిరసనకారులు విధ్వంసం సృష్టించారు. అధికార బీజేపీతో పాటు కాంగ్రెస్ కార్యాలయాలపై దాడికి దిగారు. ఈ సమయంలో కాల్పుల ఘటన చోటు చేసుకున్నది. ప్రస్తుతమున్న అస్థిర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ జిల్లాల్లోని అన్ని విద్యా సంస్థల మూసివేతకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఈ రెండు జిల్లాల్లో కర్ఫ్యూ అమలులో ఉన్నది. అల్లర్లతో ప్రభావితమైన ఏడు జిల్లాల్లో అధికారులు ఇంటర్నెట్, మొబైల్ డేటా సర్వీసులను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు కేసులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించిందని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. జిరిబామ్‌లో చోటు చేసుకున్న నవంబర్ 8న గిరిజన మహిళను సాయుధ బలగాలు చంపటం, 11న జరిగిన సీఆర్పీఎఫ్ పోస్ట్‌పై దాడి, పౌరుల ఇండ్లకు నిప్పుపెట్టి, చంపటానికి సంబంధించినవే. ఇక రాష్ట్రంలో 19 నెలలుగా కొనసాగుతున్న జాతిహింస సమస్యకు పరిష్కారం లభించకపోవటంపై మణిపూర్ ఆరెస్సెస్ శాఖ ఆందోళనను వ్యక్తం చేసింది. ఈ ఘర్షణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని ...15లో



ప్రజల జీవనోపాధుల రక్షణకు

26న దేశవ్యాప్త నిరసన

- ప్రజాసంఘాల రాష్ట్ర సదస్సు తీర్మానం
- ప్రయివేటీకరణను ఆపాలంటూ పిలుపు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రైతులు, కార్మికులు, సమస్త ప్రజల జీవనోపాధుల రక్షణకు ఈనెల 26న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజాసంఘాల రాష్ట్ర సదస్సు తీర్మానించింది. ఈ మేరకు అందరూ ఐక్యంగా కదలాలని విజ్ఞప్తి చేసింది. ప్రయివేటీకరణను అడ్డుకోవడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చింది. సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల మూలంగా దేశ ప్రజలు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు, ...5లో

ట్రిబుల్ ఆర్‌లో

ముందడుగు

- ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఐఏఎస్ హరిచందన
- డీపీఆర్ తయారీకి కన్సల్టెంట్
- సర్కారు ఉత్తర్వులు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రీజినల్ రింగ్ రోడు (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టు నిర్మాణానికి సర్కారు కీలక చర్యలు తీసుకుంది. గత కొంతకాలంగా ఈ ప్రాజెక్టు విషయమై స్తబ్దత కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పలు నియామకాలు చేస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్ఆర్ఆర్ పరిపాలన అనుమతులు, ఇతర అంశాలు ఇక వేగంగా ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి దాసరి హరిచందనను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అలాగే ఆర్ఆర్ఆర్ సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్), ఆర్థిక, సాంకేతిక ...15లో

30లోగా సమగ్ర కుటుంబ

సర్వే పూర్తి చేస్తాం



ఇప్పటి వరకు 58.3 శాతం పూర్తి

- అత్యధికంగా ములుగు జిల్లాలో 87 శాతం
- అత్యల్పంగా హైదరాబాద్‌లో 38.3 శాతం
- 2014 సర్వే ఫలితాలను త్వరలో వెల్లడిస్తాం : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల30లోగా పూర్తి చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో1,16,14,349 కుటుంబాలను గుర్తించామనీ, అందులో ఇప్పటి వరకు సగటున 67,72,246 కుటుంబాల సర్వేను పూర్తి చేశామని తెలిపారు. ఆ చొప్పున ఇప్పటి వరకు 58.3 శాతం సర్వే పూర్తయిందని వెల్లడించారు. అత్యధికంగా ములుగు జిల్లాలో 87.1 శాతం, అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో 38.3 శాతం పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలోని కుటుంబాలు, గ్రామాలు, మండలాలు, డివిజన్లు, జిల్లాలకు భవిష్యత్‌లో కావాల్సిన అవసరాలు ఈ సర్వే ద్వారా తెలుస్తాయనీ, తద్వారా వాటి అమలుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. సర్వేపై ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌తో పాటు విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. సమాచారం చెప్పటం వల్ల ఎవరికీ ప్రభుత్వ పథకాలు నిలిచిపోవనీ, కొత్తగా మరిన్ని పథకాలను అమలు చేసేందుకే సర్వేను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో ప్రజలకు ఉపయోగపడే విధంగా, శాస్త్రీయంగా ...15లో

బెయిల్ రాదు..జైలు తప్పదు

- కటకటాల వెనుక మగ్గుతున్న పేద ఖైదీలు
- ఊరటనివ్వని కేంద్ర పథకం
- ఆసక్తి చూపని రాష్ట్రాలు

గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం దేశంలోని వివిధ కారాగారాలలో 5,73,220 మంది ఖైదీలు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది...అంటే ప్రతి నలుగురిలో ముగ్గురికి పైనే విచారణ ఖైదీలుగా సంవత్సరాల తరబడి జైలు గోడల మధ్యే మగ్గిపోతున్నారు. దాదాపుగా వీరంతా పేద కుటుంబాలకు చెందిన వారే. విచారణ ప్రారంభం కాకుండానే మూడు నాలుగు సంవత్సరాల నుండి జైలు ఊచలు లెక్కబెడుతున్న అభాగ్యులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. పేద ఖైదీల కోసం కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రవేశపెట్టిన పథకం వీరికి ఏ మాత్రం ఊరట ఇవ్వడం లేదు.పూచీకత్తు సమర్పించలేకపోవడంతో బెయిల్ లభించని పేద ఖైదీలకు ఆర్థికంగా సాయపడతామని 2023 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. విచారణ ఖైదీలకు రూ.40,000, శిక్షకు గురైన వారికి రూ.25,000 వరకూ ఆర్థిక సాయం అందిస్తామని ఆమె తెలిపారు. ఆర్థిక సాయం పొందేందుకు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో ఏర్పడిన సాధికారత కమిటీ అనుమతి పొందాల్సి ఉంటుంది.

న్యూఢిల్లీ : సమస్యను పరిష్కరించేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించినప్పటికీ ఆచరణలో వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. సుప్రీం కోర్టు పరిశోధన విభాగం సెంటర్ ఫర్ రిసెర్చ్ అండ్ ప్లానింగ్ (సీఆర్‌పీ) ఈ సంవత్సరం అక్టోబరులో ఓ నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం విచారణ కోర్టులు బెయిల్ మంజూరు చేసినప్పటికీ 24,879 మంది నిందితులు కస్టడీలోనే కొన సాగుతున్నారు. బెయిల్ బాండ్లు సమర్పించ లేకపోవడమే దీనికి కారణం. ఈ బాండ్లు సమర్పించలేకపోతున్న అనేక మంది విచారణ ఖైదీలను అలహాబాద్ (6,158), మధ్యప్రదేశ్ (4,190), బీహార్ (3,345), బాంబే (1,661) హైకోర్టులు గుర్తించాయి. పేద ఖైదీలకు మద్దతు ఇచ్చేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించినప్పటికీ దానిని రాష్ట్రాలు సమర్థవంతంగా



ఉపయోగించు కోలేకపోతు న్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పదేపదే గుర్తు చేస్తున్నప్పటికీ అనేక రాష్ట్రా లు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ పథకం ప్రయోజనాలను పూర్తి స్థాయిలో అంది పుచ్చుకోవడం లేదని హోం శాఖ అక్టోబరులో ఓ అడ్వైజరీ పంపింది. పథకం ప్రభావం పరిమితమేనని ఈ నివేదిక తేటతెల్లం చేస్తోంది.

రాష్ట్రాల తీరు

'ఇండియాస్పెండ్' అనే సంస్థ ఆర్‌టీఐ ద్వారా ఢిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఒడిషా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల స్పందనను కోరింది. జిల్లా స్థాయిలో సాధికారత కమిటీలు, రాష్ట్ర స్థాయిలో ఓవర్‌సైట్ కమిటీల ఏర్పాటు, వాటి సమావేశాలు, విడుదల కోసం గుర్తించిన ఖైదీల సంఖ్య వంటి వివరాలు అడిగింది. దీనిపై ఆరు రాష్ట్రాల నుండి సమాధానాలు లభించాయి. ఈ పథకం కింద ఒక్క మహారాష్ట్రలోనే పది మంది విచారణ ఖైదీలు, శిక్షకు గురైన ఒక ఖైదీ విడుదలయ్యారు. ఒడిషా ప్రభుత్వం ఐదుగురిని గుర్తించినా ఒక్కరినీ విడుదల చేయలేదు. ఢిల్లీలో 103 మంది అర్హులను గుర్తించారు కానీ ఒక్కరూ విడుదల కాలేదు. పథకానికి సంబంధించి బీహార్ నుండి సమాచారమే రాలేదు. కేరళ నుండి కూడా సమాచారం లభించలేదు. అయితే పథకం అమలు కోసం జీరో-బ్యాలెన్స్ సబ్సిడీ ఖాతాలను తెరిచామని తెలిపింది. పశ్చిమ బెంగాల్ నేటి వరకూ ఈ పథకాన్ని అమలు చేయలేదు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు సమాచారాన్ని అందజేయలేదు. కేంద్ర పథకం జైళ్లలో రద్దీని తగ్గించలేదని, దానికి సంబంధించిన అంశాల పరిష్కారంపై ప్రభావమూ చూపలేదని నిపుణులు పెదవి విరిచారు.

మా గోస వినండి !

లగచర్ల ఘటనపై మానవ హక్కుల, మహిళ, ఎస్సీ,ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు

- బాధితులతో కలిసి వినతి పత్రాలు అందించిన బీఆర్ఎస్ నేతలు



న్యూఢిల్లీ : రాష్ట్రంలో లగచర్ల ఘటనపై బాధితులతో కలిసి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. సోమవారంనాడిక్కడ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ), జాతీయ మహిళ కమిషన్ (ఎన్‌డబ్ల్యూసీ), జాతీయ ఎస్సీ కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్‌లను కలిసి బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు, ఎంపీలు, బాధితులు వినతి పత్రాలు అందించారు. అనంతరం కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బాధితులతో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదనీ, ఈ ఘటనపై ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలనీ, పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రయివేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇండ్లపై దౌర్జన్యకాండ జరుగుతున్నదనీ, సీఎం సోదరుడు గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారని అన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారనీ, గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని అన్నారు. లగచర్ల ఘటనపై మోడీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. కొడంగల్‌లో మూడు వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం ...15లో

ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

రాష్ట్రవ్యాప్తంగా 50.24 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-3కి రాష్ట్రవ్యాప్తంగా 5,36,400 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. వారిలో 76.4 శాతం మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని పేర్కొన్నారు. అందులో 2,69,483 (50.24 శాతం) మంది పరీక్షలకు హాజరయ్యారని ...15లో



జీ 20 సదస్సు షురూ

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, వాతావరణ మార్పులపై చర్చ
- రియోలో కళారూపాలతో మోడీకి స్వాగతం

రియో డీ జెనీరో : వాతావరణ సంక్షోభం, పశ్చిమాసియాలో, యూరప్‌లో యుద్ధాలు, ఉద్రిక్తతలతో యావత్ ప్రపంచం సతమతమవుతున్న వేళ సోమ, మంగళవారాల్లో జీ 20 దేశాల నేతలు సమావేశమయ్యారు. ఆకలి, దారిద్ర్యం, అసమానతలపై పోరాటమే ప్రధాన ధ్యేయంగా ఈ సదస్సు సాగుతోంది. ఆర్థిక, సామాజిక, పర్యావరణపరమైన ...15లో

సంపాదకీయం

'కల్తీ' సర్వాంతర్యామి



బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బతకలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాండెడ్‌లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహారాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఆహార కల్తీ తీవ్రమైంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోని టాస్క్‌ఫోర్స్ బృందం, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇటీవల దాదాపు 500ల చోట్ల తనిఖీలు చేయగా, 90శాతం కేంద్రాల్లో కల్తీలు బయటపడటమే అందుకు నిదర్శనం. దాంతో భాగ్యనగరవాసులు బయట తినాలంటే వణికిపోతున్నారు.

> అసలు కల్తీ మాఫీయాను అడ్డుకోవడానికి ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులేమిటి? ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఈ మాఫియాపై చర్యలకెందుకు ఉపక్రమించడం లేదు. ప్రజల ప్రాణాలకంటే ముఖ్యమైన ప్రయోజనాలు పాలకులకేమైనా ఉన్నాయా? అన్న అనేక సందేహాలు కలుగుతున్నాయి. గతంలో వినియోగదారుల ఫోరమ్ వంటివి కల్తీ వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా చట్టాల కొరడా ఝుళిపించేవి. నేడా వ్యవస్థను ఎందుకు నిర్వీర్యమైంది? 'కల్తీ' సర్వాంతర్యామి అయి అన్ని వ్యవస్థలను కలుషితం చేస్తోంది. ఈ వ్యాపార సామ్రాజ్యాన్ని పెకిలించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

వరుసగా దాడులు చేస్తున్నప్పటికీ కొందరు యజమానులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోన్నారు. కుళ్లిన మాంసం, కూరగాయలను వంటలకు ఉపయోగిస్తూ ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. ఆహార కల్తీని, నకిలీల తయారీని అరికట్టాల్సిన ఆహార ప్రమాణాల పరిరక్షణ శాఖలో సిబ్బంది కొరత కూడా కల్తీ కేటుగాళ్లకు కలిసివస్తోంది. యాజమాన్యాలతో కుమ్మక్కయిన కొందరు అధికారులు ప్రయోగశాల నివేదికలను తొక్కిపెడుతున్నారనే విమర్శలొస్తున్నాయి.


హైదరాబాద్‌లోనే దాదాపు 70 వేలకు పైగా ఆహార విక్రయ కేంద్రాలుంటాయని అంచనా. ఇవి కాకుండా చిరుతిళ్లు అమ్మే తోపుడు బండ్లు, ఫుడ్‌ట్రక్‌లు మరో 20 వేల వరకు ఉంటాయని సమాచారం. అధికారికంగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆహార భద్రతాధికారులు (ఎఫ్‌ఎస్‌వో)ఈ ఏడాదిలో ఇప్పటివరకు జారీ చేసిన లైసెన్సులు 16,274 మాత్రమే కావడం గమనార్హం. దాదాపు కోటిన్నర జనాభా, సుమారు 90 వేల ఆహార విక్రయ కేంద్రాలున్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నది కేవలం 21 మంది ఎఫ్‌ఎస్‌వోలు మాత్రమే. క్రమపద్ధతిలో హోటళ్ల తనిఖీ చేపడితే అన్నింటినీ తనిఖీ చేయడానికి వీరికి ఏండ్లు పట్టవచ్చు. రాష్ట్ర ఆహార పరిరక్షణ విభాగంలో మొత్తం 62 సర్కిళ్ల పరిధిలో లక్షల సంఖ్యలో ఉన్న ఆహార కేంద్రాల తనిఖీకి ఉన్న అధికారుల సంఖ్య 76 మాత్రమే కావడం గమనార్హం.

'కల్తీకి కాదేదీ అనర్హం' అన్నట్టు ప్రస్తుతం మన నిత్యావసర వస్తువులన్నీ 'కల్తీ'మయమే. పండ్లు, పాలు, నూనెలు, కూరగాయలు ఇలా చెబుతూ పోతే సమస్త ఆహార ఉత్పత్తుల్లో కల్తీ కాని పదార్థాలు వేళ్లమీద లెక్కబెట్టే అన్ని కూడా లేవు. ఏది కొనాలో, ఏది తినాలో, ఏది మంచిదో, ఏది చెడ్డదో నిర్ధారించుకోలేని స్థితికి నెట్టివేయబడ్డాం. నిత్యం బిర్యానీలోనో.. కూరల్లోనో.. కప్పలు, బల్లులు, బొద్దింకలు వచ్చాయంటూ జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ మాయాబజారులో డబ్బులిచ్చి మరీ రోగాలను కొని తెచ్చుకుంటున్నాము. అనారోగ్యాలతో దవాఖానాల పాలైతే అక్కడిచ్చే మందులను కూడా అనుమానించక తప్పని ప్రపంచంలో బతుకుతున్నాం. వీటిపై చర్యలు తీసుకుని ప్రజారోగ్యానికి భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలకు ఇది కనీస సమస్యగా కూడా కనపడకపోవడం వైచిత్రి.

తూతూ మంత్రంగా ఏడాదికి ఒకసారి తనిఖీలు చేస్తే ఫలితం శూన్యం. పైపెచ్చు కల్తీ నిరోధక వ్యవస్థ బలహీనత, సిబ్బంది కొరతను గమనించి, ఇది 'మూడు పువ్వులు ముప్పయి ఆరు కాయలు'గా వర్ధిల్లుతున్నది. కల్తీ ఆహార పదార్థాలపై పర్యవేక్షణ చేసేందుకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలను నింపాలని హైకోర్టు ఆదేశించి ఏండ్లు గడుస్తుంటే...కొత్తగా పదిహేడు మంది ఫుడ్ సేఫ్టీ అధికారులను ఈ ప్రభుత్వం నియమించింది. ప్రతి ఐదువందల మంది జనాభాకు ఒక ఫుడ్ సేఫ్టీ అధికారిని నియమిస్తామని సర్కార్ ప్రకటించడం సంతోషమే. కానీ, అది ఆచరణ రూపం దాల్చకపోతే మాత్రం మార్పేమి ఉండదు.

అసలు కల్తీ మాఫీయాను అడ్డుకోవడానికి ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులేమిటి? ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఈ మాఫియాపై చర్యలకెందుకు ఉపక్రమించడం లేదు. ప్రజల ప్రాణాలకంటే ముఖ్యమైన ప్రయోజనాలు పాలకులకేమైనా ఉన్నాయా? అన్న అనేక సందేహాలు కలుగుతున్నాయి. గతంలో వినియోగదారుల ఫోరమ్ వంటివి కల్తీ వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా చట్టాల కొరడా ఝుళిపించేవి. నేడా వ్యవస్థను ఎందుకు నిర్వీర్యమైంది? 'కల్తీ' సర్వాంతర్యామి అయి అన్ని వ్యవస్థలను కలుషితం చేస్తోంది. ఈ వ్యాపార సామ్రాజ్యాన్ని పెకిలించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ, రాజకీయాలు అంతకంటే కల్తీగా మారిపోయాయి. చెప్పేదొకటి చేసేదొకటిగా, బయటకొకటి, లోనొకటిగా మారింది. సేవ అనేది మారి స్వాహా మొదలైంది. ఈ కల్తీల నుండి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తే ఈ ప్రభుత్వాలను కదిలించాల్సింది చైతన్యవంతమైన ప్రజలే.

సంక్షోభంలో ఉదారవాద రాజకీయాలు



ప్రభాత్ పట్నాయక్

> కీన్స్ సిద్ధాంతాన్ని ద్రవ్య పెట్టుబడి ఏనాడూ అంగీకరించలేదు. ఇది కీన్స్‌కే అంతుబట్టలేదు. తన సిద్ధాంతాన్ని అర్థం చేసుకోలేకపోవడమే దీనికి కారణమని అతడు భావించాడు. కాని అసలు కారణం ఇంకా లోతైనది. ప్రభుత్వం గనుక జోక్యం చేసుకోవడాన్ని ఒక విధానంగా చేపడితే అప్పుడు పెట్టుబడిదారుల ఉనికి, వారు నిర్వహించే పాత్ర క్రమంగా సమాజ ఆమోదాన్ని కోల్పోతాయని పెట్టుబడిదారులు, ముఖ్యంగా ద్రవ్య పెట్టుబడి రంగంలో ఉన్న తరగతి ఆందోళన చెందారు (ఈ తరగతి పెట్టుబడిదారులను 'పని లేని పెట్టుబడిదారులు' అని కీన్స్ అభివర్ణించాడు.).వారి భయం నేటికీ కొనసాగుతోంది.

ప్రపంచవ్యాప్తంగా ఉదార, మధ్యేవాద రాజకీయ పార్టీలు బలహీనపడి దెబ్బతిని పోతున్నాయి. వామపక్ష శక్తులు బలంగా ఉన్నచోట్ల ఆ వామపక్షాలకు మద్దతు పెరుగు తోంది. అవి బలంగా లేనిచోట్ల పచ్చి మితవాద, ఫాసిస్టు శక్తులకు బలం పెరుగుతోంది. అమెరికన్ ఎన్నికల్లో ట్రంప్ గెలుపు ప్రస్తుతం ప్రపంచ రాజకీయాల్లో కనిపిస్తున్న ఈ ధోరణికి అనుగుణంగానే ఉంది. ఫ్రాన్స్‌లో మాక్రాన్ పార్టీ బాగా బలహీనపడింది. అప్పటికప్పుడు హడావుడిగా కూడగట్టుకుని ఏర్పడిన వామపక్ష కూటమి బలంగా ముందుకు రావడంతో అక్కడ నయా ఫాసిస్టు శక్తులు ఆధిపత్యం సాధించకుండా అడ్డుకట్ట వేయడం సాధ్యపడింది. మన పొరుగున ఉన్న శ్రీలంకలో కూడా ఇదే మాదిరిగా వామపక్ష అభ్యర్థి గణనీయంగా ఓట్లు పెంచుకుని దేశాధ్యక్ష పదవిని చేపట్టాడు. అక్కడ ఓడిపోయిన అభ్యర్థి ఉదారవాద మధ్యేవాద పార్టీకి చెందినవాడు. ఇలా ఉదారవాద, మధ్యేవాద పార్టీలు అన్నిచోట్లా దెబ్బతినిపోవడం వర్తమాన కాలంలో ఉదారవాదం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని సూచిస్తోంది. రాజకీయ ఉదారవాదం ఆర్థిక నయా ఉదారవాదంతో గట్టిగా పెనవేసుకుని వుంది. ఆ నయా ఉదారవాద ఆర్థిక విధానాలే సంక్షోభంలో పడిపోవడంతో రాజకీయ ఉదారవాదం కూడా సంక్షోభంలో పడి దెబ్బ తినిపోతోంది.

సాంప్రదాయంగా ఉదారవాద రాజకీయ పార్టీలు పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను బలపరుస్తూ వచ్చాయి. గతంలో అమలైన ఉదారవాద ఆర్థిక విధానాలను కాని, తర్వాత అమలౌతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలను కాని ఇవి అమలు చేస్తూ వచ్చాయి. ఈ రెండు రకాల ఆర్థిక విధానాలూ స్వేచ్ఛా మార్కెట్‌కు పెద్దపీట వేశాయి. మార్కెట్‌లో ప్రభుత్వ జోక్యాన్ని కుదించడం అనేదానికి అత్యంత అధిక ప్రాధాన్యతనిచ్చాయి.

మొదటి ప్రపంచ యుద్ధకాలంలోను, ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధ కాలంలో తలెత్తిన మహా మాంద్యం కాలంలోను ఈ ఉదారవాద ఆర్థిక విధానాల వైఫల్యం స్పష్టంగా బయటపడింది. స్వేచ్ఛా మార్కెట్ విధానాలు అప్పు డప్పుడు తాత్కాలికంగా హుషారు పుట్టించవచ్చు. కాని అంతకుమించి అవి కార్మిక వర్గాన్ని దెబ్బతీసి, నిరుద్యోగాన్ని విపరీతంగా పెంచుతాయి. దాని ఫలితంగా పెట్టుబడి దారీ విధానం యావత్తూ ప్రమాదంలో పడి సోషలిజం బల పడటానికి దారితీస్తుంది. ఈ వైనాన్ని కీన్స్ చాలా పద్ధతి ప్రకారం వివరించాడు. అయితే అతడు స్వతహాగా ఉదారవాది. అందుచేత బలపడుతున్న సోషలిస్టు ప్రమాదాన్ని నివారించడం ఎలా అన్నదే ఆలోచించాడు. అందుకోసం ఒక కొత్త తరహా ఉదారవాదాన్ని అతడు ప్రతిపాదించాడు. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం నిత్యం జోక్యం చేసుకుంటూ స్థూల డిమాండ్‌ను పెంచే దిశగా చర్యలు తీసుకుంటూ వుండాలని, అప్పుడు ఉపాధి అవకాశాలు బాగా పెరుగు తాయని కీన్స్ సూచించాడు. ప్రభుత్వ జోక్యాన్ని అంతకంతకూ తగ్గించాలనే సాంప్రదాయ ఉదారవాదానికి కీన్స్ చెప్పింది భిన్నంగా ఉంది.

> ప్రపంచవ్యాప్తంగా ఉదారవాద మధ్యేవాద పార్టీలు దెబ్బతినిపోవడం అనే ధోరణికి అనుగుణంగానే అమెరికాలోనూ జరిగింది. అందుచేత ట్రంప్ ఎన్నిక ఆశ్చర్యం కలిగించదు. కాని అమెరికన్ ప్రజానీకం ట్రంప్ ప్రకటిం చిన ఆర్థిక ఎజెండా వెనుక నయా ఉదారవాద సూత్రాలే ఉన్నాయని గుర్తించలేకపోయారు. ట్రంప్ రక్షణాత్మక చర్యలు దేశీయ పరిశ్రమల్లో కొన్ని ఉద్యోగాలు కల్పించవచ్చు. కాని అవే రక్షణాత్మక చర్యల వలన దిగుమతులు మరింత ఎక్కువ ఖరీదవుతాయి. దాని వలన ద్రవ్యోల్బణం తీవ్రం అవుతుంది. అది సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుంది.

కీన్స్ సిద్ధాంతాన్ని ద్రవ్య పెట్టుబడి ఏనాడూ అంగీకరించలేదు. ఇది కీన్స్‌కే అంతుబట్టలేదు. తన సిద్ధాంతాన్ని అర్థం చేసుకోలేకపోవడమే దీనికి కారణమని అతడు భావించాడు. కాని అసలు కారణం ఇంకా లోతైనది. ప్రభుత్వం గనుక జోక్యం చేసుకోవడాన్ని ఒక విధానంగా చేపడితే అప్పుడు పెట్టుబడిదారుల ఉనికి, వారు నిర్వహించే పాత్ర క్రమంగా సమాజ ఆమోదాన్ని కోల్పోతాయని పెట్టుబడిదారులు, ముఖ్యంగా ద్రవ్య పెట్టుబడి రంగంలో ఉన్న తరగతి ఆందోళన చెందారు (ఈ తరగతి పెట్టుబడిదారులను 'పని లేని పెట్టుబడిదారులు' అని కీన్స్ అభివర్ణించాడు.).వారి భయం నేటికీ కొనసాగుతోంది.

రెండో ప్రపంచ యుద్ధానంతర కాలంలో కీన్స్ విధానాలు ప్రభుత్వ విధానాలుగా అమల్లోకి వచ్చాయి. ద్రవ్య పెట్టుబడి ఆ యుద్ధం వలన గణనీయంగా దెబ్బతినడంతో కీన్సియన్ విధానాలను స్వీకరించిన సోషల్ డెమోక్రసీ బలంగా ముందుకొచ్చింది. ఆ తర్వాత కాలంలో సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో ఆర్థికాభివృద్ధి వేగం పుంజుకుంది. ద్రవ్య పెట్టుబడి మళ్లీ బలం పెంచుకుని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిగా పెరిగింది. అదే సమయంలో పెట్టుబడిదారీ వ్యవస్థ మార్కెట్‌లో ప్రభుత్వ జోక్యం ఉన్నప్పటికీ మరొక తరహా సంక్షోభంలోకి జారిపోయింది. 1960, 1970 దశకాల్లో కనిపించిన ద్రవ్యోల్బణ సమస్యకు కారణం స్థూల డిమాండ్ తగినంత లేకపోవడమే. కాని సంక్షోభపు మూలాలు అంతకన్నా తీవ్రమైనవి. ఉపాధి అవకాశాలు ఎక్కువ మందికి రావడంతో పెట్టుబడిదారీ శక్తులు అదనపు విలువను ఆశించినంత మేరకు పొందలేకపోతున్నాయి. రెండోపక్క అంతకు ముందు వలసలుగా ఉన్న కాలంలో మూడవ ప్రపంచదేశాల నుండి ముడిసరుకును చౌకగా కాజేసినట్టు, వలసలు స్వాతంత్ర్యం పొందిన తర్వాత కాలంలో చౌకగా పొందగలిగే ఏర్పాటు ఏదీ లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి శక్తులు కీన్స్ విధానాలను తప్పుబట్టడం ప్రారంభించాయి. మళ్లీ పాతకాలపు స్వేచ్ఛా మార్కెట్ విధానాలు అమలైతేనే పరిష్కారం దొరుకుతుందని ప్రచారం మొదలుబెట్టాయి. ఈ ప్రచారానికి బూర్జువా ఆర్థికవేత్తలు తమ గొంతులు కలిపారు. క్రమంగా అన్ని ప్రభుత్వాలూ నయా ఉదారవాద విధానాలనే తమ ప్రభుత్వ విధానాలుగా అమలు చేయడం మొదలైంది.

తమ దేశాల్లోకి పెట్టుబడులను ఆకర్షించడం లేదా వచ్చిన పెట్టుబడులను వెనక్కి మళ్లకుండా నిలుపుకోవడం అనేది అన్ని ప్రభుత్వాలకూ ప్రధాన కర్తవ్యంగా మారిపోయింది. ఈ పరిస్థితిలో ఉదారవాద మధ్యేవాద పార్టీలు- వాటిలో ఎక్కువ భాగం సోషల్ డెమాక్రటిక్ పార్టీలు-కొన్ని చోట్ల వామపక్ష పార్టీలు సైతం, కీన్స్ విధానాలను పూర్తిగా విడిచిపెట్టి నయా ఉదారవాద విధానాలకే కొమ్ము కాశాయి.

అయితే నయా ఉదారవాద విధానాలు అటు సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లోని కార్మికవర్గానికి, ఇటు మూడవ ప్రపంచ దేశాలలోని అన్ని తరగతుల కష్టజీవులకు భరించలేని కష్టాలను తెచ్చిపెట్టాయి. ఈ విధానాలు ఏ సంక్షోభంలోనూ పడక మునుపే కష్టజీవులు కష్టాల్లో పడ్డారు. ఇక అవి సంక్షోభంలో చిక్కుకున్నాక శ్రామిక ప్రజల కష్టాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. ప్రభుత్వ జోక్యంతో కీన్స్ విధానాలు అమలు జరిగిన కాలంలో సాధిం చిన వృద్ధిరేటు క్రమంగా నయా ఉదారవాద కాలంలో తగ్గిపోతూ వచ్చింది. 2008లో అమెరికాలో రియల్ ఎస్టేట్ బుడగ బద్దలైన దరిమిలా ఏర్పడ్డ సంక్షోభం అనంతరం ఈ వృద్ధిరేటు ఇంకా వేగంగా పడిపోతూ వచ్చింది. సంపద లోని అసమానతలు చాలా తీవ్రంగా పెరిగిపోవడంతో ప్రపంచపు స్థూల డిమాండ్ తగినంత లేకుండా పోయింది (స్వేచ్ఛా మార్కెట్‌లో ఉత్పత్తి మీద కూడా నియంత్రణ ఉండదు కనుక అది అధికోత్పత్తికి దారితీస్తుంది. అత్యధికుల వద్ద ఉండే సంపద తరిగిపోయి కొద్దిమంది దగ్గరే కేంద్రీకృతం కావడం వలన ఈ అధికోత్పత్తి చెల్లుబాటు కాదు. అందువలన సంక్షోభం అనివార్యంగా ఏర్పడుతుంది.) .అమెరికాలో రియల్ ఎస్టేట్ బుడగ పెరుగుతూన్నంత కాలమూ ఈ సంక్షోభాన్ని తాత్కాలికంగా వెనక్కి నెట్టగలిగారు. ఒక్కసారి ఆ బుడగ బద్దలవడంతో సంక్షోభం విరుచుకుపడింది. ఈ సంక్షోభాన్ని నయా ఉదారవాద విధానాల చట్రం లోపలే పరిష్కరించడం అసాధ్యం. మళ్లీ ఏదో ఒక బుడగను సృష్టిద్దామనుకున్నా, గతకాలపు చేదు అనుభవాలతో తలలు బొప్పికట్టిన ప్రజలు ఆ బుడగల పట్ల ఉత్సాహంగా స్పందించరు. వాస్తవానికి ద్రవ్య విధానంలో మార్పుల ద్వారా అటువంటి ఓ బుడగను సృష్టించే ప్రయత్నం జరిగింది. అదనపు డిమాండ్ ప్రజల దగ్గర లేకపోయినా, మార్కెట్‌లోకి అదనపు ద్రవ్యాన్ని ఈ ద్రవ్య విధానం ద్వారా (మానెటరీ పాలసీ) పంపి లాభాలను పెంచుకునే ప్రయత్నం జరిగింది. అది మరింత ద్రవ్యోల్బణానికే దారితీసింది. సంక్షోభం మరింత ముదిరింది.

ఇటువంటి పరిస్థితుల్లో మధ్యేవాద ఉదారవాద పార్టీలు నయా ఉదారవాద విధానాలతోటే ముడివేసుకుని ఉన్న కారణంగా, అవి చేయగలిగినది ఏమీ లేకుండా పోతోంది. ప్రజల కడగండ్లను తీర్చగలిగే శక్తిని అవి కోల్పోయాయి. అందువలన ప్రజలు ఈ పార్టీలను విడిచిపెట్టి తక్కిన పార్టీల వైపు మళ్లుతున్నారు. వాటిలో అటు మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలూ ఉన్నాయి, ఇటు వామపక్ష



పార్టీలూ ఉన్నాయి. ఈ మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల కష్టాలను తొలగించగలిగే స్థితిలో లేవు. ఆ పార్టీలు కూడా నయా ఉదారవాద విధానాలను సమర్థించేవే. ఎన్నికల సమయంలో ప్రజలను ఆకర్షించే నినాదాలను ఇవ్వగలవు. కాని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి పని ఆ నినాదాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. అవి నయా ఉదారవాద విధానాలనే మరింత వేగంగా అమలు చేయడం ప్రారంభిస్తాయి. ఇటలీలో అధికారం చేపట్టిన మెలొనీ విధానాలు చూస్తే ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఫ్రాన్స్ లో పచ్చి మితవాద మరైన్ లీపెన్ పార్టీ తాలూకు ప్రధానమంత్రి అభ్యర్థి ఇంకా ఎన్నికలకు ముందే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి అనుకూలతను ప్రకటించేశాడు!

అయితే ఈ మితవాద పార్టీలు ఏదో ఒక రూపంలో రాజకీయ చర్చను "బయటవాళ్లు" వైపు తిప్పుతాయి. ఈ "బయటవాళ్లు" ఏదో ఒక మైనారిటీ మతానికి చెందినవారైనా కావచ్చు లేదా ఏదైనా మైనారిటీ జాతికి చెందిన వారు కావచ్చు లేదా బతుకు తెరువుకోసం బయటనుంచి వచ్చిన వారైనా కావచ్చు. ప్రజలు అనుభవిస్తున్న కష్టాలకు ఈ "బయటవాళ్లే" కారణమని ఆందోళనలు రెచ్చగొట్టి మితవాద పార్టీలు తమ ప్రాబల్యం పెంచుకోడానికి పూను కుంటాయి. మరోవైపు ఉదారవాద మధ్యేవాద పార్టీలు అసలు ఏ సంక్షోభమూ లేనే లేదన్నట్టు ప్రవర్తిస్తాయి. ఇటు వంటి సందర్భాల్లో గుత్త పెట్టుబడిదారీ శక్తులు మితవాదుల వైపు, లేదా నయా ఫాసిస్టు శక్తుల వైపు మొగ్గి వాటికి తమ మద్దతునందిస్తాయి. రాజకీయంగా పరిస్థితులు చేజారిపోకుండా వుండాలంటే వాటి ముందున్న మార్గం అదొక్కటే. ఈ గుత్త పెట్టుబడిదారీ శక్తుల మద్దత్తు కోల్పోవడంతో ఉదారవాద, మధ్యేవాద పార్టీలు మరింత రాజకీయ సంక్షోభంలో పడతాయి.

పైకి చూసినప్పుడు ట్రంప్ ప్రకటించిన ఆర్థిక ఎజెండా ప్రభుత్వ జోక్యాన్ని మరింత పెంచే దిశగా ఉన్నట్టు అనిపించవచ్చు. అమెరికన్ ఆర్థిక వ్యవస్థను చైనా నుండి మాత్రమే కాక, యూరోపియన్ యూనియన్ దేశాల నుండి కూడా వచ్చిపడే దిగుమతుల తాకిడి నుండి కాపాడుతానని ట్రంప్ ప్రకటించాడు. ఇలా దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడేం దుకు జోక్యం చేసుకోవడం అంటే అది నయా ఉదారవాద విధానాల నుండి పక్కకు మళ్లినట్టే కనిపిస్తుంది. కాని ట్రంప్ ఎక్కడా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి కదలికల మీద ఆంక్షలు పెడతానని ప్రకటించలేదు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి స్వేచ్ఛగా ఎక్కడబడితే అక్కడికి సంచరించడమే నయా ఉదారవాద విధానాలలో అత్యంత కీలకమైన అంశం. అంతేకాదు, అమెరికా మార్కెట్‌కు దిగుమతుల నుండి రక్షణ కల్పిస్తానని ట్రంప్ కన్నా ముందే ఒబామా కాలంలోనే చెప్పారు. ఇటువంటి రక్షణ విధానం వలన అమెరికాలో దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకుల వరకూ కొంత ఊరట లభించవచ్చు. కాని దానివలన అమెరికాలో డిమాండ్ పెరగడం అనేది జరగదు. డిమాండ్ పెరగా లంటే ప్రభుత్వ వ్యయం పెరగాల్సిందే. అందుకోసం ద్రవ్యలోటు పెంచి రుణాలైనా తేవాలి లేదా సంపన్నుల మీద అదనంగా పన్నులైనా వేయాలి. కాని ట్రంప్ ఇప్పుడు విధిస్తున్న కార్పొరేట్ పన్నులనే మరింత తగ్గిస్తానని ప్రకటిం చాడు. కాబట్టి ప్రభుత్వ వ్యయాన్ని ట్రంప్ పెంచే ప్రసక్తే ఉండదు. ట్రంప్ కల్పించే రక్షణతో స్వల్పకాలం పాటు దేశీయ ఉత్పత్తులకు రక్షణ లభించడం మినహా ఇంకేమీ ఒరిగేది ఉండదు. ఆర్థిక మాంద్యంలో, సంక్షోభంలో అమెరికన్ ఆర్థిక వ్యవస్థ మరింత కూరుకుపోతుంది.

ప్రపంచవ్యాప్తంగా ఉదారవాద మధ్యేవాద పార్టీలు దెబ్బతినిపోవడం అనే ధోరణికి అనుగుణంగానే అమెరికాలోనూ జరిగింది. అందుచేత ట్రంప్ ఎన్నిక ఆశ్చర్యం కలిగించదు. కాని అమెరికన్ ప్రజానీకం ట్రంప్ ప్రకటిం చిన ఆర్థిక ఎజెండా వెనుక నయా ఉదారవాద సూత్రాలే ఉన్నాయని గుర్తించలేకపోయారు. ట్రంప్ రక్షణాత్మక చర్యలు దేశీయ పరిశ్రమల్లో కొన్ని ఉద్యోగాలు కల్పించవచ్చు. కాని అవే రక్షణాత్మక చర్యల వలన దిగుమతులు మరింత ఎక్కువ ఖరీదవుతాయి. దాని వలన ద్రవ్యోల్బణం తీవ్రం అవుతుంది. అది సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుంది.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో ఈ సంక్షోభం నుండి బయట పడవేయగల ఎజెండా ఉన్నది వామపక్షాల వద్ద మాత్రమే. నయా ఉదారవాద విధానాలకు తెరదించడం ద్వారా ప్రత్యామ్నాయ విధానాలను అవి అమలు చేయగలవు. ఇప్పుడు కొనసాగుతున్న యుద్ధాలకు సైతం అవి మాత్రమే ముగింపు పలకగలవు (ఈ యుద్ధాలు తలెత్తడంలోగాని, అవి కొనసాగడంలో గాని ఉదారవాద, మధ్యేవాద పార్టీలు ప్రధాన కారణం) ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి వామపక్ష శక్తులు సమాయత్తం కావాలి.

(స్వేచ్ఛానుసరణ)

టీజీఎస్‌ఆర్టీసీ ప్రయివేటు సంస్థగా మారనుందా?



వి.ఎస్.రావు
9490098890

దేశ ప్రజలకు అర్థవంతమైన ప్రజా రవాణాను అందించేందుకు గాను "ఆర్టీసీ యాక్ట్-1950" అమల్లోకి వచ్చింది. ఆ తర్వాతనే అనేక రాష్ట్రాల్లో రోడ్డు రవాణా సంస్థలు ఏర్పడ్డాయి. 11 జనవరి 1958న ఏపీఎస్‌ఆర్టీసీ ఏర్పడింది. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2015 జూన్ 3నుంచి ఏపీఎస్‌ఆర్టీసీ, టీఎస్‌ఆర్టీసీలుగా పనిచేస్తున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఆర్టీసీ అభివృద్ధి చెందుతుందనుకున్న ప్రజల ఆలోచనలు తప్పని ఈ పదేండ్ల అనుభవం రుజువు చేసింది. కేంద్ర ప్రభుత్వ సంస్థ "నిటి ఆయోగ్" లెక్కల ప్రకారం భారతదేశంలో ప్రతి వెయ్యి జనాభాకు 1.2 బస్సులు ఉండాలని, కనీసం 0.6 బస్సులు ఉండాలి. ఆ లెక్కన తెలంగాణ ఆర్టీసీలో కనిష్టంగా 24,600, గరిష్టంగా 49,200 బస్సులు ఉండాలి. కానీ కేవలం 9,150 బస్సులే ఉన్నాయి.

దేశ ఆర్టీసీల్లో బస్సులు పెంచకుండా అడ్డుకున్నది కేంద్ర ప్రభుత్వమే. ప్లానింగ్ కమిషన్ ద్వారా 1989లో ఆదేశించింది. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కాక రవాణా రంగాన్ని, ప్రత్యేకించి ఆర్టీసీలను ప్రయివేటు కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు పథకాలు ప్రవేశపెట్టింది. అందుకనుగుణంగా ఎంవీ యాక్ట్-2019ను ముందుకు తెచ్చింది. అలాంటి పథకమే విద్యుత్ బస్సుల పథకం. పర్యావరణ పరిరక్షణను నినాదంగా తీసుకున్నది. నిజంగా పర్యావరణ రక్షణ కోసమే అయితే కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు వారికి ఇచ్చే నిధులతో బస్సులు కొని ఆర్టీసీలకు దామాషా పద్ధతిన ఇవ్వొచ్చు. కానీ, ఆపని కేంద్రం చేయడం లేదు. అదే సమయంలో వ్యక్తిగత వాహనాలను తగ్గించి, ప్రజా రవాణా సంస్థలు అయిన ఆర్టీసీ, రైల్వేలను అభివృద్ధి చేయాలి. అది కూడా చేయడం లేదు. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 1.80 కోట్ల వాహనాలుంటే అందులో ఆర్టీసీ బస్సులు కేవలం 9,150 మాత్రమే. కానీ పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఆర్టీసీది మాత్రమేనన్నట్లు వ్యవహరిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదేమిటి?

పర్యావరణ పరిరక్షణ పేరున కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టేందుకు "FAME -1ను 2015 ఏప్రిల్‌లో ముందుకు తెచ్చింది. రూ.895 కోట్ల పెట్టుబడి పెట్టిన పథకం 2019 మార్చిలో ముగిసింది.ఇది పూర్తిగా జీసీసీ (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు) పద్ధతి. కోటి రూపాయలను సబ్సిడీగా బస్ కాన్సారటియంకు కేంద్రం ఇచ్చింది. ఈ స్కీంలో 40 బస్సులు టీజీఎస్‌ఆర్టీసీలో సమకూర్చుకుని, ఎయిర్‌పోర్ట్‌కు నడుపుతున్నది. ఆ తర్వాత రూ.11,500 కోట్ల పెట్టుబడితో FAME -2 పథకాన్ని కేంద్రం తెచ్చింది. ఈ స్కీం 1 ఏప్రిల్ 2019 నుంచి 2024 మార్చి 31 వరకు అమలులో ఉంది. దీని అమలులో ఇబ్బందులొచ్చాయి. ఆ తర్వాత NEBP (నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రాం)ను తీసుకొచ్చింది. దీని ద్వారా ఎంపిక చేసిన రూరల్ రూట్లలో బస్సు నడపడానికి తెచ్చిన పథకం ఇది. ఈ పథకంలో రూ.50 లక్షలు సబ్సిడీని ఆ సంస్థలకు ఇచ్చింది. ఆ తర్వాత పీఎం 'ఈ' బస్ పథకం ద్వారా బస్సులు సమకూర్చే పని కేంద్రం ప్రకటించింది. ఇందుకు రూ. 57,613 కోట్లు ఖర్చయితే అందులో రూ.20వేల కోట్లు కేంద్రం, రూ.37,613 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చాలని పథకం నిర్దేశిస్తున్నది. ఇది కూడా జీసీసీ పద్ధతిలోనే. అయితే, స్టాండర్డ్ మోడల్ బస్సుకు కిలోమీటర్‌కు రూ.24, మిడిల్ మోడల్‌కు రూ.22, మినీ మోడల్‌కు రూ.20 కేంద్రం సబ్సిడీగా ఇస్తున్నది. వాయిబిలిటీ ఫండ్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఉండటమే కాక అనేక విషయాల్లో లోకల్ బాడీ సంస్థలు గ్యారెంటీ ఇవ్వాలి.

ఈ పద్ధతిని విస్తరిస్తూ కేంద్రం నిర్ణయం చేసింది. ఇందుకు రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి విద్యుత్ బస్సులు సమకూర్చాలని, 2025 నుండి 2030 వరకు అమలులో ఉంటుందని పేర్కొంది. దీంతోపాటు 29 సెప్టెంబర్2024న "పీఎం 'ఈ' డ్రైవ్" పథకాన్ని ప్రకటించింది. 2026 మార్చి వరకు అమలులో ఉండే ఈ పథకం ద్వారా రూ.10,950 కోట్లు ఖర్చు చేయనుంది. కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకాలన్నీ జీసీసీ పద్ధతి పైనే నడుస్తాయి. కేంద్రం ఇచ్చే సబ్సిడీ కేవలం ప్రయివేటు/ కార్పొరేట్ సంస్థలకు తప్ప ఆర్టీసీలకు ఇవ్వడం లేదు. ఈ స్కీంల ద్వారా ఖర్చు చేస్తున్న డబ్బుల ద్వారా విద్యుత్ బస్సులను కొని నేరుగా ఆర్టీసీలకు దామాషా పద్ధతిలో ఇవ్వాలని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్, ఎస్‌డబ్ల్యూఎఫ్‌లు డిమాండ్ చేస్తున్నా, పాలకులు పెడచెవిన పెడుతున్నారు.



> డ్వాక్రా గ్రూప్‌ల ద్వారా బస్సులు సమకూర్చి ఆర్టీసీలో అద్దె బస్సులుగా పెడతామని ప్రభుత్వం విధాన ప్రకటన చేసింది. తొలి దశలో 600 మండలాల నుండి 600 అద్దె బస్సులు ప్రవేశ పెట్టి, క్రమంగా విస్తరిస్తామని ప్రకటించింది. అంటే ఆర్టీసీలో నేడున్న 2900 అద్దె బస్సులకు తోడుగా డ్వాక్రా గ్రూప్‌ల ద్వారా వచ్చే బస్సులు జత కానున్నాయి. దీన్నిబట్టి చూస్తే ఆర్టీసీలో అద్దె బస్సులు పెరుగుతాయి. అంటే విద్యుత్ బస్సుల పేరుతో కార్పొరేట్ కంపెనీలు ఒక వైపు, ఆర్టీసీలో అద్దె బస్సు ఓనర్స్, డ్వాక్రా గ్రూప్ యజమానులు మొత్తం ఆర్టీసీలో నిండిపోతుంది. ఆర్టీసీగా సొంత బస్సులు ఉండే పరిస్థితి ఉండదు. దాని తర్వాత ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగులు నామమాత్రమే అవుతారు.

టీజీఎస్‌ఆర్టీసీలో ఏం జరుగుతున్నది?

2019-2023 సంవత్సరాల మధ్యలో FAME -1 ద్వారా 40 బస్సులు జీసీసీ పైన తీసుకుని ఎయిర్‌పోర్ట్‌కు నడుపుతున్నది. 2023-24 మధ్యలో టీజీఎస్‌ఆర్టీసీ టెండర్ల ద్వారా 550 విద్యుత్ బస్సులు సమాకుర్చుకుంటున్నది. అవి హైదరాబాద్‌లో నడుపుతారు. కొన్ని బస్సులు నడుస్తున్నాయి. మిగతావి దశల వారీగా రానున్నాయి. అలాగే రూరల్ ప్రాంతంలో నడపడానికి మరో 500 విద్యుత్‌బస్సులు సమకూర్చుకొంటున్నది.రాబోయే కాలంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ విద్యుత్ బస్సులనే తీసుకొస్తామని, రూరల్ ప్రాంతంలో కూడా విద్యుత్ బస్సులను నడుపుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా అదే నిర్ణయం చేసి అమల్లోకి తెచ్చింది. ఈ ప్రభుత్వం కూడా కొనసాగించే నిర్ణయమే చేసింది.

కేంద్ర ప్రభుత్వం నిటిఆయోగ్ ద్వారా విద్యుత్ బస్సులను ప్రోత్సహిస్తున్నది. ఈ స్కీంలను వాడుకున్నట్లయితే రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బులు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేకుండానే, వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలు పొందవచ్చని భావిస్తున్నాయి. కాలంచెల్లిన బస్సుల స్థానంలో విద్యుత్‌బస్సులు తీసుకొని రావాలని ఆర్టీసీలను నిటిఆయోగ్ ద్వారా ఆదేశిస్తున్నారు. అందుకని రాబోతున్న రెండు, మూడేండ్లలో టీజీఎస్‌ఆర్టీసీలో అత్యధిక విద్యుత్ బస్సులు వస్తాయి. అవన్నీ కార్పొరేట్ సంస్థలవే అయి ఉంటాయి.

ఇవి కాక, డ్వాక్రా గ్రూప్‌ల ద్వారా బస్సులు సమకూర్చి ఆర్టీసీలో అద్దె బస్సులుగా పెడతామని ప్రభుత్వం విధాన ప్రకటన చేసింది. తొలి దశలో 600 మండలాల నుండి 600 అద్దె బస్సులు ప్రవేశ పెట్టి, క్రమంగా విస్తరిస్తామని ప్రకటించింది. అంటే ఆర్టీసీలో నేడున్న 2900 అద్దె బస్సులకు తోడుగా డ్వాక్రా గ్రూప్‌ల ద్వారా వచ్చే బస్సులు జత కానున్నాయి. దీన్నిబట్టి చూస్తే ఆర్టీసీలో అద్దె బస్సులు పెరుగుతాయి. అంటే విద్యుత్ బస్సుల పేరుతో కార్పొరేట్ కంపెనీలు ఒక వైపు, ఆర్టీసీలో అద్దె బస్సు ఓనర్స్, డ్వాక్రా గ్రూప్ యజమానులు మొత్తం ఆర్టీసీలో నిండిపోతుంది. ఆర్టీసీగా సొంత బస్సులు ఉండే పరిస్థితి ఉండదు. దాని తర్వాత ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగులు నామమాత్రమే అవుతారు.

ప్రయివేటు విద్యుత్ బస్సులు, అద్దె బస్సులు పెరుగుతుండటం వల్ల ఉన్న ఉద్యోగాలు కోల్పోవడమే కాక, అనేక సామాజిక సమస్యలు ముందుకొస్తాయి. డ్రైవర్లను కంపెనీలే తెచ్చి పెట్టుకుంటాయి. కాబట్టి ఆర్టీసీ డ్రైవర్స్ మిగులు తేలి, అభద్రతకు లోనవుతారు. ప్రయివేటు కంపెనీల వద్ద పనిచేసే సిబ్బంది శ్రమ,ఆర్థిక దోపిడీకి గురవుతారు.అంతే కాక రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించే అవకాశం ఉండదు. ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీలో ఉద్యోగాలు పొందే అవకాశం కోల్పోయి నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతుంది.

మనమేం చేయాలి?

ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా నిలబెట్టుకోవడానికి, ఆర్టీసీ ద్వారానే బస్సులు సమాకుర్చుకోవడానికి ఆర్టీసీ కార్మికులు మాత్రమే చేసే పోరాటాలు సరిపోవు. ప్రజలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పైన తీవ్రమైన ఒత్తిడి తీసుకురావాలి. అలా జరగని పక్షంలో "టీజీఎస్‌ఆర్టీసీ" బోర్డు మాత్రమే ఉంటుంది. దాని లోపల మాత్రం కార్పొరేట్స్, ప్రయివేటు బస్సు యజమానులు తిష్ట వేసుకుని కూర్చుంటారు. అంటే టీజీఎస్‌ఆర్టీసీ ప్రయివేటు సంస్థగా మారుతుందన్నమాట! ఆలా కాకుండా ఆర్టీసీని కాపాడుకోవాలంటే ఐక్య ఉద్యమాలే మన ముందున్న ప్రధాన కర్తవ్యం.



బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దళిత, గిరిజన బెస్ట్ అవైలబుల్ పథకం కింద గత రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.175 కోట్లను తక్షణం విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ముఖ్య కార్యదర్శులకు వినతి పత్రాలను అందజేసినట్టు ఆయా సంఘాల రాష్ట్ర కార్యదర్శులు టి.నాగరాజు, టి.స్కైలాబ్ బాబు, ఆర్. శ్రీరాం నాయక్ తెలిపారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలల్లో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 19వేల మంది దళిత పిల్లలు, 6 వేలమంది గిరిజన పిల్లలు చదువుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, గత రెండేండ్లుగా రూ. 175 కోట్లు చెల్లించకపోవటంతో దళిత, గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఎనిమిది నెల్లపాటు వాటిని చెల్లించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా అదే పరిస్థితి కొనసాగించటంతో పేద విద్యార్థులు తమ చదువులను నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు కూడా కల్పించలేక పోతున్నాయని తెలిపారు. ఆ ఫీజులను విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించాలంటూ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయి పడ్డ రూ.175 కోట్లను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన, పోరాటాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. సంఘాల ప్రతినిధులతో ముఖ్య కార్యదర్శులు మాట్లాడుతూ ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఏం. దశరథ్, గిరిజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రేపు హైదరాబాద్‌లో కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగుల టైంస్కేల్ సాధన సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు (యూఆర్ఎస్)ల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, ఉపాధ్యాయుల టైంస్కేల్ సాధన సదస్సు బుధవారం హైదరాబాద్‌లోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో జరగనుంది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తదితరులు పాల్గొంటారు. ఈ మేరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా కనీస మూలవేతనం ఇవ్వాలనీ, సర్వీసు ఇంక్రిమెంట్లు, శాశ్వత ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని వివరించారు.

కజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగుల సమస్యలపై చర్చించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. అలాగే నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకుంటామని పేర్కొన్నారు. కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ సదస్సుకు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

తదుపరి కాగ్‌గా కె.సంజయ్ మూర్తి నియామకం



న్యూఢిల్లీ : భారత కంప్ట్రోలర్ అండ్ జనరల్ (కాగ్)గా ఐఏఎస్ అధికారి కె.సంజయ్ మూర్తి నియమితులయ్యారు. ప్రస్తుతం కేంద్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న ఆయన్ను నూతన కాగ్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నియమించారు. ఈ మేరకు 1989 ఐఏఎస్ బ్యాచ్ హిమాచల్‌ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సంజయ్‌మూర్తి నియామకంపై కేంద్ర ఆర్థికశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం కాగ్‌గా కొనసాగుతున్న గిరీశ్ చంద్ర ముర్ము పదవీ కాలం నవంబర్ 20తో ముగియనుండటంతో ఆయన స్థానంలో కె.సంజయ్ మూర్తి బాధ్యతలు చేపట్టనున్నారు.

ప్రభుత్వ నిర్ణయం పాలమూరుకు గొడ్డలిపెట్టు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సర్కారు నిర్ణయం పాలమూరు రైతులకు గొడ్డలి పెట్టులాంటిదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొడంగల్ ఫార్మాకు నీళ్లివ్వటమంటే పాలమూరుకు అన్యాయం చేయడమేనన్నారు. కొత్తగా లేదా అదనంగా నీటి కేటాయింపులు చేపట్టకుండా కొడంగల్‌లో తలపెట్టిన ఫార్మా క్లస్టర్‌కు భీమా నుంచి ప్రభుత్వం ఏడు టీఎంసీల నీటి తరలింపునకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం ద్వారా పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టనుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల దేవరకద్ర, వనపర్తి, మక్తల్‌లో కొంతభాగం, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో భీమా నుంచి సాగునీళ్లందే రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని వాపోయారు. ప్రజలు, రైతులు వద్దంటున్నా పోలీసులతో బలప్రయోగం చేసి, కేసులు పెట్టి భూములు గుంజుకోవటమేంటని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి పనులు చేసి ఉంటే ఈ ఏడాది కనీసం 60 శాతం నీళ్లను దాచుకునే అవకాశం ఉండేదని చెప్పారు.

నేడు హనుమకొండలో సీఎం పర్యటన

- ఇందిరా మహిళా శక్తి సభ, కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు, ఇందిరా మహిళాశక్తి సభ సందర్భంగా మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి మధ్యాహ్నం 2.30 నుంచి 3.10గంటల వరకు కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంలో సీఎం పాల్గొంటారు. తర్వాత ఆర్ట్ గ్యాలరీ సందర్శిస్తారు. 3.20 నుంచి 3.50గంటల వరకు 30 నిమిషాల పాటు ఆర్ట్స్ కళాశాలలో మహిళాశక్తి సభలో ప్రసంగిస్తారు. తర్వాత స్టాల్‌లను పరిశీలిస్తారు. మహిళా సంఘాల సభ్యులతో సీఎం మాట్లాడనున్నారు. తర్వాత మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. తర్వాత 22 ఇందిరా మహిళాశక్తి భవనాలకు శంకుస్థాపనలు ఉంటాయి. తర్వాత ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద బ్యాంక్ లింకేజీ చెక్కు, బీమా చెక్కు పంపిణీలు పంపిణీ చేస్తారు. తర్వాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడతారు. సీఎం పర్యటన, కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు, భద్రతా చర్యలు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు.

ప్రజల జీవనోపాధుల రక్షణకు 26న దేశవ్యాప్త నిరసన

(మొదటిపేజీ తరువాయి)

నష్టాలు, ఇబ్బందులను సుదీర్ఘంగా చర్చించింది. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించాలనీ, రుణమాఫీ చట్టాన్ని అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న సంగతిని గుర్తు చేసింది.

రాష్ట్ర సదస్సుకు ఆయా సంఘాల నేతలు మూడ్ శోభన్, హనుమంతరావు, కె.రంగారెడ్డి, విస్సా కిరణ్‌కుమార్, మండల వెంకన్న, జె.సత్యనారాయణ, జి గోపాల్, వి. మట్టయ్య, యూసుఫ్, భూపాల్, నాగన్నగౌడ్, ఎస్.ఎల్.పద్మ, శివబాబు, అరుణ, అనిల్‌కుమార్ అధ్యక్షతవర్గంగా వ్యవహరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక విధానాలపై పశ్య పద్మ, టి.సాగర్, వేములపల్లి వెంకటరామయ్య, బాలరాజు, జి వెంకటేష్, సూర్యం, ఎం.శ్రీనివాస్, ఐ కృష్ణ, విజయ్‌కుమార్, బి.కొండల్, మామిడాల బిక్షపతి, పెద్దారపు రమేష్, బి భాస్కర్, జక్కుల వెంకటయ్య, కాంతయ్య, వెంకట్‌రాములు, జి వెంకటేశ్వర్లు, గోనే కుమారస్వామి తదితరులు మాట్లాడారు.

విస్తృత ప్రచారం

ఎస్కేఎం నాయకులు జె.వెంకటేష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా పలువురు సమర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలైన బీహెచ్ఈఎల్, బొగ్గు, ఎన్‌టీపీసీ, రక్షణ, చమురు, సిమెంటు తదితర పరిశ్రలను కేంద్రం క్రమేణా నిర్వీర్యం చేస్తూ వస్తున్నదన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగంలోని పరిశ్రమలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఎనిమిది గంటల నుంచి 12 గంటల పని విధానాన్ని తెచ్చేందుకు పరోక్షంగా లేబర్‌కోడ్‌లు అందుబాటు లోకి తెచ్చిందన్నారు. కనీస వేతనాల బోర్డులు ఉనికిలో లేవన్నారు. ఈనెల 18 నుంచి 25 వరకు విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుళ్లు, సమావేశాలు, సదస్సులు నిర్వహించాలని సూచించారు. రద్దుచేసిన వ్యవసాయ చట్టాలను మరోరూపంలో అమలు చేసేందుకు మోడీ సర్కారు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. బలవంతపు భూసేకరణకే సీఎం నియోజకవర్గంలో ప్రయత్నం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక కార్యాచరణను సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి ఫసల్ బీమాతో రైతులకు ప్రయోజనం లేదనీ, ఆ పథకాన్ని మార్చాలని కోరారు. 15 డిమాండ్లను పరిష్కరించాలంటూ ఈనెల 26 మండల, జిల్లా కేంద్రాల్లో నిరసన చేపట్టాలని రైతులు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సంపదంతా ప్రయివేటుపరం చేస్తున్న మోడీని ప్రతిఘటించాలని సూచించారు. మార్కెట్ లోపాల మూలంగా రైతులకు అన్యాయం జరుగుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా 500 జిల్లాల్లో 56 వేల గ్రామాల్లో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేపట్టాలని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలుకు పోరాటం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ కార్మిక, కర్షక సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రయత్నం చేయాలని సూచించారు. కేంద్రం బిక్షమేస్తున్నట్టుగా ప్రవర్తిస్తున్నదని తప్పుబట్టారు. రైతులను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. వాగ్దానాలు చేయడమే తప్ప, అమలు చేయడం లేదని వ్యాఖ్యానించారు.

డిమాండ్లు


- 1.అన్ని పంటల ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధరలను ప్రకటించాలి
- 2. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలి
- 3. రైతులందరికీ పంట రుణాలను మాఫీ చేయాలి
- 4. కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ రూ. 10 వేలు అందరికీ ఇవ్వాలి.
- 5.ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలి. రక్షణ, రైల్వే, ఆరోగ్యం, విద్య, విద్యుత్ రంగాలను ప్రయివేటీకరించొద్దు. ఇండ్లకు 300 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి
- 6. ఐసీఏఆర్ కార్పొరేట్ కంపెనీలతో జరిగిన వ్యవసాయ ఒప్పందాలను రద్దు చేయాలి.
- 7. భూసేకరణ చట్టం-2013, అటవీ హక్కుల చట్టం-2006ను అమలుచేయాలి.
- 8. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 200 రోజులకు పెంచాలి. కనీసం వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలి. పెండింగ్ బకాయిలు చెల్లించాలి. పథకాన్ని పట్టణాలకు విస్తరించాలి. వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి.
- 9. రైతు భరోసాను వానాకాలం, యాసంగి పంటలకు ఇవ్వాలి. మ్యానిఫెస్టో ప్రకారం పంటల బోనస్ ఇవ్వాలి.
- 10. కౌలు రైతులను గుర్తించి అన్ని పథకాలు వర్తించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం చేయాలి
- 11. పంటల బీమా పథకం అమలుచేయాలి.
- 12.అధిక ధరలను తగ్గించాలి. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలి.
- 13. మతాల మధ్య విభజన ఆపాలి. రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక సంప్రదాయాలను పాటించాలి
- 14.మహిళా సాధికారతను పెంపొందించాలి. మహిళలు, చిన్న పిల్లలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, హత్యలు, లైంగిక వేధింపులను అరికట్టాలి. సత్వర న్యాయం అందించే న్యాయ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.
- 15. అసంఘటిత కార్మికులకు 'యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్' ప్రవేశపెట్టాలి. 2019 మోటారు వాహనాల చట్టాన్ని సవరించి మోటార్ కార్మికులను ఆదుకోవాలి.

ప్రభుత్వ ఉద్యోగులే...1న జీతం రాదు

మోడల్ స్కూల్ టీచర్ల వేతన వెతలు

- ప్రతినెలా జీతాల కోసం ఎదురుచూపు
- ఇంకా రాని అక్టోబర్ వేతనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



వారు ప్రభుత్వ ఉద్యోగులే. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అసలే కాదు. రాతపరీక్ష రాసి మెరిట్ ప్రకారమే ఉద్యోగాలకు నియామకమయ్యారు. సర్కారు గణాంకాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగానే వారికి గుర్తింపు ఉన్నది. కానీ వారికి ప్రతినెలా ఒకటో తేదీన మాత్రం జీతాలు రావడం లేదు. వారే మోడల్ స్కూళ్లలో పని చేస్తున్న ఉపాధ్యాయులు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం గొప్పగా చెప్తున్నది. కానీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు మాత్రం ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు రావడం లేదు. ఎప్పుడొస్తాయో కూడా తెలియదు. వారు ప్రతినెలా జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉన్నది. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది మార్చి ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలను చెల్లించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ప్రతినెలా ఒకటో తేదీన జీతాలిస్తున్నది. రాష్ట్రంలోని 3,69,200 మంది ఉద్యోగులకు జీతాలు, 2,88,000 మంది పెన్షనర్లకు పింఛన్ చెల్లిస్తున్నది. కానీ 194 మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులు మూడు వేల మందికి మాత్రం ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వడం లేదు. వాటిలో ఔట్‌సోర్సింగ్, అవర్లీ బేస్డ్ టీచర్లు మరో 1500 మంది పని చేస్తున్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు అక్టోబర్ వేతనం ఇంకా రాలేదంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థమవుతున్నది. దీంతో వారు తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నారు.

బ్యాంకు రుణాలు కట్టలేక అవస్థలు

ప్రతినెలా సకాలంలో జీతాలు రాకపోవడంతో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అప్పులపాలవుతున్నారు. ఇంటి అద్దె, కుటుంబ పోషణ, పిల్లల ఫీజులు, వైద్య ఖర్చులు ఇలా అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. సొంత ఇంటి కల నెరవేర్చుకున్న కొందరు టీచర్లు, కారు లోన్, పిల్లల ఉన్నత విద్య కోసం ఎడ్యుకేషన్ లోన్ ఇలా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. ఎస్‌బీఐ మొదలుకొని ఇతర బ్యాంకుల రుణాలకు సంబంధించిన ఈఎంఐలు ప్రతినెలా పదో తేదీలోపు చెల్లించాల్సి ఉంటుంది. లేదంటే పెనాల్టీ పడుతుంది. దీంతో బ్యాంకు రుణాలను సకాలంలో కట్టలేక అవస్థలు పడుతున్నారు. బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించకుంటే సిబిల్ స్కోర్‌పై ప్రభావం పడుతుంది. అది తగ్గితే భవిష్యత్తులో మరో రుణం పొందే పరిస్థితి ఉండదు. దీంతో బ్యాంకు రుణాలను కట్టడం కోసం వారు అప్పులు చేయాల్సి వస్తున్నది. అద్దె ఇంట్లో ఉండే వారు సకాలంలో అద్దె కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారు. వేతనాలు సకాలంలో రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

010 పద్దు ద్వారా వేతనాలివ్వాలి

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అక్టోబర్ వేతనాలు ఇంకా అందలేదు. ప్రభుత్వం మాత్రం ఒకటో తేదీన జీతాలిస్తున్నామని చెప్తున్నది. మాకు ఎప్పుడు జీతాలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. బ్యాంకు రుణాలు కట్టలేని దుస్థితి. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలి. 010 పద్దు ద్వారా వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

భూతం యాకమల్లు, టీఎంఎస్టీఏ అధ్యక్షులు

ఒకటో తేదీన జీతాలివ్వాలి

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలివ్వాలి. ప్రతినెలా జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉన్నది. సకాలంలో జీతాలు రాకుంటే బ్యాంకు రుణాలు, ఈఎంఐలు ఎలా చెల్లించాలి. కుటుంబ పోషణ కూడా ఇబ్బందిగా మారుతున్నది. 010 పద్దు ద్వారా జీతాలను చెల్లిస్తేనే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టాలి.

జగదీశ్, పీఎంటీఏటీఎస్ అధ్యక్షులు

దేశాభివృద్ధిలో ఆడిటర్ల పాత్ర కీలకం



- ఏజీ ఆఫీస్ ఆడిట్ వారోత్సవాల ప్రారంభ సభలో హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆడిట్ అండ్ అకౌంట్స్ శాఖ పాత్ర చాలా కీలకమని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్) మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. భారత ఆడిట్ అండ్ అకౌంట్స్ శాఖ, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ కార్యాలయం (ఏజీ ఆఫీస్)లో ఆడిట్ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాధనాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తూ, ప్రభుత్వాలు చేస్తున్న వ్యయాన్ని సక్రమమార్గంలో పెట్టేలా సలహాలు, సూచనలు ఇవ్వడమే లక్ష్యంగా కాగ్ పనిచేస్తుందని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉన్నదనీ, అది క్రమంగా పెరుగుతున్నదనీ, ఈ దశలో ప్రభుత్వ, ప్రయివేటు ఆడిటర్ల సేవలు అత్యవ సరం అవుతాయని వివరించారు.

విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఆడిటర్లే ప్రధాన పాత్ర పోషిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రోరైల్ ఏర్పాటు, నిర్మాణం, ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమిం చిన తీరుతెన్నులను ఆయన సభికులతో పంచుకున్నారు. సుదీర్ఘకాలం హెచ్ఎంఆర్‌కు ఎండీగా కొనసాగుతుండటం తనపట్ల ప్రభుత్వా లకు ఉన్న నమ్మకం, విశ్వాసం కారణమని చెప్పుకొచ్చారు. తాను 17 మంది ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు ముఖ్యమం త్రుల వద్ద పనిచేశాననీ, మెట్రో నిర్మాణ సమయంలో 370 కోర్టు కేసుల్ని సమర్థవం తంగా పరిష్కరించు కోగలిగామంటూ తన అనుభవాలను పంచుకు న్నారు. ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్న దశలో అనేక సవాళ్లు ఎదురవుతాయనీ, వాటిని సమర్థం గా ఎదుర్కొ నే యంత్రాంగాన్ని అన్ని విభాగాల్లో సన్నద్ధం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ మెట్రోరైల్ రెండో దశ ప్రతిపాద నలను ముఖ్యమంత్రి సూచనల మేరకు సిద్ధం చేసి, రాష్ట్ర మంత్రిమండలి ఆమోదంతో, కేంద్రా నికి పంపామని చెప్పారు. మొదటి దశలో ఆర్థికం గా, సామాజికంగా ఎదురైన అనేక సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఆ అనుభవాల రీత్యా రెండో దశలో మరింత పటిష్టంగా ప్రతిపాదనలను రూపొందించామన్నారు. కార్యక్రమంలో రీజినల్ కెపాసిటీ బిల్డింగ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ సీ శైలజ, తెలంగాణ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, డైరెక్టర్ జనరల్ అఫ్ ఆడిట్ (సెంట్రల్) హేమ మునివెంకటప్ప, అకౌంటెంట్ జనరల్ ఆడిట్ పీ మాధవి, ప్రిన్సి పాల్ డైరెక్టర్ అఫ్ కమర్షియల్ ఆడిట్ వీఎమ్‌వీ నావల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెలివ్వాలి

- జీఎంపీఎస్ రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్
- అంగళ్లను సొసైటీలకు అప్పగించి, తూకం పద్ధతిలో అమ్మకాలు సాగించాలి
- దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రెండవ విడుత గొర్రెల పంపిణీనిదళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా చేపట్టాలని గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "గొర్రెల పెంపకందారుల పట్ల ప్రభుత్వ వైఖరి" అనే అంశంపై జీఎంపీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో చనిపోయిన గొర్ల కాపరులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు 50 ఏండ్లు నిండిన వారికి రూ.5 వేల పింఛన్ మంజూరు చేయాలని కోరారు. పాలమూరు గొర్రెల పరిశోధనా కేంద్రానికి 200 ఎకరాల స్థలాన్ని కేటాయించి అభివృద్ధి చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ ఎన్ఎల్ఎం పథకంలో గొల్ల, కురుమలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. గడువు ముగిసిన సొసైటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలనీ, నట్టల నివారణ మందులతో పాటు అన్ని రకాల వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామనీ, అయితే దాని నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బీనవేని రామయ్య షెపర్డ్ మాట్లాడుతూ గొర్ల కాపర్లు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే వారి సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. రాష్ట్రంలోని గొల్ల, కుర్మ సంఘాలన్నీ విభేదాలు పక్కన పెట్టి ఐక్యంగా గ్రామ స్థాయిలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, మాదాసి కురుమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డి.రంగన్న, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు గుంటి చంద్రుడు, ఒగ్గు కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బెల్లం పరమేశ్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నర్సింహ కురుమ, తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గంగుల మధు యాదవ్, బానవేని మల్లేశ్ యాదవ్ పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో మళ్లీ హైడ్రా

- కూల్చివేతలకు దూసుకొస్తున్న బుల్డోజర్లు
- అక్రమ నిర్మాణాల తొలగింపు



నవతెలంగాణ-అమీన్‌పూర్

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలు మళ్లీ మొదలయ్యాయి. అక్రమ కట్టడాలపై హైడ్రా బుల్డోజర్లు దూసుకొస్తున్నాయి. వారం కిందట నాగారంలోని పలు అక్రమ కట్టడాలను నేలమట్టం చేసిన హైడ్రా అధికారులు.. తాజాగా హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలు చేపట్టింది. వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్‌లో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది. రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా అధికారులు కూల్చేస్తున్నారు. అక్రమ కట్టడాలపై నోటీసులు ఇచ్చినా.. ఎటువంటి స్పందనా లేకపోవటంతో అధికారులు సోమవారం కూల్చివేతలు చేపట్టారు. భారీ యంత్రాలతో అక్రమ నిర్మాణాలను కూల్చేశారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు.

ఆరు గ్యారంటీల అమలులో రేవంత్ డకౌట్

- కేసీఆర్ ఫాంలోకి వస్తారు.. కప్ మనదే..
- అమరవీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవాతెలంగాణ-తుర్కయంజాల్

ఆరు గ్యారంటీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి డకవుట్ అయ్యారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫుల్ ఫాంలోకి వస్తారు..రాబోయే రోజుల్లో కప్ మనదే అని అన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని జేబీ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్(తెలంగాణ చాంపియన్స్ ట్రోఫీ) ముగింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. విజేతలకు హరీశ్‌రావు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరవీరులను స్మరించుకునే ఆలోచన చేసింది ఒక బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. అమరుల ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఉద్యోగం, రూ10 లక్షలు అందజేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. పదేండ్లలో అన్ని రంగాల్లోనూ తెలంగాణను మాజీ సీఎం కేసీఆర్ నెంబర్ వన్‌గా తీర్చిదిద్దితే.. సంవత్సరంలోనే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని పదేండ్లు వెనక్కు తీసుకెళ్లారని విమర్శించారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా.. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టి రేవంత్ రెడ్డి హిట్ వికెట్ అయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ పేదల పక్షాన పోరాడుతుందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వైఎస్ఆర్ ప్రారంభిస్తే.. కేసీఆర్ కొనసాగించారని తెలిపారు. కేసీఆర్ సంవత్సరానికి రూ.2 వేల కోట్ల చొప్పున పదేండ్లు రూ. 20 వేల కోట్లు విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారన్నారు. ధాన్యం కొనుగోళ్లు జరగక.. రైతులు ఆగమాగం అవుతున్నారని అన్నారు. కేటీఆర్ ఐటీ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు.

రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కప్పు గెలుస్తుందని, కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తారని జోస్యం చెప్పారు. విద్యార్థులు సోషల్ మీడియాను తగ్గించి ఆటలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం ఏర్పడుతుందన్నారు. మూసీ ప్రక్షాళన చేసిందే కేసీఆర్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ చైర్మెన్ జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్పొరేషన్స్ మాజీ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, విప్లవ్ కుమార్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా రైతుబంధు మాజీ చైర్మెన్ వంగేటి లక్ష్మారెడ్డి, బ్యాంక్ డైరెక్టర్ సామ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానానికి మరో నిదర్శనం పుస్తకం

- విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలి : రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్



నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలని, జ్ఞానానికి మరో నిదర్శనం పుస్తకం అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్ అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సోమవారం నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్ వాసు ఆధ్వర్యంలో పిల్లల పుస్తక ప్రదర్శనను చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయం ఒక దేవాలయం వంటిదని.. ప్రతి పుస్తకం అపారమైన జ్ఞానాన్ని అందిస్తుందని చెప్పారు. విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, పుస్తకం మంచి స్నేహితుని వలే అండగా ఉంటుందని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో చిన్నారులు సెల్‌ఫోన్ వాడకానికి అలవాటు పడి చెడు సావాసాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పుస్తకం, దాని విలువలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ పిల్లలకు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలని సూచించారు.

గ్రంథాలయాలను అభివృద్ధి చేసి విద్యార్థులకు పుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని తెలిపారు. పుస్తక పఠనం, వార్తాపత్రికలు చదవడంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, నిరంతరం అక్షర జ్ఞానం వైపు అడుగులు వేయాలని సూచించారు. చినిగిన చొక్కా అయినా వేసుకో.. కానీ మంచి పుస్తకం కొనుక్కో అని.. ఊరికే అనలేదని, బాహ్య సౌందర్యం కంటే పుస్తక పఠనం ద్వారా అంతర్గత సౌందర్యాన్ని పెంపొందించుకొని తమ లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రతినిధి బుచ్చిరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభన్ నాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, నవతెలంగాణ మేనేజర్ కృష్ణారెడ్డి, సిబ్బంది ధనలక్ష్మి, సిద్దు, సుభాషిని, రఘు, కాశి పాల్గొన్నారు.

ప్రజలను స్వేచ్ఛగా బతకనివ్వండి

బలవంతపు భూసేకరణకు హక్కు లేదు

- అక్రమ అరెస్టులు ఆపాలి : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్
- పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీ, సీఎస్‌లకు ఆదేశం
- ఫార్మా బాధిత గ్రామాల్లో పర్యటన
- కమిషన్ ఎదుట తమ గోడు వెల్లబోసుకున్న బాధితులు
- దాడులతో సంబంధం లేదని ఆవేదన
- పట్నం నరేందర్ రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా... కస్టడీపై తీర్పు బుధవారానికి
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు మెయిల్‌లో ప్రజాసంఘాల ఫిర్యాదు
- లగచర్ల ఘటనలో పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డిపై వేటు



నవతెలంగాణ-కొడంగల్

బలవంతపు భూసేకరణ చేసేందుకు ఎవరికీ హక్కు లేదని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ స్పష్టం చేశారు. ఫార్మా భూ బాధిత గ్రామాల్లో నుంచి పోలీసులను తరలించి, ప్రజలను స్వేచ్ఛగా బతకనివ్వండని ప్రభుత్వానికి సూచించారు. అలాగే గిరిజన బిడ్డల అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఫార్మా బాధిత గ్రామాలైన వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, రోటిబండ తండా గ్రామాల్లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు పర్యటించారు. ఇటీవల కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులపై జరిగిన దాడి, అనంతరం అరెస్టులు, ఇతర పరిణామాలపై ఆయా గ్రామాల ప్రజలతో చర్చించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ కమిషన్ ముందు ఫార్మా బాధితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. తమ భూములను బలవంతంగా లాక్కుంటున్నారని, అధికారులపై దాడిలో తమకు ఎలాంటి సంబంధమూ లేదని, అన్యాయంగా తమ వారిని అరెస్టు చేశారని బాధితులు వాపోయారు. దాడిలో లేని వారిని కూడా అరెస్టు చేశారని, పలువురిని పోలీసులు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారిని వెంటనే జైల్ నుంచి విడిపించి, న్యాయం చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని ఎస్టీ కమిషన్ సభ్యులు హామీ ఇచ్చారు. అనంతరం ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్ మీడియాతో మాట్లాడారు..

లగచర్ల ఘటనపై పది రోజుల్లో తమకు నివేదక ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ, సీఎస్‌లకు ఆదేశాలు జారీ చేశారు. నివేదిక ఇచ్చిన తర్వాతే ఏమి చేయాలో నిర్ణయించుకోవాలన్నారు. మార్కెట్ ధరలకు భూములను తీసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని, ప్రభుత్వ ధరకు తీసుకుంటామంటే సరైంది కాదని తెలిపారు. భూమి తరతరాలుగా అభిమానంగా వస్తుందని, దానితో వారి జీవితాలు ముడిపడి ఉంటాయని అన్నారు. ఇక్కడ జరిగిన ఘటనలతో భయభ్రాంతులకు గురై గిరిజనులు ఊర్లు వదిలి పారిపోవడం బాధనిపిస్తుందన్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.పది లక్షలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామంటున్నదని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. రైతులు మాత్రం భూములు ఇవ్వబోమని చెబుతున్నారన్నారు. ప్రభుత్వం చెబుతున్నట్టు ఇక్కడ పరిస్థితులు లేవని ప్రజలు చెబుతున్నట్టుగానే ఇక్కడ పరిస్థితులు కొనసాగుతున్నాయన్నారు. ఇక్కడ ప్రజలు గ్రామాలు వదిలి పారిపోయారన్నారు. కొంతమంది నాయకులు వెనుక నుంచి రైతులతో ఈ తతంగం నడిపించినట్టు కొంత కనిపిస్తుందని చెప్పారు. గతంలో ఈ ప్రాంతంలో గొడవ జరిగిందని తెలిసినా కలెక్టర్ రక్షణ లేకుండా రావడం సరికాద న్నారు. ఇక్కడి రైతులపై రాత్రి సమయాల్లో వచ్చి ఇష్టం వచ్చినట్టు కొట్టి అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని తెలిపారు.

'పట్నం' బెయిల్ పిటిషన్‌పై విచారణ, కస్టడీపై తీర్పు వాయిదా

లగచర్లలో కలెక్టర్‌పై దాడి ఘటనలో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణను వికారాబాద్ కోర్టు వాయిదా వేసింది. కొడంగల్ మేజిస్ట్రేట్ ఇచ్చిన రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయాలని నరేందర్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ క్వాష్ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేస్తున్నట్టు వికారాబాద్ జడ్జి సోమవారం తెలిపారు. విచారణ వచ్చే సోమవారానికి వాయిదా పడింది. అలాగే, నరేందర్‌రెడ్డిని 7 రోజులు కస్టడీకి కోరుతూ పోలీసులు కొడంగల్‌లో వేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. దీనిపై వాదనలు విన్న కొడంగల్ కోర్టు తీర్పును బుధవారానికి వాయిదా వేసింది.

జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ప్రజాసంఘాల ఫిర్యాదు

లగచర్ల ఘటనపై సోమవారం జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆన్‌లైన్, మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వం, పోలీసులపై ఫిర్యాదు చేసినట్టు వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య తెలిపారు. వీరు మీడియాతో మాట్లాడుతూ.. లగచర్ల ఘటనపై ఫిర్యాదు చేయగా.. కేసు నెంబర్ 9141/ఐఎన్/2024 కేటాయించినట్టు తెలిపారు. ఇప్పటికైనా ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిగి డీఎస్పీ కరుణా సాగర్‌రెడ్డిపై వేటు

లగచర్లలో ఈ నెల 11న అధికారులపై జరిగిన దాడి ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ బృందంపై దాడి ఘటనలో ఉన్నతాధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా పరిగి డీఎస్పీగా ఉన్న కరుణా సాగర్‌రెడ్డిపై వేటు వేసింది. డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పరిగి కొత్త డీఎస్పీగా శ్రీనివాస్‌ను నియమించింది.

కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేయాలి

కార్మిక హక్కులను కాలరాస్తే సహించం : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

- చర్లపల్లిలో ఎపిరాక్ ఎంప్లాయీస్ యూనియన్ 15వ వార్షికోత్సవం



నవతెలంగాణ - చర్లపల్లి

కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఎపిరాక్ ఎంప్లాయీస్ యూనియన్ 15వ వార్షికోత్సవంలో సోమవారం ఆయన పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి బివి సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చుక్కా రాములు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయొద్దన్నారు. 15 సంవత్సరాలుగా సీఐటీయూ నాయకత్వంలో కార్మికులందరూ ఐకమత్యంతో మెరుగైన వేతన ఒప్పందాలు చేసుకుంటున్నట్టు చెప్పారు. కార్మికుల ప్రయోజనాలు కాపాడుకుంటూ, ఉత్పత్తిలో భాగమవుతూ, యజమాన్యంతో చర్చల ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకుంటూ కార్మికుల హక్కులను కాపాడుతూ క్రమశిక్షణతో యూనియన్‌ను నడిపినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ, యజమానులకు అనుకూలంగా కొత్త కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. దీనివల్ల కార్మికుల నిజ వేతనాలు పడిపోతాయని, కార్మికుల సౌకర్యాలు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక కోడ్లను అఖిల భారత సమ్మెలతో ఇప్పటివరకు అమలు కాకుండా ఆపగలిగామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్మిక కోడ్లను అమలు చేయడంలో తొందరపడుతున్నదని, దీనిపై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేనిచో భవిష్యత్‌లో సీఐటీయూ అగ్రభాగాన ఉంటూ కార్మికులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు పిలుపునిస్తుందని చెప్పారు.

కార్మికులందరూ ఏకం కావాలి

ఇప్పటికీ పర్మినెంట్ కార్మికులను తొలగిస్తూ.. కాంట్రాక్టు, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిస్, అప్రెంటిస్ అనే పేర్లతో వేతనాలు లేకుండా కార్మికులకు ఎలాంటి చట్టాలూ అమలు కాకుండా చేస్తున్నారని సీఐటీయూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా కొత్త చట్టాలు తెస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో జరిగే పోరాటాల్లో కార్మికులంతా ఐక్యంగా భాగస్వాములు కావాలని కోరారు. కార్మికులు ఐకమత్యంగా ఉండి హక్కులను కాపాడుకోవాలన్నారు. మేడ్చల్ జిల్లాలో కార్మిక వర్గాన్ని ఏకం చేయాలన్నారు. కొద్దిమంది ప్రయోజనాలకే ఈ ప్రభుత్వాలు పని చేస్తున్నాయని చెప్పారు. కావునా భవిష్యత్ పోరాటాల్లో కార్మికులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ ఫౌండర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి.గణేష్, యూనియన్ ఫౌండర్స్ ఆఫీస్ బేరర్స్ బి.వి.సత్యనారాయణ, నారాయణ, రాముడు, రాంబాబు, భాస్కర్, రఫీ, వి.శ్రీనివాస్, దుర్గాప్రసాద్, నాగార్జున, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

–సీఐటీయూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్

చెరువులను కబ్జా చేస్తే చర్యలు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్
- చందానగర్‌లో పర్యటన

నవతెలంగాణ-చందానగర్



చెరువులను కబ్జా చేస్తే చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ఇటీవల హైడ్రా కమిషనర్ చెరువుల సుందరీకరణపై బెంగుళూరులో పర్యటించిన నేపథ్యంలో అక్కడ లేక్ మెన్ ఆఫ్ ఇండియా, ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చెరువుల సుందరీకరణ పనులను పరిశీలించారు. అదే స్ఫూర్తితో వారి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపట్టిన భక్షుకుంట, రేగులకుంటలను సుందరీకరణ చేసిన తీరుపై ఫౌండేషన్ ప్రతినిధులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో సుందరీకరణ మాటున కొంతమంది బిల్డర్లు కాలనీ కమ్యూనిటీ స్థలం ఎకరం 20 గుంటలు కబ్జా చేశారని, అలాగే చెరువు సుందరీకరణ వల్ల మురుగు నీరు కాలనీని ముంచెత్తుతున్నదని, కలుషిత నీటితో చర్మ వ్యాధులు సంక్రమిస్తున్నాయని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. హైడ్రా పరిధి మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అంతకు ముందు భక్షుకుంట చెరువును పరిశీలించగా అక్కడ కొంతమంది షెడ్లు వేసిన నిర్మాణదారులు వ్యర్థాలను చెరువులోకి వదులుతున్నట్టు కమిషనర్ దృష్టికి రాగా వారు వ్యర్థాలు వదలకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీఎం ఆదేశాల మేరకు నగరంలోని అన్ని చెరువులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్‌రెడ్డి, డీఈ నళిని, ఏఈ పావని, హైడ్రా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోడీజీ ఎరుపంటే ఎందుకంత భయం?

మీ రక్తం ఎరుపే కదా : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని నరేంద్ర మోడీకి ఎరుపంటే ఎందుకంత భయం అని తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రశ్నించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు సోమవారం మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పొరుగున ఉన్న బల్లార్షా, చంద్రపూర్ , రజురా నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సహచర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి విస్తృతంగా పర్యటించారు. రజురాలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్ దోటేను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బీజేపీ కేంద్ర, మహారాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను మంత్రి సీతక్క ఎండగట్టారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఎరుపు రంగు కవర్‌తో ఉన్న రాజ్యాంగ పుస్తకాన్ని చూపిస్తే ప్రధానికి భయం దేనికని ప్రశ్నలు సంధించారు. ప్రధాని నరేంద్ర మోడీ రక్తం కూడా ఎరుపు రంగులో ఉందనీ, ఎరుపు రంగు అంటే బెదిరిపోవాల్సిన అవసరం లేదన్నారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అందరికీ జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కు, మత స్వేచ్ఛను కల్పించిన రాజ్యాంగాన్ని మార్చడం అంటే ప్రజలు జీవించే హక్కును కాలరాయడమేనని విమర్శించారు. అందుకే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్న సందేశంతో రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ యాత్ర చేస్తుంటే మోడీ, బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆమె కోరారు.దేశానికి, మహారాష్ట్రకు బీజేపీ ప్రమాదకారిగా మారిందని హెచ్చరించారు. కుటుంబాల ను, పార్టీలను, సమాజాన్ని చీలుస్తూ విధ్వంస రాజకీయాలకు బీజేపీ పాల్పడుతున్నదని వెల్లడించారు. కులం, మతం, వర్గం పేరుతో ప్రజలను విభజిస్తూ, అదానీ, అంబానీ, ప్రధాని కలిసి దేశాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. దోపిడీ సొమ్మును ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాల్లో కేంద్రంలో, మహారాష్ట్రలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసిన మేలు శూన్యమని సీతక్క విమర్శించారు. రూ.400 ఉన్న వంటింటి గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200 పెంచిన ఘనత బీజేపీ సొంతమని ఎద్దేవా చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటు తున్నాయని గుర్తు చేశారు. ప్రజల భారాలని గుర్తించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని వెల్లడించారు. గృహిణుల వంటింటి భారాన్ని తగ్గించేం దుకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నట్టు తెలిపారు. పంట రుణమాఫీ, 200 యునిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పంట బోనస్...ఇలా ఎన్నో పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమిని గెలిపిస్తే తెలంగాణ తరహాలోనే గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా, సరిహద్దులో గల మహారాష్ట్ర గ్రామాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

ఇందిర ఓ ఉక్కు మహిళ

- ఆమె జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నెహ్రూ నుంచి అందిపుచ్చుకున్న నాయకత్వ పటిమతో ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశప్రజలకు ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆమెకు నివాళులర్పించారు. 'జాతీయ సమైక్యతా దినోత్సవం' సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పేదలు, మహిళల అభ్యున్నతికి ఇందిరమ్మ విశేష కృషి చేశారని గుర్తుచేశారు. 'భారతీయ శక్తికి మహిళలే ప్రతీకలు' అన్న ఇందిరా గాంధీ మాటల స్ఫూర్తితో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతను ఇస్తోందని ఆయన తెలిపారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం ఇందిరమ్మ రాజ్యం లక్ష్యాల్లో ఒకటని తెలిపారు.ఆమె జయంతి రోజునే 22 జిల్లాల్లో నూతనంగా నిర్మించబోయే ఇందిర మహిళా శక్తి భవనాలకు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. దేశ చరిత్రలో తొలిసారి నాలుగు వేల మహిళా సంఘాలతో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ప్రజాప్రభుత్వ ఘనతేనని అన్నారు.

'ర్యాగింగ్'లో మలుపులు

- ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో త్రీమెన్ కమిటీ విచారణ
- విద్యార్థికి గుండు గీయించడంపైనే చర్చ
- ప్రిన్సిపల్, స్టాఫ్ మధ్య అంతర్గత పోరే కారణమా?
- అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను బలిపెట్టే వ్యూహమా..?

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ ఖమ్మం



ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ వ్యవహారం మలుపులు తీసుకుంటోంది. ప్రథమ సంవత్సరం విద్యార్థికి గుండు కొట్టించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. 12వ తేదీన చోటుచేసుకున్న ఘటన 16వ తేదీ వరకు వెలుగుచూడకపోవటం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థి మోడ్రన్ కటింగ్ (చెవుల పైకి హెయిర్ కట్) చేయించుకొని రావడంతో హాస్టల్‌లోని సీనియర్లు హేళన చేశారు. సాధారణ కటింగ్ చేయించుకోవాలని ఒత్తిడి తెచ్చారు. ఆ మేరకు కటింగ్ చేయించుకున్నా సంతృప్తి చెందలేదు. ఈ నేపథ్యంలో యాంటి ర్యాగింగ్ కమిటీ ఇన్‌చార్జి, నైట్ మానిటరింగ్ విధుల్లో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ రెహమాన్ బయటకు వెళ్లే సమయంలో తనతో పాటు బాధిత విద్యార్థిని తీసుకుని వెళ్లారు. స్థానికంగా ఉన్న ఓ సెలూన్ షాప్ వద్ద డ్రాప్ చేశారు. ఈ కారణంతో అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను బాధ్యున్ని చేస్తూ ఆయనపై చర్యలు తీసుకునే దిశగా ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు ముందుకెళ్తున్నారని సమాచారం. దీనిలో భాగంగా కళాశాలలో ముగ్గురు అధ్యాపకులను త్రీమన్ కమిటీగా నియమించి సోమవారం విచారణ చేపట్టారు. అసలు ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను వదిలివేసి.. అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను బాధ్యున్ని చేయటం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయి.

అంతర్గత విభేదాలే కారణమా?

ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, స్టాఫ్ మధ్య అంతర్గత విభేదాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఇవే.. ఈ వ్యవహారాన్ని మరింత జఠిలం చేశాయనే చర్చ జరుగుతోంది. ప్రిన్సిపాల్‌కు అనుకూలంగా కొందరు, వ్యతిరేకంగా మరికొందరు సిబ్బంది నడుచుకుంటారని సమాచారం. ప్రిన్సిపాల్‌తో పొసగక పోవడమా? లేక ర్యాంగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై చర్యలు తీసుకుంటే తన పర్యవేక్షణా లోపాలు ఎక్కడ బయటపడతాయోననే ఆందోళనా.. తెలియదు కానీ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కొన్ని విషయాలను కప్పిపెడుతున్నారనే చర్చ ఉంది. ఈ అంశంపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) నుంచి ఓ కమిటీ వేసి విచారణ చేయిస్తేనే అసలు నిజాలు వెలుగు చూస్తాయని కొందరు సిబ్బంది అంటున్నారు.

డ్రాప్ చేయటం తప్పెలా అవుతుంది?

ర్యాగింగ్ అంశంపై ప్రిన్సిపాల్ మీడియాతో మాట్లాడుతుండగా అక్కడే ఉన్న డాక్టర్ రత్నాకర్.. 'ఆ రోజే ములుగు జిల్లా నుంచి వచ్చి జాయిన్ అయిన విద్యార్థికి ఖమ్మంలోని సెలూన్‌లు ఎక్కడుంటాయో తెలియదు కాబట్టి అసిస్టెంట్ ప్రొఫెసర్ డ్రాప్ చేసి ఉంటారని, అంతమాత్రానికే అతనిది తప్పెలా అవుతుందని' ప్రశ్నిస్తూ కనిపించారు. అదే క్రమంలో ప్రిన్సిపాల్ త్రీమెన్ కమిటీ విచారణలో అసిస్టెంట్ ప్రొఫెసరే తప్పు చేసినట్టు నిర్ధారణైందని వెల్లడించడం గమనార్హం. మెడికల్ కళాశాలలో స్టూడెంట్ వెల్ఫేర్ కోసం మొత్తం 14 రకాల కమిటీలు ఉంటాయి. వీటిలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఒక్కటి.

ఈ కమిటీలో కళాశాల సిబ్బందితో పాటు లాయర్, సీఐ కూడా సభ్యులుగా ఉన్నారు. అయితే సోమవారం విచారణ జరిపిన కమిటీలో మెడికల్ కళాశాలలోని వివిధ విభాగాల హెచ్‌వోడీలు రవి, సరిత, రాజు ఉన్నారు. వీరి విచారణలో అసిస్టెంట్ ప్రొఫెసరే ఈ ఘటనకు బాధ్యునిగా తేటతెల్లం అయినట్టు ప్రిన్సిపల్ తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు రిపోర్టు పంపించామని, ఆ రాత్రికో.. రేపో.. సస్పెన్షన్ ఆర్డర్లు రావచ్చని స్పష్టం చేశారు. బాధిత మెడికో చెప్పిన అంశాలనే రిపోర్టులో పొందుపరిచామని అన్నారు. ఆ విద్యార్థి అసిస్టెంట్ ప్రొఫెసరే తనకు గుండు గీయించినట్టు త్రీమెన్ కమిటీకి చెప్పారని ప్రిన్సిపాల్ అంటున్నారు.

హింసకు అడ్డుకట్ట వేయండి

మణిపూర్‌పై కేంద్రాన్ని కోరిన సీపీఐ(ఎం)



(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి బీరేన్ సింగే కారణమని ఆరోపిం చింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కానీ, అధికార పార్టీగా బీజేపీ కానీ ఆయనను తొలగించేందుకు నిరాకరించిందని, పదవిలో కొనసాగేందుకు అనుమ తించిందని ఆక్షేపించింది. రాష్ట్రంలో ప్రభుత్వం కానీ, పాలనా యంత్రాంగం కానీ పనిచేయలేని పరిస్థితి తలెత్తిం దని తెలిపింది. ఈ మేరకు సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ వివరాలు... మణిపూర్‌లో పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. జాతుల మధ్య హత్యలు, ప్రతి హత్యలతో హింస పెచ్చరిల్లింది. నవంబర్ 7వ తేదీ నుండి జరిగిన వివిధ ఘటనలలో 20 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అపహరణకు గురైన ఐదుగురు మహిళలు, చిన్నారుల మృత దేహాలు లభించడంతో లోయలో పరిస్థితి తీవ్ర రూపు దాల్చింది.

మొదటి నుండీ పరిస్థితి ఈ విధంగా క్షీణించడానికి ముఖ్యమంత్రి బీరేన్ సింగే కారకుడు. కేంద్రం కానీ, రాష్ట్రంలోని అధికార బీజేపీ కానీ ఆయనను తొలగించలేదు సరికదా పదవిలో కొనసాగించింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని హింసకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. రాష్ట్రంలో శాంతి పునరుద్ధరణకు, జాతుల హక్కుల పరిరక్షణకు రాజకీయ పరి ష్కారం సాధించే దిశగా కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉంది.



ప్రజల దృష్టిని మళ్లించడమే వారి పని

మహారాష్ట్రలో బీజేపీ పాచిక పారదు : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

ముంబయి : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి గడువు దగ్గరపడడంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీపై విమర్శలకు మరింత పదును పెట్టారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి కాషాయ పార్టీ విభజన భాషను వాడుతోందని ఆయన ఆరోపించారు. రాహుల్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 'ఎన్నికలలో ప్రధానాంశం నిరుద్యోగం. మహారాష్ట్రలో నిరుద్యోగం పెరిగిపోతోంది. ఏడు లక్షల కోట్ల రూపాయల విలువైన ఎనిమిది ప్రాజెక్టులు రాష్ట్రం నుండి తరలిపోతున్నాయి. ఫలితంగా ఐదు లక్షల ఉద్యోగాలకు మంగళం పాడుతున్నారు. ధారవిలో లక్ష కోట్ల రూపాయల విలువైన ముంబయి ప్రజల భూమిని ఒక వ్యక్తికి కట్టబెడుతున్నారు. వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు బీజేపీ చేసిందేమీ లేదు. ధర్మయుద్ధం వంటి మాటలు చెబుతూ సమస్యల నుండి ప్రజలను దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి మరో ప్రత్యామ్నాయం లేకే ఇలా చేస్తున్నారు' అని మండిపడ్డారు.

అయితే బీజేపీ చేస్తున్న ఈ ప్రయత్నాలు మహారాష్ట్ర ఓటర్లపై ఎలాంటి ప్రభావం చూపబోవని రాహుల్ చెప్పారు. మోడీ, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, ధారవి పునరభివృద్ధి మ్యాప్ ఫొటోలతో ఉన్న ఖజానా పెట్టెను రాహుల్ ప్రదర్శిస్తూ 'ఈ సురక్షితమైన పెట్టె గురించే ఆయన ఆందోళన చెందుతున్నారు. భారత ప్రధాని మద్దతు లేకుండా అదానీ ప్రజల నుండి ధారవి భూమిని తీసుకోలేరు. ఇదే అసలైన ఎన్నికల ప్రచారాంశం' అని అన్నారు. ఆ వ్యాపారవేత్త ఓడరేవులు, విమానాశ్రయాలు, గనులు, ధారవి పునరభివృద్ధి...ఇలా అన్ని ప్రాజెక్టులను సొంతం చేసుకుంటున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర సంపదను రాష్ట్ర ప్రజలకు ఇవ్వాలా లేక ఒకే వ్యక్తికి కట్టబెట్టాలా అనేదే ఈ ఎన్నికలలో ప్రధాన ప్రశ్నగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గుజరాత్‌కు తరలిపోతున్న ఎనిమిది ప్రాజెక్టుల పేర్లను చదివి వినిపించారు. ఎన్నికలలో మహా వికాస్ అఘాడీని గెలిపిస్తే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పరిరక్షిస్తుందని రాహుల్ హామీ ఇచ్చారు. ధారవిలో జరుగుతున్నది ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని, ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి ధారవిపై ఓ ఒప్పందానికి వచ్చామని ఆయన చెప్పారు.



హసీనాను అప్పగించాలని భారత్‌ను కోరతాం

బంగ్లా ప్రభుత్వ నేత యూనస్

ఢాకా : పదవీచ్యుతురాలైన బంగ్లా ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని భారత్‌ను తమ ప్రభుత్వం కోరుతుందని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ చెప్పారు. ఈ ఏడాది ఆగస్టులో దేశంలో తిరుగుబాటు జరగడంతో భారత్ వెళ్ళిన ఆమె అప్పటి నుండి అక్కడే వున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజుల పూర్తయిన సందర్భంగా యూనస్ దేశ ప్రజలనుద్దేశించి టివిలో ప్రసంగించారు. హసీనా 15ఏళ్ళ పాలనకు చరమగీతం పలికిన విద్యార్థుల ఆందోళనల్లో వందలాదిమంది మరణించారు. దానికి కారకులైన వారిని పట్టుకునేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కేవలం మరణాలే కాకుండా ఆమె పాలనా సమయంలో మానవ హక్కుల ఉల్లంఘనలు, అదృశ్యమవడాలు వంటివి కూడా చోటు చేసుకున్నాయన్నారు. వాటన్నింటిపై కూడా దర్యాప్తు చేపడతామన్నారు. ఇందుకోసం హసీనాను అరెస్టు చేసేందుకు ఇంటర్‌పోల్ సాయం కోరతామన్నారు. కొత్తగా ఎన్నికలు నిర్వహించి ఎన్నికైన ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అయితే ఇందుకు కాలపరిమితిని ప్రకటించలేదు. ఎన్నికల వ్యవస్థతో సహా వివిధ రంగాల్లో సంస్కరణలు తీసుకురావాలన్నారు. అవి పూర్తయితే అప్పుడు కొత్త ఎన్నికలకు ప్రణాళిక రూపొందుతుందన్నారు.

మోడీషా దెబ్బ..

మునిగిన ఇన్వెస్టర్లు..మార్కెట్ల వరుస పతనం

- రూ.50 లక్షల కోట్లు ఫట్..లక్షల కోట్ల ఎఫ్ఐఐలు వెనక్కి
- ఆగని దలాల్ స్ట్రీట్ నష్టాలు



"మా ప్రభుత్వం మరోమారు అధికారంలోకి రానుంది. స్టాక్ మార్కెట్లు దూసుకెళ్తాయి. ఇప్పుడే షేర్లు కొనుగోళ్లు చేసుకోండి. ఆ తర్వాత ధరలు పెరిగిపోతాయి." అని లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ నేత అమిత్ షా వ్యాఖ్యలు చేశారు. కానీ ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని నెలలు సానుకూలంగా ట్రేడింగ్ అయినప్పటికీ.. గడిచిన రెండు నెలలుగా అనేక ప్రతికూలాంశాలతో దలాల్ స్ట్రీట్‌లో ఫలితాలు తారుమారయ్యాయి. మోడీ, అమిత్‌షా ప్రభుత్వాన్ని నమ్మి పెట్టుబడులు పెట్టిన లక్షలాది మంది ఇన్వెస్టర్లు ఇప్పుడు లబోదిబో మంటున్నారు. షా హామీలకు భిన్నంగా గత రెండు నెలలుగా దలాల్ స్ట్రీట్ అమాంతం పడిపోతోంది.

న్యూఢిల్లీ : లక్షల కోట్ల రూపాయాల ఇన్వెస్టర్ల సొమ్ము కరగిపోతోంది. అందులోనూ ముఖ్యంగా సాధారణ ఇన్వెస్టర్లు భారీ నష్టాలను ఎదుర్కొంటూ బోరుమంటున్నారు. గడిచిన ఒక్క నెలలోనే సెన్సెక్స్, నిఫ్టీలు ఏకంగా 10 శాతం పతనమయ్యాయి. అనేక కంపెనీల స్టాక్స్ 20, 30 శాతం మేర పడిపోయాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ)లు గడిచిన ఒక్కటిన్నర నెలలోనే రూ.1.20 కోట్ల తమ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. చివరి సారిగా 2008 ఆర్థిక సంక్షోభ సమయంలో సెన్సెక్స్ 40 శాతం పతనమయ్యింది. ఆ సమయంలో మొత్తంగా 15 బిలియన్ల ఎఫ్ఐఐలు తరలిపోగా.. గడిచిన ఏడు వారాల్లోనే ఆ స్థాయిలో విదేశీ పెట్టుబడులు వెనక్కి తీసుకోవడంతో భారత మార్కెట్లలోని ప్రమాద ఘంటికలు స్పష్టమవుతున్నాయి. గడిచిన నెలన్నర రోజుల్లోనే రూ.47 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరై.. బీఎస్ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.427 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. సెప్టెంబర్ 27న మార్కెట్ క్యాపిటలైజేషన్ రికార్డ్ స్థాయిలో రూ.474 లక్షల కోట్లుగా ఉంది. ఆ సమయంలో సెన్సెక్స్ 85,978, నిఫ్టీ 26,277 గరిష్ఠ స్థాయిలను తాకాయి. దేశంలో అధిక ద్రవ్యోల్బణం, పట్టణ వినిమయం తగ్గడం, సెప్టెంబర్ త్రైమాసికంలో కార్పొరేట్ కంపెనీల రెవెన్యూలో పతనం తదితర పరిణామాలు భారత స్టాక్ మార్కెట్లను అమాంతం పడేస్తున్నాయి. అధిక ద్రవ్యోల్బణం మధ్యతరగతి ప్రజల వాస్తవ ఆదాయాన్ని దెబ్బతీస్తున్నందున పట్టణ వినియోగం మరింత బలహీనపడుతుందని నెస్లే, హెచ్‌యూఎల్, ఏషియన్ పెయింట్స్, ఇతర వినియోగదారు కంపెనీల టాప్ సీఈఓల నుంచి ప్రకటనలు రావడం దేశ ఆర్థిక పరిస్థితుల బలహీనతను బయటపెట్టాయి. మరోవైపు చైనా ప్రభుత్వ వృద్ధి విధానాలు ఆకర్షణీయంగా ఉండటంతో ఎఫ్ఐఐలు అక్కడికి తరలిపోతున్నాయి.

ఏడో రోజూ నేల చూపులు..

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఏడో రోజూ నష్టాలు చవి చూశాయి. ఐటి, ఇంధన రంగాల సూచీల్లో అమ్మకాల ఒత్తిడితో సోమవారం సెషన్‌లో సెన్సెక్స్ ఓ దశలో 600 పాయింట్లు కోల్పోగా.. ఆ తర్వాత కొంత కోలుకుని.. తుదకు 241 పాయింట్ల నష్టంతో 77,339కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 79 పాయింట్ల నష్టంతో 23,453 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నలాజీస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బిఎస్ఇలో 2,532 షేర్లు పతనం కాగా.. 1,525 స్టాక్స్ లాభపడగా.. మరో 123 షేర్లు యథాతథంగా నమోదయ్యాయి.

ట్రంప్‌తో భంగం..

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ టారీఫ్‌ల పెంపు ప్రతిపాదనలు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల సమతుల్యతకు భంగం కలిగిస్తాయని జెపి మోర్గాన్ ప్రతినిధి జహంగీర్ అజీజ్ పేర్కొన్నారు. వర్ధమాన దేశాల కరెన్సీలను బలహీనపర్చుతుందన్నారు. తద్వారా వ్యాపార విశ్వాసం దెబ్బతిననుందన్నారు. చివరిసారిగా 2018లో ట్రంప్ భారీ దిగుమతి సుంకాలను విధించినప్పుడు, చైనా వెంటనే తమ కరెన్సీని తగ్గించి, తమ ఎగుమతులను ఆసియా, లాటిన్ అమెరికన్ మార్కెట్‌లకు పెంచారని అజీజ్ గుర్తు చేశారు. చైనా ఈసారి కూడా అదే చర్యను పునరావృతం చేయవచ్చన్నారు. చైనా తన కరెన్సీ విలువను తగ్గిస్తే భారతదేశంతో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు కూడా అనుసరించాల్సి ఉంటుందన్నారు. ట్రంప్ ఎన్నిక ప్రకటనలోనే రూపాయి క్షీణత ప్రారంభమైందన్నారు. వచ్చే ఏడాది వరకు పరిస్థితులు ఎలా మారుతాయో చూడాలన్నారు. చైనా తరహాలో భారత్ తనను తాను రక్షించుకోవడానికి ట్రంపోనోమిక్స్‌కు ప్రతిస్పందన వేగంగా ఉండాలని కొటాక్ మహీంద్రా బ్యాంక్ చైర్మెన్ ఉదయ్ కొటాక్ అన్నారు. ఇప్పటి వరకు మోడీ పెద్ద విధాన ఆలోచనలకు ప్రయత్నించి చాలా సమయాన్ని వృథా చేశారన్నారు. అవి ఆశించిన ఫలితాలను ఇవ్వలేదన్నారు.

సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా మారని యోగి

జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో 'బుల్డోజర్' ప్రస్తావన

రాంచీ : బుల్డోజర్ న్యాయంను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీరు మారలేదు. సోమవారం జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో యోగి మాట్లాడుతూ మళ్లీ బుల్డోజర్ న్యాయం గురించి ప్రస్తావించారు. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్ర నిధులను కొల్లగొట్టిందని, ఆ డబ్బును రికవరీ చేయడానికి "బుల్డోజర్ సిద్ధంగా ఉంది" అని యోగి హెచ్చరించారు. 'హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ప్రభుత్వం జార్ఖండ్‌లోని సహజ వనరులను, ప్రధాని మోడీ పంపిన కేంద్ర నిధులను దోచు కుంది. బంగ్లాదేశ్ వలసదారులు, రోహింగ్యాల చొరబాట్లను ప్రోత్సహిం చింది. దోచుకున్న నిధులను తిరిగి పొందేందుకు ఇప్పుడు బుల్డోజర్ సిద్ధంగా ఉంది' అని యూపీ ముఖ్యమంత్రి అన్నారు. అలాగే, ల్యాండ్ జిహాద్, లవ్ జిహాద్‌లకు సోరేన్ ప్రభుత్వం ప్రోత్సాహం ఇచ్చిందని ఆరోపించారు.

మళ్లీ పోరు బాట

డిసెంబర్ 6న ఢిల్లీ చలో
పంజాబ్ రైతు సంఘాల ప్రకటన



(ఫైల్)

చండీగఢ్: తమ డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం స్పందించని పక్షంలో డిసెంబర్ 6వ తేదీన శంభు సరిహద్దు నుండి దేశ రాజధాని ఢిల్లీకి ప్రదర్శనగా వెళతామని పంజాబ్‌కు చెందిన కిసాన్ మజ్దూర్ మోర్చ (కేఎంఎం), సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కేఎం) సోమవారం ప్రకటించాయి. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో పంజాబ్ రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. కాగా సంగ్రూర్‌లోని ఖనౌరీ వద్ద ఈ నెల 26న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభిస్తానని ఎస్‌కేఎం సమన్వయకర్త జగజీత్ సింగ్ దల్లేవాల్ ఇప్పటికే ప్రకటించారు. తనతో పాటు సుఖ్‌జీత్ సింగ్ హర్దోజ్‌హండే కూడా దీక్షలో కూర్చుంటారని క్యాన్సర్ రోగి అయిన దల్లేవాల్ చెప్పారు.

ఫిబ్రవరి 13వ తేదీ నుంచి శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్దే బైటాయించాం. ఆ నెల 18న ప్రభుత్వంతో చివరి సమావేశం జరిగింది. అది అసంపూర్తిగా ముగిసింది' అని కేఎంఎం సమన్వయకర్త సర్వన్ సింగ్ పాంధర్ చండీఘర్‌లోని కృషిభవన్‌లో చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని, అన్నదాతల గురించి బాధపడుతున్నానంటూ కంటి తుడుపు మాటలు మాట్లాడుతోందని ఆయన విమర్శించారు. శంభు, ఖనౌరీ వద్ద జరుగుతున్న ధర్నాలో కూర్చుని 30 మంది రైతన్నలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖనౌరీ సరిహద్దును దాటేందుకు రైతులు ప్రయత్నించగా హర్యానా వైపు నుంచి భద్రతా దళాలు జరిపిన కాల్పులలో ఓ రైతు చనిపోయాడని చెప్పారు. దల్లేవాల్ నిరాహార దీక్షను ప్రకటించినా కేంద్రానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. సీనియర్ నేతల సారథ్యంలో బృందా లుగా విడిపోయి రాజధాని వైపు కదులుతామని పాంధర్ తెలిపారు. శంభు సరిహద్దు వద్ద వివిధ అంచెలలో బారికేడ్లు ఏర్పాటు చేసిన దృష్ట్యా కాలినడకన బృందాలుగా వెళతామని కేఎంఎం నాయకుడు గురమనీత్ సింగ్ మంగత్ చెప్పారు. కాలినడకన రైతులు ఢిల్లీకి వెళ్లవచ్చునని హర్యానా ప్రభుత్వం, కేంద్రం అనేక సందర్భాలలో చెప్పాయని ఆయన గుర్తు చేశారు.

ఈ సంవత్సరం ఫిబ్రవరి 13వ తేదీన ఢిల్లీ చలో కార్యక్రమానికి రైతు సంఘాలు పిలుపు ఇచ్చాయి. అయితే రైతన్నలను రాజధాని వైపు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. సరిహద్దుల వద్ద భాష్పవాయు గోళాలను ప్రయోగించారు.

జార్ఖండ్‌లో రేపే చివరి దశ పోలింగ్

38 స్థానాలకు ఓటింగ్

- బరిలో 528 మంది అభ్యర్థులు
- వీరిలో మహిళలు 55 మంది
- 23 సీట్లలో 'ఇండియా' బ్లాక్‌కు సానుకూలత : రాజకీయ పరిశీలకులు



(ఫైల్)

న్యూఢిల్లీ : జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల రెండో, చివరి దశ ఎన్నికల ప్రచార సందడి ఆగిపోయింది. రెండో దశకు సంబంధించి 38 స్థానాల్లో బుధవారం ఓటింగ్ జరగనున్నది. ఈ 38 సీట్లలో ఇండియా బ్లాక్‌కు 23 సీట్లపై సానుకూలత ఉండగా, వీటిలో 15 సీట్లు ఎన్డీయేకు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు, విశ్లేషకుల అంచనా. ప్రస్తుతం ఎన్నికలు జరగనున్న స్థానాలు ప్రధానంగా జార్ఖండ్ ముక్తి మోర్చా(జెఎంఎం), కాంగ్రెస్, ఆర్జేడీలకు కంచుకోటలుగా పరిగణించబడుతున్నాయి. అదే సమయంలో, ఇండియా బ్లాక్ గత ఎన్నికల కంటే మెరుగ్గా పని చేయటం ఎన్డీయేకు సవాలుగా మారిందని విశ్లేషకులు చెప్తున్నారు.

రెండో దశ ఎన్నికల్లో సంతాల్ పరగణాలోని 18 స్థానాలతో కలిపి మొత్తం 12 జిల్లాల్లోని మొత్తం 38 నియోజకవర్గాలకు గానూ 528 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఈ అభ్యర్థులలో 472 మంది పురుషులు, 55 మంది మహిళలు కాకుండా, థర్డ్ జెండర్ కూడా పోటీలో ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, కల్పనా సోరెన్, బాబూలాల్ మరాండీ, సుదేశ్ మహతో, రవీంద్రనాథ్ మహతో, దీపికా పాండే సింగ్, హఫీజుల్ హసన్, సీతా సోరెన్, బసంత్ సోరెన్‌లతో సహా పలువురు ప్రముఖులు బరిలో ఉన్నారు.

2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ 38 సీట్లలో జేఎంఎంకు గరిష్ఠంగా 13 సీట్లు, బీజేపీకి 12 సీట్లు, కాంగ్రెస్‌కు 8 సీట్లు వచ్చాయి. జార్ఖండ్ వికాస్ మోర్చా (జేవీఎం), ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏజేఎస్‌యూ) చెరో రెండు సీట్లు, సీపీఐ (ఎంఎల్) కూడా ఒక స్థానాన్నిగెలుచుకున్నాయి.

బీజేపీ నుంచి ఈసారి అత్యధికంగా 32 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జేఎంఎం నుంచి 20 మంది అభ్యర్థులు, కాంగ్రెస్ నుంచి 13 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఏజేఎస్‌యూ ఆరుగురు అభ్యర్థులను నిలబెట్టింది. ఆర్జేడీ ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపింది. 257 మంది అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు.

గప్‌చుప్

- ముగిసిన 'మహా' ఎన్నికల ప్రచార పర్వం
- మూగబోయిన మైకులు
- రేపే పోలింగ్.. 23న తుది ఫలితాలు
- మహాయుతి, ఎంవీఏ కూటముల మధ్య గట్టి పోటీ
- 288 స్థానాలకు 4136 మంది బరిలో
- నమోదిత ఓటర్ల సంఖ్య 9.63 కోట్లకు పైనే
- లక్షలకు పైగా పోలింగ్ బూత్‌లు
- ఎన్నికల విధుల్లో ఆరు లక్షల మందికి పైగా ప్రభుత్వోద్యోగులు

ముంబయి : మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార పర్వం సోమవారం ముగిసింది. నిన్నటి సాయంత్రం వరకు రాజకీయ పార్టీలు ప్రచారాలు, సభలు, విమర్శలు, ప్రతివిమర్శలతో హోరెత్తించాయి. అయితే, సోమవార సాయంత్రం నాటికి తమ ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పెట్టాయి. దీంతో మైకులు మూగబోయాయి. ప్రచారం చివరి రోజు కావటంతో మిగిలిన తక్కువ సమయాన్ని ప్రభావవంతంగా వినియోగించుకునేందుకు రాజకీయ పార్టీలు తీవ్రంగా శ్రమించాయి. ఓటర్లను ఆకర్షించేందుకు తీవ్ర ప్రయత్నాలనే చేశాయి. ప్రచారపర్వం ముగియటంతో రాజకీయ పార్టీలు తెర వెనక ప్రయత్నాలు, 'ప్రలోభా'లను షురూ చేశాయి. మహారాష్ట్రలోని మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు.. ఈనెల 20 ఎన్నికలు.. 23న తుది ఫలితాలు వెలువడనున్న విషయం తెలిసిందే.

మహారాష్ట్రలో ప్రస్తుతం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, బీజేపీల మహాయుతి కూటమి అధికారంలో ఉన్నది. కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ(ఎస్పీ), ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వంలోని శివసేన (యూబీటీ)ల ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి ప్రధాన ప్రతిపక్షంగా.. మహాయుతి కూటమికి ప్రధాన పోటీదారుగా ఉన్నది. ఈ రెండు కూటములు అధికారమే లక్ష్యంగా రాష్ట్రంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించాయి. తమ కూటముల తరపున పార్టీలకు చెందిన ఇతర రాష్ట్రాల్లోని ముఖ్యంత్రులు, ఉపముఖ్యమంత్రులు, మంత్రులు, కీలక నాయకులతో ప్రచారాన్ని హోరెత్తించాయి. అధికారమే పరమావధిగా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నాయి. దీంతో మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం రణభూమిని తలపించింది.

ప్రచారంలో పలువురు కీలక నేతలు

ప్రధాని మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఇతర కేంద్ర మంత్రులు, బీజేపీ సీఎంలు, రాష్ట్రాల మంత్రులు, ఎన్డీయేలో ఉన్న పార్టీల కీలక నాయకులు, నేతలు మహాయుతి కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. అలాగే, కాంగ్రెస్ కూడా.. అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, తమ పార్టీ ముఖ్యమంత్రులు, మంత్రులు, కీలక నాయకులతో ఎంవీఏ తరపున ప్రచారాన్ని జరిపించింది. మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చే 'మజ్హి లడ్‌కీ బహిన్' తమ కూటమిని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తుందని మహాయుతి భావిస్తున్నది. 'బాటేంగో తో కాటేంగే', 'ఏక్ హై తో సేఫ్ హై' వంటి నినాదాలను బీజేపీ ప్రధానంగా వినిపించింది. అయితే, ఇలాంటి నినాదాలతో ప్రజల్లో మళ్లీ భావోద్వేగాన్ని రగిల్చి, హిందువుల ఓట్లను రాబట్టుకోవాలని చూస్తున్నదని ఎంవీఏ ఆరోపించింది. ఇటు మహాయుతి కూటమిలోనే ఇలాంటి నినాదాలపై ఐక్యత కనిపించలేదు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వినిపించిన 'బాటేంగే తో కాటేంగే' నినాదానికి అజిత్ పవార్ ఎడం పాటించారు. కుల గణన, సామాజిక న్యాయం, రాజ్యాంగాన్ని పరిరక్షించటం వంటి అంశాలపై ఎంవీఏ కూటమి ప్రధానంగా ఫోకస్ చేసి, మహాయుతికి గట్టి కౌంటర్ ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికలకు కొన్ని గంటల ముందు కీలక సమయాన్ని బీజేపీ.. ఎంవీఏపై విమర్శల దాడికి వినియోగించింది. 'సే నో టు కాంగ్రెస్' అనే యాడ్ క్యాంపెయిన్‌ను సోమవారం జరిపింది. ఇందులో నవంబర్ 26 ముంబయి ఉగ్ర దాడులు, పాల్ఘర్‌లో సాధువుల మూక హత్య ఘటనలను హైలెట్ చేసింది.

వివిధ పార్టీలు పోటీ చేసే సీట్ల సంఖ్య ఇలా..

ఈ ఎన్నికల్లో మహాయుతి కూటమి నుంచి.. బీజేపీ 149 స్థానాల్లో, శివసేన 81 సీట్లలో, అజిత్ పవార్ ఎన్సీపీ 59 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నాయి. ఇక ఎంవీఏ నుంచి కాంగ్రెస్ 101 మంది అభ్యర్థులను పోటీలో నిలిపింది. శివసేన (యూబీటీ) 95 స్థానాల్లో, ఎన్సీపీ (ఎస్పీ) నుంచి 86 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ (237 మంది అభ్యర్థులు), ఏఐఎంఐఎం (17 మంది) పార్టీలు కూడా అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి.



పెరిగిన అభ్యర్థులు, ఓటర్ల సంఖ్య

2019 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చి చూస్తే.. ఈ సారి పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 28 శాతం పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచినవారి సంఖ్య 3239 కాగా.. అది ఈ సారి 4136కు చేరింది. ఇందులో స్వతంత్రులు 2086 మంది ఉన్నారు. 150 నియోజకవర్గాల్లో పార్టీలకు రెబెల్ అభ్యర్థుల బెడద ఉన్నది. మహారాష్ట్రలో నమోదిత ఓటర్ల సంఖ్య 9,63,69,410గా ఉన్నది. కొత్తగా 69,23,199 మంది ఓటర్లు వచ్చి చేరారు. ఇందులో 18-19 ఏండ్ల మధ్య ఉన్న ఓటర్ల సంఖ్య 20,93,206గా ఉన్నది. 6,36,278 మంది దివ్యాంగులు, 12,43,192 మంది 85 ఏండ్లకు పైబడినవారు, 47,716 మంది శతాధిక వృద్ధులు ఉన్నారు. ఈ సారి ఎన్నికల్లో మొత్తం 1,00,186 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సంఖ్య 96,654గా ఉన్నది. దాదాపు ఆరు లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాలు పంచుకోనున్నారు. ఈనెల 23న అసెంబ్లీ ఎన్నికల తుది ఫలితాలు వెలువడనున్నాయి.

కార్బన్ డయాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ప్లాంట్

- దేశంలోనే తొలి ప్రయోగాత్మకంగా సింగరేణిలో ఏర్పాటు
- రోజుకు 500 కేజీల కార్బన్ డయాక్సైడ్ నుంచి 180 కేజీల మిథనాల్ తయారీ
- కోల్ ఇండియా, ప్రయివేటు సంస్థల భాగస్వామ్యం
- డిసెంబరు 31 నాటికి పూర్తి : సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరామ్ వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలోనే మొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్‌ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా ఏర్పాటు చేస్తున్నట్టు ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ బలరామ్ తెలిపారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండిస్తారు. దానినుంచి రోజుకు 500 కేజీల పరిమాణంలో కార్బన్ డయాక్సైడ్‌ను సేకరించి, హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని తయారు చేసే ప్లాంట్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించేందుక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతున్నదని చెప్పారు. ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయనీ, ఈనెలలోనే యంత్రాలను ఏర్పాటు చేయనున్నామని వివరించారు. కోల్ ఇండియా అనుబంధ రీసెర్చ్ యూనిట్ అయిన సీఎం పీడీఐఎల్ ఆర్థిక సహకారంతో ఈ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. నిర్మాణ బాధ్యత, ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్ సైంటిఫిక్ రీసెర్చ్, బ్రెత్ అప్లయిడ్ సైన్సెస్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థలు చేపడతాయని తెలిపారు. ఈ ప్లాంట్ నిర్మాణానికి దాదాపు రూ.20 కోట్లు వ్యయం అవుతున్నాయని చెప్పారు. మిథనాల్‌తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు ఉంటాయనీ, ఈ ప్రయోగం విజయం సాధిస్తే, దేశంలో మరిన్ని భారీ ప్లాంట్ల నిర్మాణాలకు అవకాశాలు పెరుగుతాయని సీఎమ్‌డీ బలరాం అభిప్రాయపడ్డారు.

వేములవాడ దేవాలయ విస్తరణకు రూ.127.65 కోట్లు మంజూరు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.127.65 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపడతారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన సదుపాయాల కోసం రూ.76 కోట్లు కేటాయించారు. అలాగే వేములవాడ ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణ, భూసేకరణ కోసం రూ.47.85 కోట్లు మంజూరు చేస్తూ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్ దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. మూలవాగులోని బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రయినేజీ నిర్మాణానికి రూ.3.8 కోట్లు కేటాయించారు.

వరంగల్ రింగ్‌రోడ్‌కు నిధుల కేటాయింపు

వరంగల్ ఇన్నర్ రింగ్‌రోడ్ నిర్మాణం కోసం గతంలో కేటాయించిన రూ.50 కోట్ల నిధుల్ని రూ.80 కోట్లకు పెంచుతూ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు నిధుల్ని పెంచినట్టు తెలిపారు. అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడ్మినిస్ట్రేటివ్ టవర్స్ నిర్మాణం కోసం రూ.32.50 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. బుధవారం వరంగల్‌లో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి బహిరంగసభ ఉన్న విషయం తెలిసిందే.

మిడ్‌మానేరు నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మిడ్‌మానేరు రిజర్వాయర్ నిర్మాణ నిర్వాసితులకు 4,696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. స్టేట్ రిజర్వు కోటా ద్వారా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌లో భాగంగా వీటిని అందచేస్తున్నట్టు పేర్కొన్నారు.

మేడిపల్లికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్ విద్యా కమిషనర్ పరిశీలించి నివేదిక సమర్పించిన తర్వాత ఈ కాలేజీని మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 423 ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయి. తాజాగా మేడిపల్లికి కాలేజీని మంజూరు చేయడంతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల సంఖ్య 424కు చేరాయి.

అరెస్టులు అన్యాయం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

లగచర్ల వెళ్తున్న బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం పిరికితనం, అధికార దుర్వినియోగానికి ఇది నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయనీ, ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మియాపూర్ అంజయ్యనగర్ కాలనీకి చెందిన బాలిక ఈ నెల 10వ తేదీన మిస్ అయ్యి, మంగళవారం తుక్కుగూడలో శవమై కనిపించిందన్నారు. తల్లిదండ్రులు మిస్సింగ్ కంప్లయింట్ ఇచ్చి వారం రోజులు దాటినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. అత్యాచారం చేసి ఓ ప్లాస్టిక్ పరిశ్రమలో బాలికను పడేసి పోయారని ఆమె తల్లిదండ్రులు రోదిస్తున్నారనీ, ఇంత మంది పోలీసులు, సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఎక్కడ పనిచేస్తున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో హోంమంత్రి లేని పాలన కొనసాగుతుందని ఆక్షేపించారు.

గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్ట్ లెక్చరర్ల సంఘం కోరింది. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ సంచాలకులుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కృష్ణ ఆదిత్యను సోమవారం ఆ సంఘం అధ్యక్షులు దామెర ప్రభాకర్ నేతృత్వంలో కలిశారు. ఇంటర్ విద్యను ప్రక్షాళన చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు ఎం బాబురావు, నాయకులు రాంచందర్, పరమేష్, కమల్, శ్రీనివాస్, అంజప్ప, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిది మూసీ 'మురికి' రాజకీయం

ఆయన దేశానికి మంత్రా? హైదరాబాద్‌కా?

- లగచర్లలో దాడి చేసింది కేటీఆర్ అనుచరులే
- మామునూర్ ఎయిర్ పోర్ట్‌ను అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధి చేస్తాం : రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిది మూసీ మురికి రాజకీయమనీ, ఆయన దేశానికి మంత్రా? హైదరాబాద్‌కా? వెల్లడించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కీలకమైన బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి ఏనాడు సింగరేణి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. సొంత ప్రయోజనాల కోసం మూసీ ప్రాంతానికే పరిమితమయ్యారని విమర్శించారు. ధైర్యం ఉంటే యాదాద్రి జిల్లాలోని మూసీ గ్రామాల్లో ఒక రోజు పర్యటించాలని సవాల్ విసిరారు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ మూసీ శుద్ధీకరణ వద్దంటూ ప్రకటించగలరా? అని ప్రశ్నించారు. అలా ప్రకటిస్తే వెంటనే మూసీ ప్రాజెక్ట్‌ను ఉపసంహరించుకుంటామని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో దాడులకు పాల్పడింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి ఆరోపించారు. గతంలో తాము కూడా ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశామనీ, ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదని గుర్తు చేశారు. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేస్తే తప్పు లేదనీ, లగచర్లలో భూములు లేని స్థానికేతరులను తీసుకొచ్చి గొడవ చేయించారని విమర్శించారు. నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90 సార్లు మాట్లాడారనీ, అతనిపై రేప్ కేసు నమోదైందని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూర్ ఎయిర్‌పోర్ట్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఎయిర్‌పోర్ట్‌కు అడ్డంకిగా మారిన జీఎమ్మార్ నిబంధనను ఉపసంహరించుకునేలా చేశామని మంత్రి తెలిపారు. దీనికి కావాల్సిన 280.30 ఎకరాల భూ సేకరణకు రూ. 205 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. "ఆర్‌ఆర్‌ఆర్‌కు ఇప్పటికే 90శాతం భూసేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించి జనవరిలో టెండర్లు పిలుస్తాం. రైతులకు భూ పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. గత బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రాబడి వచ్చే ఓఆర్‌ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే అప్పగించారు. గత ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టును 2016 నుంచి పెండింగ్‌లో పెట్టింది. ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై కేంద్రం స్పష్టత కోరితే ఇవ్వలేదు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు ముందుకు పడలేదు. ఓఆర్‌ఆర్ లాగా ఆర్‌ఆర్‌ఆర్ కూడా హైదరాబాద్, తెలంగాణకు మణిహారంగా మారనుంది శ్రీశైలానికి రూ.7 వేల కోట్లతో ప్రాజెక్టు సాధించనున్నాం. వీటితో పాటు పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారుల పనులన్నింటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం" అని కోమటిరెడ్డి వెల్లడించారు. వాస్తు కోసం సచివాలయంలో మార్పులు చేయడం లేదనీ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందున కొన్ని మార్పులు అవసరమయ్యాయని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో విప్లవాత్మక సంస్కరణలు

- పాత పాలసీలో లోపాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి
- 2014 నుంచి 2023 వరకు కార్పొరేషన్‌పై రూ.58,623 కోట్ల భారం
- సంవత్సరంలోగా రూ.11,608 కోట్ల రికవరీ : పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డీ.ఎస్.చౌహాన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతాంగానికి ప్రయోజనం కలిగించేందుకే ధాన్యం కొనుగోళ్లలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చినట్టు పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డీ.ఎస్.చౌహాన్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత పాలసీలో లోపాలతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడిందనీ, 2014 నుంచి 2023 వరకు కార్పొరేషన్‌పై 58,623 కోట్ల భారం పడిందని తెలిపారు. పాలసీలో మార్పు చేయడం ద్వారా ఈ ఏడాదిలోపే రూ.11,608 కోట్ల రికవరీ చేసినట్టు చెప్పారు. రైతాంగానికి ప్రోత్సాహకాలు అందించేందుకే సన్నాలకు బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు రూ.3,045.76 కోట్ల విలువైన 13.13 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు చేసినట్టు తెలిపారు. రైతులకు రూ.1560.70 కోట్లు చెల్లించామన్నారు. సన్నాలకు రూ.9.21 కోట్ల బోనస్ చెల్లింపు జరిపినట్టు వెల్లడించారు. ఈ నెల 23 నాటికి 90 శాతం బోనస్ చెల్లింపులు చేస్తామని వెల్లడించారు. చెల్లింపుల్లో జాప్యానికి సాంకేతిక కారణాలున్నాయని వివరించారు.

బ్యాంకు గ్యారెంటీపై అపోహలు పెట్టుకోవద్దని కోరారు. సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి చేరగానే బ్యాంకు గ్యారెంటీ తిరిగి ఇవ్వబడుతుందని స్పష్టం చేశారు. బ్యాంకు గ్యారెంటీతో మరోదానికి ముడిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. గతంలో లీజ్ పేరుతో మోసాలు జరిగాయనీ, అలాంటి మోసాలను అరి కట్టేందుకే నో డ్యూస్ సర్టిఫికెట్లు అని తెలిపారు. ప్రభుత్వ పరంగా ధాన్యం కేటాయింపులు ఉండవనీ, కేవలం సామర్థ్యంతో పాటు మంచి నడవడిక ఉన్న వారికే ప్రాధాన్యం ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోలులో అవకతవకలకు పాల్పడ్డ వారికి కేటాయింపులు ఉండవని హెచ్చరించారు. అవకతవకలకు పాల్పడ్డ మిల్లర్లు 362 మంది ఉన్నారని వెల్లడించారు. అవకతవకలకు పాల్పడని రైస్ మిల్లర్లకు 10 శాతం మాత్రమే బ్యాంక్ గ్యారెంటీ అనీ, అవకతవకలకు పాల్పడి తిరిగి అసలు పెనాల్టీ చెల్లించిన వారికి 20 శాతం, డిఫాల్టర్లు అయి ఉండి అసలు కట్టి పెనాల్టీ చెల్లించని వారికి 25 శాతం బ్యాంకు గ్యారెంటీ అని చెప్పారు. ధాన్యం కొనుగోలులో పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకంతో పాటు సన్నాలు, దొడ్డు రకాలు కలవకుండా ఉండేందుకు ప్రత్యేక కమిటీలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆదేశించారు.

మంత్రివర్గ ఉపసంఘం పలుమార్లు లోతుగా అధ్యయనం చేసి సంస్కరణలు తీసుకొచ్చిందని తెలిపారు. ఆ ఉప సంఘం సిఫారసుల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంస్కరణలకు అంకురార్పణ చుట్టారన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ధాన్యం దిగుబడి రావడంతో ముందెన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 8,066 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్టు ఆయన తెలిపారు.



కొనుగోలు చేసిన 13.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 10.11 మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా 3.02 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలు ఉన్నాయన్నారు. జనవరి నాటికి ఆశించిన మేరకు సన్నాల సేకరణ జరుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బోనస్ ప్రకటన తర్వాత గతంలో కన్నా 60 శాతం సన్నాలు పెరిగాయన్నారు. సేకరణ తర్వాత కొత్త బియ్యం సాధారణంగా మూడు నెలల తర్వాత వాడుతారని తెలిపారు. సంవత్సరాంతానికి పీడీఎస్ బియ్యాన్ని పూర్తి స్థాయిలో నిలువరిస్తామన్నారు. జనవరి నుంచి చౌకధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీకి మార్గదర్శకాలు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా 2.81 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.

2014 నుంచి 2023 వరకు కార్పొరేషన్‌పై రూ. 58,623 కోట్ల భారం పడగా, ప్రతి ఏడాది రూ.ఐదు కోట్లకుపైగా భారం పెరుగుతూ వచ్చిందని ఆయన చెప్పారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు కేవలం సంవత్సరంలోపే రూ.11,608.40 కోట్లు చెల్లించి ఆ భారాన్ని రూ. 47,014.68 కోట్లకు కుదించినట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల డైరెక్టర్ ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

15 రోజుల్లో రెగ్యులర్ చేయాల్సిందే

- లేదంటే నిరవధిక సమ్మె : సమగ్ర శిక్ష ఉద్యోగుల నోటీసు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను 15 రోజుల్లో రెగ్యులర్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లేదంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించింది. ఈ మేరకు సమగ్ర శిక్ష ఏఎస్పీడీ రాధారెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ చారి, జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, మహిళా కార్యదర్శి అమృత కలిసి సమ్మె నోటీసును ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామంటూ నాటి పీసీసీ అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఏడాది కావస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. అందుకే సమ్మెకు పూనుకోవడం తప్పడం లేదని తెలిపారు.

కొత్త టీచర్ల నియామకం తేదీపై స్పష్టత ఇవ్వాలి

- డీఎస్సీ-2024 ఉపాధ్యాయ సంఘం నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్త టీచర్ల నియామకం తేదీపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డీఎస్సీ-2024 ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు రావుల రామ్మోహన్‌రెడ్డి, ఇర్ఫాన్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, రాము, స్వప్న, రమ్యశ్రీ, శ్వేత సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీ-2024 నియామక తేదీపై అధికారులు ఒక్కో జిల్లాలో ఒక్కో విధానం పాటించడం వల్ల సర్వీస్ జాయినింగ్ తేదీపై కొంత గందరగోళ పరిస్థితి ఉందని తెలిపారు. కొన్ని జిల్లాల్లో అక్టోబర్ 10న, మరికొన్నింటిలో అక్టోబర్ 16న జిల్లాల ట్రెజరీ అధికారులు ఎంప్లాయ్ గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం అక్టోబర్ 10 నుంచే వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ జిల్లాల ట్రెజరీ అధికారులు మాత్రం బడిలో చేరిన 16వ తేదీని పరిగణనలోకి తీసుకుంటామని చెప్తున్నారని పేర్కొన్నారు. కొత్త ఉపాధ్యాయులు అయోమయంలో ఉన్నారనీ, ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

దేశ గమనాన్ని మార్చిన ఆమె విప్లవాత్మక నిర్ణయాలు

- ఇందిరాగాంధీని స్మరించుకున్న మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాధారణ మహిళా అసాధారణ శక్తిగా ఎదిగిన తీరుకు ఇందిరాగాంధీ ప్రస్థానం నిదర్శనమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతి (నవంబర్ 19) సందర్భంగా ప్రధానిగా ఈ దేశ గమనాన్ని మార్చిన ఆమె విప్లవాత్మక నిర్ణయాలను, ఆదర్శవంతమైన విధానాలను మంత్రి సురేఖ స్మరించుకున్నారు. భారతదేశం బ్రిటీష్ పాలనలో వున్న సమయంలో, తన చిన్నతనంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేందుకు వానర సైన్యాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి ఇందిరా గాంధీ అని మంత్రి సురేఖ గుర్తుచేశారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఈ దేశ ప్రప్రథమ మహిళా ప్రధానిగా ఆమె సాగించిన రాజకీయ ప్రస్థానం ఆ తర్వాత ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. నాలుగు పర్యాయాలు ప్రధానిగా ఇందిర తన పాలనాకాలంలో తీసుకున్న నిర్ణయాలు మన దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాయని అన్నారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇందిరా అనేంతగా ఇందిరా గాంధీ ఖ్యాతి విశ్వవ్యాప్తమైందని మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో యుద్ధ సమయంలోనూ, అణు పరీక్షల సమయంలోనూ, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దుతో పాటు పలు సంస్కరణల అమలులో ఇందిర ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని పేర్కొన్నారు. నాటి ప్రతిపక్షనేత వాజ్‌పేయి ఇందిరాగాంధీని దుర్గామాతగా కీర్తించడం ఆమె శౌర్య పరాక్రమాలకు ప్రతీక అని మంత్రి అన్నారు. తన జీవితమంతా ప్రజా సేవలో గడుపుతానని ఇచ్చిన మాట ప్రకారం మరణించే చివరి క్షణం వరకు ప్రజా సేవలోనే గడిపిన ధన్యురాలు ఇందిరాగాంధీ అని మంత్రి వివరించారు. ఇందిరాగాంధీ ఆశయాల మేరకు మహిళల సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్రమిస్తున్నదని మంత్రి అన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. వేల కోట్ల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

పరిగి డీఎస్పీ ఆకస్మిక బదిలీ

- డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డిని ఆకిస్మకంగా బదిలీ చేస్తూ సోమవారం డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయనను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఇటీవలన వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు సంబంధించి స్థానికంగా సర్వే జరుపుతున్న జిల్లా కలెక్టర్ ప్రదీప్‌జైన్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, ఇతర సిబ్బందిపై కొందరు ఆకస్మిక దాడికి పాల్పడిన ఘటనను నివారించటంలో డీఎస్పీ విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. అదే సమయంలో కొందరు స్థానిక ఎస్సీ, ఎస్టీలపై దౌర్జన్యం చేశారనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డిని బదిలీ చేస్తూ.. డీజీపీ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, పరిగి డీఎస్పీగా శ్రీనివాసులును నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

సీఎం చెప్పేవన్నీ అబద్ధాలే..

- మాజీ ఎంపీ బి వినోద్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి పెరగడానికి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని సీఎం చెప్పటం విడ్డూరంగా ఉందనిమాజీ ఎంపీ బి వినోద్‌కుమార్, బీఆర్ఎస్‌వి అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, బాలరాజు యాదవ్, కిషోర్ కుమార్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం పచ్చి అబద్ధాలు వల్లె వేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న మేడిగడ్డ, అన్నారం ,సుందిళ్ల బ్యారేజీలను బాగా వానలు పడ్డప్పుడు కూడా కేసీఆర్ హయంలోనూ వాడలేదని గుర్తు చేశారు. ప్రాణహిత నీళ్లను వాడుకునే అవకాశాలను కాళేశ్వరం ప్రాజెక్టు కల్పిస్తోందని తెలిపారు. ఎల్లంపల్లి, మిడ్ మానేరు పంపింగ్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కాదా ? అని ప్రశ్నించారు. సీఎం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏనాడూ తట్టెడు మన్ను తీయని రేవంత్‌కు పండిన ధాన్యాన్ని తన ఖాతాలో వేసుకునే హక్కు లేదని తెలిపారు. పంట విస్తీర్ణం భారీగా పెరగడమే ధాన్యం దిగుబడికి కారణమన్నారు. మూసీకి నీళ్లు తెస్తానంటున్న రేవంత్, కాళేశ్వరం నీళ్ళే కదా తెచ్చేదని ప్రశ్నించారు. మల్లన్న సాగర్‌కు కాళేశ్వరం నీళ్ళే వస్తున్నాయన్నారు.

కాకతీయ మెగా టెక్స్‌టైల్ టౌన్‌షిప్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ టౌన్‌షిప్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కానున్నది. ఈ మేరకు కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు పాలనాపరమైన మంజూరునిస్తూ వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ను ఆదేశించారు.

సోషల్ మీడియాలో తుపాకుల అమ్మకం

- వేదికలుగా ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్
- దేశంలో పెరిగిపోతున్న గన్ కల్చర్
- గుట్టు రట్టు చేసిన 'ఇండియా టుడే'



న్యూఢిల్లీ : లారెన్స్ బిష్ణోయ్ వంటి గ్యాంగ్‌స్టర్ల పేరుతో సోషల్ మీడియాలో తుపాకుల వంటి ఆయుధాల విక్రయం జోరుగా సాగిపోతోంది. బిష్ణోయ్ చరిత్ర నేరాల పుట్ట. బెదిరింపులు, దోపిడీలు, మాదక ద్రవ్యాల సరఫరా, హై-ప్రొఫైల్ హత్యలు...ఇలా ఒకటేమిటి ? ఆయనది ఓ నేర సామ్రాజ్యం. అయితే ఆన్‌లైన్‌లో తుపాకుల విక్రయానికి సంబంధించి ఆయనపై ఎన్నడూ ఆరోపణలు రాలేదు. అయినప్పటికీ సామాజిక మాధ్యమ వేదికలు ఆయన పేరిట 'దేశవ్యాప్తంగా ఆయుధ సరఫరా'లు జరుగుతున్నాయని ప్రచారం చేస్తున్నాయి. బై గన్స్, ఇండియన్ గన్ షాప్, దేశవాళీ తుపాకులు వంటి ఖాతాల కోసం కోసం ఫేస్‌బుక్‌లో వెతుకుతుంటే సామాజిక మాధ్యమాలలో వందలాది పోస్టులు కన్పిస్తున్నాయి. సులభంగా సంప్రదించేందుకు, డోర్ డెలివరీ చేసేందుకు వాట్సప్ నెంబర్లు కూడా ఇచ్చారు.

ఈ వ్యవహారంపై 'ఇండియా టుడే' పత్రికకు చెందిన ఓపెన్-సోర్స్ ఇంటెలిజెన్స్ (ఓఎస్ఐఎన్‌టీ) బృందం పరిశోధన జరిపింది. 9 ఎంఎం, దేశవాళీ తుపాకులు, ఏకే-47 తుపాకులు వంటి ఆయుధాలను విక్రయిస్తామంటూ 50 ఫేస్‌బుక్ గ్రూపులు, 12 యూట్యూబ్‌లు, 20కి పైగా టెలిగ్రామ్ ఛానల్స్, 10 ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు కన్పించాయి. ఇందులో వాస్తవాలను తెలుసుకునేందుకు ఇండియా టుడే ప్రత్యేక దర్యాప్తు బృందం కొందరు ప్రకటనకర్తలను సంప్రదించింది. సంప్రదింపుల ప్రారంభంలోనే రిజిస్ట్రేషన్, రవాణా ఖర్చుల నిమిత్తం రూ.300 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. డీలర్లను కలుస్తామని ఇండియా టుడే బృందం పట్టుబట్టగా ఒక వ్యక్తి లైనులోకి వచ్చి 'మీరు మూడు వందలు చెల్లించండి. అదేమంత పెద్ద మొత్తమా? డబ్బును బదిలీ చేయండి. నేను స్కానర్‌ను అప్‌లోడ్ చేస్తున్నాను. అదనంగా యాభై బులెట్లు, నాలుగు మ్యాగజైన్లను కూడా పంపుతున్నాను' అని బదులిచ్చాడు.

మరో డీలర్ కూడా ఇలాగే మాట్లాడాడు. నామమాత్రపు ఫీజు చెల్లించకపోవడంతో సంప్రదింపులు ఆపేశాడు. వ్యక్తిగతంగా కలుద్దామని అడిగితే దానిని పట్టించుకోలేదు. రూ.300 చెల్లించాలని మాత్రం పదే పదే చెప్పాడు. తమ వద్ద పెద్ద మొత్తంలో ఆయుధాలు ఉన్నాయని చెప్పుకునేందుకు కొందరు డీలర్లు ఫొటోలను ప్రదర్శించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆయుధాలతో పాటు విదేశీ తయారీ తుపాకులను వాటిలో చూపారు. సోషల్ మీడియాలో లారెన్స్ బిష్ణోయ్ పేరిట ఉన్న ఓ ఛానల్ పంజాబ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాన్ని రిఫర్ చేసింది. ఆ వర్సిటీలోనే బిష్ణోయ్ రాజకీయ నేతగా ఎదిగారు. ఆ ఛానల్‌లో 1,565 మంది సభ్యులు ఉన్నారు. ఇద్దరు వినియోగదారుల మధ్య ఆయుధ అమ్మకానికి సంబంధించి జరిగిన లావాదేవీని అది రికార్డు చేసింది. 4,500 మంది సభ్యులున్న మరో ఫేస్‌బుక్ గ్రూప్ నీరజ్ బావన, లారెన్స్ బిష్ణోయ్, దుర్లభ్ కశ్యప్ వంటి గ్యాంగ్‌స్టర్లను సెలబ్రిటీలుగా చూపింది. జాతీయతావాదంపై పోస్టు కూడా పెట్టింది. తుపాకులు అమ్మకానికి ఉన్నాయంటూ ఈ గ్రూపులో యాభై పోస్టులు పెట్టారు. సంప్రదింపుల కోసం వాట్సప్ నెంబర్లు కూడా ఇచ్చారు. తుపాకుల విక్రయానికి సంబంధించి ప్రత్యేకంగా కొన్ని గ్రూపులు సైతం ఉన్నాయి. ఫోన్‌లో మాట్లాడినప్పుడు దాదాపు అందరూ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. ముందుగా డబ్బు చెల్లించాలని పట్టుపట్టారు. వ్యక్తిగత సమావేశాలు జరుపుదామని అడిగినా పట్టించుకోలేదు.

ఆయుధాల అక్రమ వ్యాపారం ఇవాళ అతి పెద్ద సమస్యగా మారింది. పంజాబ్‌లో సిధు మూస్ వాలా హత్య నుండి ముంబయిలో బాబా సిద్ధిఖీ హత్య వరకూ దేశంలో పెరిగిపోతున్న తుపాకీ సంస్కృతిని బట్టబయలు చేశాయి. మరోవైపు సామాజిక మాధ్యమాలలో హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు, గ్యాంగ్‌స్టర్లను హీరోలుగా చూపడం కూడా ప్రమాదకరంగా పరిణమించింది. ఉదాహరణకు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన గ్యాంగ్‌స్టర్ దేవీందర్ బాంబిహా పేరుతో ఉన్న ఓ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తరచుగా తుపాకులను ప్రదర్శించే వీడియోలు చూపింది. 2016లో పోలీస్ ఎన్‌కౌంటర్‌లో అతను హతమైనప్పటికీ సన్నిహితులు, అభిమానులు ఆయనకు ఇప్పటికీ ప్రాచుర్యం కల్పిస్తూనే ఉన్నారు. 'షివం వ్లాగ్‌పూర్' పేరిట ఉన్న ఓ యూట్యూబ్ అకౌంట్‌కు 3.83 లక్షల మంది ఖాతాదారులు ఉన్నారు. క్రికెట్ బ్యాట్లతో పాటు తుపాకులు కూడా విక్రయిస్తామని అందులో సూచించారు. అశ్విన్ సింగ్ తకియార్, కపిల్ కుమార్, గన్ సెల్లర్ ఇండియన్ షాప్ వంటి పేర్లతో ఉన్న అకౌంట్ల ద్వారా కూడా తుపాకులు, ఇతర ఆయుధాలు అమ్ముతున్నారు.

మారుతి సుజికి డాజ్లింగ్ డిజైర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

2024 మారుతి సుజికి ఇండియా డాజ్లింగ్ డిజైర్ సరికొత్త మోడల్‌ను హైదరాబాద్ మార్కెట్ లో విడుదల చేసింది. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి కేపీహెచ్‌బీలో గల కల్యాణి మోటార్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్ రావు, పండాల సతీష్ గౌడ్‌లు హాజరై మారుతి సుజికి డాజ్లింగ్ డిజైర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి మోటార్స్ సిఇఓ వేంకటేశ్వరరావు, బ్రాంచీ ఏజీఎం శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ. వివేకానద్‌ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు, వినతులు అందజేయగా.. సానుకూలంగా స్పందించారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బెస్ట్ అవైలబుల్ స్కీం..
బకాయిలను విడుదల చేయాలి



● ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఇన్‌వార్డులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శులు రాథోడ్ సంతోష్, ఎస్.బాలపీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలల్లో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పేద, బడుగు బలహీన పిల్లలకు 19వేలు, 6వేల మంది గిరిజన పిల్లలు, 25 వేల మంది చదువుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రెండేండ్లుగా రూ.175 కోట్లు చెల్లించకపోవడంతో దళిత, గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే ప్రమాదం ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించలేదనీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల చదువులను నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని తమ గోడును వెల్లబోసుకుంటున్నారని తెలిపారు. ఈ స్కీం కింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు.

స్పందించని కలెక్టర్, అదనపు కలెక్టర్

జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లను కలవడానికి దాదాపు 3 గంటల పాటు కలెక్టరేట్‌లో కూర్చున్నా.. వినతి పత్రం చూసి కూడా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఏం జరిగిందని అడగకపోవడం బాధాకరం అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వస్తే కలెక్టర్ భవిష్యత్‌లోనైనా స్పందించాలని కోరారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న దోపిడీపై కలెక్టర్ స్పెషల్ కమిటీ వేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కర్ణాకర్, నందీశ్వర్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

● సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా నేడు జరగబోయే డిపోల ముందు ధర్నాలను జయప్రదం చేయాలని జీడిమెట్ల ఆర్టీసీ డిపో ముందు కరపత్రాలు పంచడం జరిగింది. అనంతరం కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ... 2019 డిసెంబర్ నెల నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్, ఎస్‌బిటి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలన్నారు. ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నేడు ఆర్టీసీ డిపోల ముందు జరగబోయే ధర్నాలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు శ్రీనివాస్, గీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



● మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని.. ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బసంతి భాయ్, ప్రకాష్ గౌడ్, డి.కృష్ణ, జె.నారాయణ రాజులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఒక్కొక్కరికి రూ.60,000 చెక్కులను ఆయన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, మాజీ ఎమ్మెల్యేకి భాదిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, మల్లం శ్రీనివాస్, సంజయ్ కుమార్ మోతే శ్రీనివాస్, గుమస్తా మధుసూదన్, షాకీర్, రామిరెడ్డి, నరేందర్ తోకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి...

నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద కలిశారు. పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

కుక్కల బెడద తప్పేదెప్పుడు?

● బస్తీలలో రెచ్చిపోతున్న శునకాలు
● గాయాల బారిన పడుతున్న ప్రజలు
● అధికారులు చర్యలు ఎక్కడ..!



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో వీధి కుక్కలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా గుంపులుగా గుంపులుగా రోడ్లపై తిరుగుతు బస్తీలలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. డివిజన్ పరిధిలో కుక్కల బెడద ఎక్కువవుతోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరి పైన కుక్కలు దాడి చేస్తున్నాయి. రహదారుల వెంట వెళ్లే ప్రజలపై, మూగజీవాలు, పశువులపై కుక్కలు దాడులు చేస్తున్నాయి. రోడ్లపై ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంబడిస్తుండడంతో.. వారు ప్రమాదాలకు గురౌతున్నారు. కొందరు మండల కేంద్రంలో తెల్లవారు జామున వాకింగ్ వెళ్లే వారిపై.. ఉదయం నిత్యావసర సరుకులకు రోడ్లపైకి వస్తున్న జనాలపై కుక్కలు దాడుచేస్తున్నాయి. తమ పనులపై ఇంట్లో నుంచి బయటికి రావాలంటే ప్రజల జంక్కుతున్నారు.

వీధి కుక్కల స్వైర విహారం బాలానగర్ డివిజన్ పరిధిలోని మెజిస్టిక్ గార్డెన్ మెయిన్ రోడ్డు వద్ద వీధి కుక్కలు 20 మంది స్థానికులను కరిచింది. దీనితో స్థానికులు దానిపై దాడి చేసి మెజిస్టిక్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఉన్న సెంటర్‌లో దాన్ని కర్రలతో కొట్టి అక్కడే షెటర్లో బంధించారు. స్థానిక జీహెచ్ఎంసీ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా పట్టించుకోకుండా జాప్యం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుక్క స్థానిక మెజిస్టిక్ గార్డెన్‌లోని స్క్రాప్ షాపు యజమానిది అని తెలి సింది. ఈ కుక్క మెజిస్టిక్ గార్డెన్‌కు కాపలాగా ఉండే దని స్థానికులు చెబుతు న్నారు. దీనికి పిచ్చి ఎక్కడంతో మెస్టిక్ గార్డెన్ యజమాన్యం దానిని బయటికి వదిలేశారు. కాగా కుక్క కరిచిన వాళ్లకు మేస్త్రి గార్డెన్ యజమాన్యం బాధ్యత వహించి... స్థానికులకు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా స్థానికులు కోరుతు న్నారు. తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. కుక్కలు దాడి వంటి విపత్తు సంఘటనలు జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యం చేయడం మంచిది కాదన్నారు.

> చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాట మాడవద్దని స్థానిక ధర్మ సమాజ్ పార్టీ బాలానగర్ మండల కమిటీ అధికారుల నిర్లక్ష్యపు చర్యను ఖండిస్తూ.. వెంటనే యాజమాన్యం లేక జీహెచ్ఎంసీ అధికారులు స్థానిక కార్పొరేటర్ దీనిపై వివరణ ఇస్తూ.. బాధి తులను చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో వైద్య సహాయం అందించాలని వారు కోరారు. భవిష్యత్తులో ఇటు వంటి సంఘటన చోటు చేసుకుంటే అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ.. ప్రజల రక్షణకై లక్షల కోట్లు హెచ్చరిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఇటువంటి చర్యలను గాలికి వదిలేస్తుందన్నారు.
>
> **-ధర్మ సమాజ్ పార్టీ బాలానగర్ కన్వీనర్ శ్రీనివాస్..**

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

టీజీఎయిమ్స్ లైన్ నిర్వహణ పనుల కారణంగా డి పి పల్లి ఇండో ఫ్యాబ్ ఫీడర్ లో ఉదయం 11 :00 గంట నుండి మధ్యాహ్నం 01.30 వరకు అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుండి 04.30 ని ల వరకు 60 గజాలు,సాయి పూజా కాలనీ,దుండిగల్ పోలీస్ స్టేషన్,చంద్రశేఖర్ రెడ్డి కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని డి. పోచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ రెడ్డి తెలిపారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి



నవతెలంగాణ-బాలానగర్

పేదలకు వరం సీఎం సహాయనిధి అని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజక వర్గంలోని, కేపీహెచ్‌బీకి చెందిన హరిప్రియ లబ్ధిదారురాలికి రూ.30వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బండి రమేష్ పంపిణీ చేశారు. బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అస్లాం, మోయుద్దీన్, సుంకన్న, అరుణ్, నరసింహ యాదవ్, పల్లపు వేణు, రాజు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలో అరికెపూడి గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, దత్తాత్రేయ కాలనీలో శ్రీశ్రీశ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో, కార్తీకమాసం పర్వదినం సందర్భంగా..పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, అనిల్ రెడ్డి, బోయాకిషన్, కాశినాథ్ యాదవ్, మరేళ్ల శ్రీనివాస్, నాగభూషణం, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నవతెలంగాణ-దుండిగల్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజా సమ స్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు సోమవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా.. వారు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలువురు అందజేశారు..

ఉత్తమ ఉపాధ్యాయుడు మారుతి మృతి

● నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్ మలిరెడ్డి ఇందిరారెడ్డి
● ఉపాధ్యాయుల, విద్యార్థుల కన్నీటివీడ్కోల మధ్య అంతిమయాత్ర, దహనసంస్కారాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉత్తమ ఉపాధ్యాయుడు చిమ్మ సత్య శ్రీ మారుతి అకాల మృతి చాలా బాధాకరమని నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిరారెడ్డి విచారం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఓ కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధి వైఎంఎస్ కాలనీలోని ఆయన నివాసానికి పార్థీవదేహాన్ని తరలించారు.విషయం తెలుసుకున్న యాజమాబ న్యం, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు ఆయన నివాసానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆయన మృతదేహం పై పుష్ప గుచ్చాలని పెట్టి ఘనంగా నివాళు లర్పించారు. తమతో ఎంతో కలుపుగోలుగా ఉండే మారుతి సార్ ఇక లేడు..పాఠశాలకు రాడు అన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని బరువెక్కిన హృదయాలతో రోదించారు. పాఠశాల చైర్మెన్, కరస్పాం డెంట్ ఎం.ఇందిరారెడ్డి మాట్లాడుతూ మారుతి గత 20 ఏండ్ల క్రితం తమ పాఠశాలలో ఉపాధ్యాయడిగా ప్రస్థా నం ప్రారంభించి ఎంతోమంది నవజ్యోతి విద్యార్థులను ఆయన పర్యవేక్షణలో తీర్చిదిద్దారని గుర్తుచేశారు. నేడు ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి స్థిర పడ్డారని ఆమె తెలిపారు. అంకితభావం, క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. అనంతరం యాజమాన్యం ఉపాధ్యాయులు,విద్యార్థుల కన్నీటి వీడ్కోలతో అంతిమయాత్రగా బయలుదేరి వెళ్లి గుబురుగుట్ట స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు.

రోడ్డు పనులు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్, అయోధ్య నగర్ లో రోడ్డు పనులను వేగవంతం చేయాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి అన్నారు. సోమవారం కాలనీలో నూతనంగా చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పనులను త్వరగా పూర్తి చేయాలని, రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు, కాలనీ వాసులు ఉన్నారు.

మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో వర్క్ కల్చర్ అవేర్నెస్ ప్రోగ్రాం..



నవతెలంగాణ-దుండిగల్

మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఫార్మసీ కళాశాలలో సోమవారం వర్క్ కల్చర్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎ.లక్ష్మి, డీఎస్పీ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ.లక్ష్మి మాట్లాడుతూ షీ టీమ్ పనివిధానం, మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, తదితర అంశాలపై వివరించారు. బాలికలు, మహిళల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో చట్టాలను తీసుకువచ్చిందని సీపీ వివరించారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే షీ టీమ్‌ను ఆశ్రయించాలన్నారు. నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి వర్క్ కల్చర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల మహిళలు వారి యొక్క హక్కులు తెలుసుకుని, పని పట్ల అవగాహనతో అభద్రత లేకుండా ముందుకు సాగుతారని తెలిపా రు. ఈ కార్యక్రమంలో(ఐక్యుఎసి) నిర్వాహకులు చైతన్య, హేమలత, డాక్టర్ వినోద్, డాక్టర్.వరలక్ష్మి పాల్గొన్నారు.

హజ్రత్ అలీ మరణం బీఆర్ఎస్‌కు తీరనిలోటు



ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ -జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హజరత్ అలీ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఆదివారం సాయంత్రం హజ్రత్ అలీ జ్ఞాపకార్థం నిర్వహించిన "ఫతేహా చెహ్లుం" సంతాప సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిత్యం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేసిన నాయకులు హజరత్ అలీ మరణం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా హజరత్ అలీ జ్ఞాపకార్థం కురాన్‌లోని పవిత్ర ప్రవచనాలను ముద్రిస్తూ రూపొందించిన పోస్టర్‌ను కుటుంబసభ్యులు, స్థానిక నాయకులు,ముస్లిం సోదరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కొలుకుల జైహింద్, వేణుయాదవ్ సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, పాషా, సల్మాన్, షేక్ ఖాదర్, చంద్రశేఖర్, యాదగిరి, సయ్యద్ సాజిద్ కుమారులు సయ్యద్ ముంతాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి..

● సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ



నవతెలంగాణ-బాలానగర్

కూకట్పల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ సమావేశం సీపీఐ పార్టీ కార్యాలయంలో శ్రీశ్రీ నగర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం కె.మనోచారి అధ్యక్షతన సమావేశంలో ముఖ్యఅతిథిగా సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి కృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి మండలంలో నివసిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అలాగే భవన నిర్మాణం కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల అడ్డాలలో రూ. 5 రూపాయల భోజన సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.దావీద్, గంగన్న, జి.రాములు, పెంటయ్య లక్ష్మయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ జూలాజికల్ పార్క్ క్యూరేటర్‌గా జే.వసంత



నవతెలంగాణ - ధూల్ పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్ క్యూరేటర్‌గావసంత బాధ్యతలు చేపట్టారు. భూపాలపల్లి జయశంకర్ నుండి బదిలీ కాగా ఇప్పటి వరకు జూపార్కు క్యూరేటర్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ క్యూరేటర్, డిప్యూటీ. డైరెక్టర్ (వెట్) డాక్టర్ హకిం, అసిస్టెంట్ క్యూరేటర్లు, అధికారులతో కలిసి జూ పరిశీలించారు. జంతువుల ఎన్‌క్లోజర్‌లలో నిర్వహించబడుతున్న పనితీరు, పరిశుభ్రతను చూసి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వన్యప్రాణుల సంరక్షణ, పెంపకం కోసం కృషి చేయాలని జూ సిబ్బందికి సూచించారు. దేశంలోనే మొదటి ఐఎస్ఓ సర్టిఫికేట్ పొందిన జూ నెహ్రూ జూలాజికల్ పార్క్ అన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని భాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్ తెలంగాణ జూ పార్క్స్ డైరెక్టర్ కార్యాలయంలో తెలంగాణ జూ పార్క్స్ డైరెక్టర్‌గా భాధ్యతలు స్వీకరించారు.



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం పాఠశాల , కళాశాల విద్యార్థిని విద్యార్థులకు లలిత సంగీత పోటీలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గాత్ర సంగీత వీణ విద్వాంసులు పద్మిని భావరాజు, రచయిత ప్రచురణ కర్త , ప్రముఖ సంగీత వాయిద్య కారులు ఓం ప్రకాష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం వారిని శాలువా జ్ఞాపకత ఘనంగా సన్మానించిన గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్, ముఖ్య గ్రంథా పాలకులు పీజీవి రాణి, గ్రంథపాలకులు సి అపర్ణ తదితరులు ఉన్నారు. నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మహేష్ కుమార్ గౌడ్‌కు ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ ప్రజలు జాతీయ సమైక్యత, మత సామరస్యం, శాంతి స్థాపనకై కృషి చేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాల్గొనాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసంలో ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని, ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు-2024ను ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ ఆయనను శాలువా, జ్ఞాపిక, పూలమాలలతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా రాజ్ నారాయణ్ ముదిరాజ్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా మహేష్ కుమార్ గౌడ్ జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా, పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా సేవలందించారని, సెప్టెంబర్-15న, 2024 తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికై, జనవరి 29, 2024లో శాసన మండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఒకే తాటిపైకి నడిపిస్తూ అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రం నుంచి ఈ అవార్డుకు మహేష్ కుమార్ గౌడ్ ఒకరినే ఎంపిక చేసి ప్రధానం చేశామని అన్నారు.ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు రావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జి.సీతారామరాజు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బి.వెంకటేష్ ముదిరాజ్, టీఐఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ అఖ్తర్ అలీ, నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల హేమంత్, సెట్విన్ మాజీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని నరసింహ గౌడ్ లు పాల్గొని, మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

'ఏఎన్‌ఎంల నోటిఫికేషన్‌లో మరో 3 వేల పోస్టులు పెంచాలి'



ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఏఎన్ఎంల నోటిఫికేషన్ లో 1,931 పోస్టులకు మరో 3 వేల పోస్టులు పెంచి వయస్సు మీరి పరీక్ష రాయడానికి అర్హత లేని వారికి 100 శాతం గ్రాస్ శాలరీతో పాటు పదవి విరమణ సమయంలో రూ.10 లక్షల లైఫ్ గ్రాంట్యూటీ చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు.సోమవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల యూనియన్ ప్రథమ మహా సభలో ఆయన మాట్లాడారు.రెండవ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కారించాలని, వారిని బేషరుతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.గత ఏడాది ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె చేస్తున్న సమయంలో ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. సమస్యలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే మూడు నెలల సమయం కావాలన్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత 17 ఏండ్లుగా అనేక ఇబ్బందులకు గురవుతూ పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంల పరీక్షలలో తొలి అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెంటనే రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని, లేని పక్షంలో 5 వేల పోస్టులను మంజూరు చేసి నియామకాలను చేపట్టాలని కోరారు.రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తోట రామాంజనేయులు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా జక్కుల పద్మ ప్రధాన కార్యదర్శిగా బోయిని శ్యామల, కోశాధికారిగా రాజేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన పేర్కొన్నారు.

నీటి సరఫరా సమస్యను పరిష్కరిస్తాం



గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవ తెలంగాణ - ముషీరాబాద్

సబర్మతినగర్ లో కలుషితనీటి సరఫరా సమస్యను పరిష్కరిస్తామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ సబర్మతినగర్ బస్తీలో గత నాలుగు నెలలుగా కలుషితనీరు సరఫరా అవుతుందని, రోగాలతో తీవ్ర అస్వస్థతకు గురవుతున్నామని బస్తీ వాసులు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్పొరేటర్ పావని, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి నాయకులతో కలిసి సోమవారం బస్తీలో పర్యటించారు. కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ పావని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత జలమండలి అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి,శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ పావని సూచించారు. ఆనంతరం త్వరలో బస్తీవాసులకు కలుషితనీటి సరఫరా సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ లైన్ ఇన్స్పెక్టర్ మల్లేష్, జగన్ వారి సిబ్బంది, బీజేపీ నాయకులు ఎం.ఉమేష్, కుమార్, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు, బస్తీ వాసులు యాదగిరి, లక్ష్మణ్, చందు, పి.యాదగిరి, శివ, రాము, పుష్ప, శారద, ఐలమ్మ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.



పాతబస్తీ ఉప్పుగూడ లో అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న స్థానిక ప్రతినిధులు-నవతెలంగాణ - ధూల్ పేట్

రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లను

కేంద్ర ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గం

- అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు



నవ తెలంగాణ - ముషీరాబాద్

దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల వృద్ధిలో కీలక పాత్ర పోషించిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గం అని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బిఎస్.రాంబాబు అన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంకు రిటైరీస్ ఆర్గనైసెషన్స్ పిలుపుమేరకు తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ వేలాదిమంది రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులతో సోమవారం మహా ధర్నా నిర్వహించింది. తమ సమస్యలు పరిష్కరి టంచాలని కోరుతూ ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులు నినాదాలు చేసారు. తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణ అధ్యక్షత వహించిన ఈ మహా ధర్నాను యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంకు రిటైరీస్ ఆర్గనైసెషన్స్ జాతీయ అధ్యక్షులు ఎస్ఎం.దేశ్ పాండే ఈ ధర్నాను ప్రారంభించగా బి.ఎస్.రాంబాబు ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ పదవి విరమణ తరువాత బ్యాంకు ఉద్యోగులకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించడం కోసం అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం అనేక పోరాటాలు చేసి పెన్షన్ సౌకర్యం, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సాధించిందని తెలిపారు. పెన్షన్ ముఖ్యమైన సామాజిక భద్రతా ప్రమాణాలలో ఒకటని, గత మూడు దశాబ్దాలుగా బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ నవీకరణ జరగకపోవడం దారుణమన్నారు. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ సుముఖంగా లేకపోవడం విచారకరమని రాంబాబు అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తక్షణమే స్పందించి బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ నవీకరణ చేయాలనీ అయన డిమాండ్ చేసారు. తమ సమస్యల పరిష్కరానికి రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులు చేసే పోరాటాలకు ఏఐబిఈఏ పూర్తి సంఘీభావంగా తెలుపుతుందని, వారి డిమాండ్లు పరిష్కారమైయేవరకు వారు నిర్వహించే ఉద్యమాలలో పాల్గొంటామని బిఎస్.రాంబాబు చెప్పారు. ఎస్ఎం.దేశ్ పాండే మాట్లాడుతూ... గత ముప్పైయేళ్లుగా పెన్షన్ నవీకరణ జరగకపోవడంతో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ సమస్యల పరిష్కరానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానులలో మహా ధర్నాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ద్రవ్యోల్బణం రేటు, అధిక ధరలు, జీవన ప్రమాణాలలో మార్పు మొదలైనవాటిని పరిగణనలోకి తీసుకుని పెన్షన్ పథకానికి సవరణలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం, ఐబిఏ పై ఉందని ఆయన చెప్పారు. పెన్షన్ నవీకరణ తోపాటు ప్రత్యేక అలవెన్సులు, కమ్యుటేషన్ వ్యవధిని 15 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు తగ్గించడం, ప్రైవేట్ రంగ బ్యాంకుల ద్వారా పదవీ విరమణ పొందిన వారికి పెన్షన్, ఎక్స్ గ్రేషియా చెల్లింపు, జీఎస్టీని తొలగించి రిటైర్డ్ ఉద్యోగుల గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో మెరుగుపరచడం వంటి ప్రధాన డిమాండ్లను యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంకు రిటైరీస్ ఆర్గనైసెషన్స్ ప్రతినిధులతో ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ నేరుగా చేర్చించి పరిష్కరించాలని దేశ్ పాండే డిమాండ్ చేసారు. ఈ ధర్నాలో తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ చైర్మన్ ఏ. రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు ఏంఎస్. రావు, ఆర్.లక్ష్మణ్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్ఎస్.రెడ్డి, ఏఐబిఆర్ఎఫ్ కార్యదర్శులు వారణాసి, వి. కృష్ణమూర్తి, టిబిఆర్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బివి.నారాయణ రావు, నేతలు జె.జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

కృషి ఉన్నప్పుడే క్రీడల్లో రాణిస్తారు

- నైపుణ్యాలను పెంపొందించుకొనేందుకు ప్రతిరోజు సాధన చేయాలి
- గెలుపైనా ఓటమైనా క్రీడా స్ఫూర్తిగా తీసుకోవాలి
- రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు చాంపియన్షిప్ తేవాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవితంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, క్రీడలు స్నేహభావం పెంపొందించడంతోపాటు, శారీరక పటుత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రీ మెట్రిక్ మరియు పోస్టుమెట్రిక్ గృహాల విద్యార్థులకు డివిజన్ వారిగా జిల్లా స్థాయిలో నవంబర్ 8 నుండి 16 వరకు నిర్వహించిన కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్, రన్నింగ్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో సోమవారం బహుమతులు ప్రదానం ఉత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు మెమొంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆట పోటీల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడలకు జీవితంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని, క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడా పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని అన్నారు. ఓడినవారు మళ్లీ గెలిచేందుకు ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రతిరోజు సాధన చేసి తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. క్రీడల్లో గెలుస్తామని విశ్వాసం, ధీమా తో పాటు కృషి కూడా ఉండాలన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించి హైదరాబాద్ జిల్లాకు చాంపియన్షిప్ తేవాలని ఆకాంక్షించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు కలెక్టర్ మెడల్స్, మెమెంటోలను ప్రధానం చేశారు. అలాగే వసతి గృహ అధికారులు, పి ఈ టి లకు మేమంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి ఆశన్న, యువజన క్రీడా అధికారి సుధాకర్, డిపిఆర్ఓ అబ్దుల్ కలీం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అనంతం, జిల్లా సహాయ అభివృద్ధి అధికారులు టి నరసింహులు, కే.సంజీవులు, డి కృష్ణమాచారి, వసతి గృహ అధికారులు జ్యోతి, రజని, కిరణ్, సుశాంత్, పిఈటి లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ - చర్లపల్లి,కాప్రా

ప్రజలు నిత్యం వచ్చి వెళ్తున్న ప్రభుత్వ కార్యాలయాల భవన సముదాయానికి, పార్కింగ్ సౌకర్యం లేక చాలా ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని తెలియజేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పార్టీషన్లు తొలగించడంతోపాటు పార్కింగ్ సమస్యకు పరిష్కారం చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమాచార హక్కు సాధన సమితి కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు. సోమవారం కుషాయిగూడ ఇండస్ట్రియల్ పరిధిలోకి వచ్చే సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉన్న మూడు అంతస్తుల భవనంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంతో పాటు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్, కంప్యూటర్ శిక్షణ సంస్థ, పది శాశ్వత షట్టర్లలో వ్యాపార లావాదేవీలు నడుస్తున్నాయి. దీంతో నిత్యం వేలాది మంది వివిధ పనుల నిమిత్తం భవనంలో ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి, బ్యాంకుకు, కంప్యూటర్ శిక్షణ సంస్థకు, డాక్యుమెంట్ రైటర్ల వద్దకు వచ్చి వెళుతుంటారు. మరి నిత్యం వివిధ పనులపై వచ్చి వెళ్లే ప్రజలకు పార్కింగ్ సౌకర్యం లేదు. రూల్స్ కి విరుద్ధంగా భవనం ముందు ఇటీవల నిర్మించిన పార్టిషన్ల వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ భవనంలో పర్మినెంట్ స్ట్రక్చర్స్ గా పది షట్టర్లు పాటు మరికొన్ని తాత్కాలిక పార్టిషన్లు ఏర్పాటు చేయడంతో ప్రజలకు వెంటిలేషన్ కూడా అందని పరిస్థితి ఉన్నది. ఈ విషయమై గత ఏప్రిల్, మే నెలలో వివిధ దినపత్రికలలో సమస్యకు పరిష్కారం చూపాలని కథనాలు వచ్చిన విషయం విదితమే. ఇట్టి విషయాన్ని పలుమార్లు జిల అధికారుల దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం జరగకపోవడం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తో సోమవారం కుషాయిగూడ జిల కమిషనర్ ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశామన్నారు. ముఖ్యంగా ప్రజలు నిత్యం వచ్చి వెళ్తున్న ఇట్టి భవన సముదాయానికి, పార్కింగ్ సౌకర్యం లేక చాలా ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని తెలియజేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పార్టీషన్లు తొలగించడంతోపాటు పార్కింగ్ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

కోటి దీపోత్సవంలో శ్రీ కాశీ విశ్వనాధుని కళ్యాణం ఉత్సవం





నవతెలంగాణ - ముషీరాబాద్

కోటి దీపోత్సవ మహోత్సవంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని శ్రీ కాశీ విశ్వనాధుని కళ్యాణం ఘనంగా నిర్వహించారు వేద పండితులు అనంతరం స్వామి అమ్మవార్లకు నంది వాహన సేవ నిర్వహించారు.వేదిక పైన చిన్న సిద్ధ రామ పండితారాధ్య స్వామీజీ, శ్రీ పరిపూర్ణానంద గిరి స్వామీజీ అనుగ్రహ భాషణం నిర్వహించారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తన ప్రవచనామృతంతో భక్తుల్లో భక్తి భావాన్ని వెలివేతించారు. వేదిక పైన కాశీ జ్యోతిర్లింగ మహా పూజ భక్తులచే శివ లింగాలకు కోటి పుష్పార్చన పూజ చేశారు. ఈ కోటి దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో పాటు మంత్రి కిషన్ రెడ్డి, హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్తీక మాసం పవిత్ర దినాన్ని భక్తితో జరుపుకోవాలని కోరారు.



చైతన్యపురిలోని భువనగిరి కాలనీ మూసి కాలువ మధ్యలోని శివాలయం ఇది వంద సంవత్సరాల పైన ఆలయంలో కాలనీవాసులు చెబుతున్నారు ఈ శివలింగం పుట్టు శివలింగం అంటారు ఇది చాలా మహిమగల శివలింగం ఈ శివలింగం మూసి నది మధ్యన ఉండడం కొంచెం బాధాకరం వందల వరదల సమయంలో ఇక్కడికి పోవడం చాలా కష్టంగా ఉంటుంది అయితే మామూలు రోజుల్లో కూడా ఈ శివలింగం దగ్గరికి బస్సులు వెళ్లలేని పరిస్థితి పోవడానికి దారిగా సరిగా ఉండదు దీనిని అధికారులు గానీ రాజకీయ నాయకులు గను ఈ శివాలయాన్ని కేవలం కార్తీక పౌర్ణానికి మహాశివరాత్రికి తూతూ మంత్రంగా రోడ్లు నిర్మించి అలంకరణ చేసి ఆ కాసేపటికి ముక్కుమూడిగా చేసి వదిలేస్తారు దీనిని కాలనీవాసులు మరమ్మతులు చేయించాలని ప్రత్యేకంగా గుర్తించాలని పేర్కొంటున్నారు.
- నవతెలంగాణ చైతన్యపురి

గోషామాల్ నియోజకవర్గం టీడీపీ అడాక్ కమిటీ సభ్యులుగా డాక్టర్ ఏఎస్ రావు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కోసం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి నలుగురు సభ్యులతో కూడిన అడాక్‌కమిటీ నియమించారు. టిడిపి జాతీ య ప్రధాన కార్యదర్శి, జాతీయ పాలిట్యూరో సభ్యులు బక్కని నర్సిములు సోమవారం విడుదల చేసిన ప్రకనటలో గోషామహల్ నియోజక వర్గం అడాక్ కమిటీ సభ్యులుగా డాక్టర్ ఏఎస్ రావును నియమించినట్లు తెలిపారు. సభ్యుల నమోదును బట్టి కమిటీలో మార్పులు, చేర్పులు చేయడం జరుగు తుందని ఆయన ప్రకనటలో పేర్కొన్నారు. నూతనంగా అటాక్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావు మాట్లాడుతూ... తన పై నమ్మకంతో టిడిపి జాతీయ నాయకత్వం గోషామహల్ నియోజకవర్గం అడ్క్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను గోషామహల్ నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలందరి సహకారంతో సమర్ధవంతం గా నిర్వహిస్తానన్నారు. తనపై విశ్వాసంతో అడహక్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు ఆయన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సిములుకు కృతజ్ఞతలు తెలిపారు.



అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో బొడ్రాయి (నాభి శిల) పునర్ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా ప్రారంభమైంది. పునర్ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు మొదటి రోజు గోపూజ,గణపతి పూజ, దీక్ష ధారణ, యాగశాల, సర్వతోభద్ర మంటపం తదితర పూజలను నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమంలో మాజీ ఎంపీ వి. హనుమంతరావు,ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, పద్మా వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు కే దుర్గా ప్రసాద్ రెడ్డి, శంకర్ గౌడ్, పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, పంజాల గిరిధర్ గౌడ్, రంగంపల్లి రాజు, చెంగలి సుధాకర్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. -నవతెలంగాణ-అంబర్‌పేట



కొత్తపేటలోని పలు ఆలయాలలో అయ్యప్ప స్వాముల భక్తులు సందడి చేశారు. కార్తీకమాసం సోమవారం కావడంతో మాలధారణ వేసుకుని కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇది అయ్యప్ప స్వాములు మాలాధారణ సమయంగా చెప్పుకోవచ్చు.
నవతెలంగాణ-కొత్తపేట

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించండి

- ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు ఆటో డ్రైవర్ల సంఘాల జేఏసీ విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని రవాణాశాఖ కమిషనర్ సురేంద్ర మోహన్‌ను సోమవారం ఆటో యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు బి. వెంకటేశం, ఎస్.ఆశోక్(ఏఐటీయూసీ), పి.శ్రీకాంత్(సీఐటీయూ) ఏ.సత్తిరెడ్డి(టీఏడీఎస్), ఎంఏ సలీం(యూటీఏడీడబ్ల్యూఏ), వి.ప్రవీణ్(టీయూసీఐ), మీర్జా రఫత్ బేగ్(ఏడబ్ల్యూఏ), వి.మారయ్య(బీఆర్‌టీయూ) కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వలన నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనీ, వారికి ఏడాది రూ.15వేలు ఇవ్వాలని కోరారు. ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు ఇతర డిమాండ్లను నెరవేర్చాలని జాక్ నేతలు కోరగా.. అందుకు కమిషనర్ స్పందిస్తూ.. ఆటో డ్రైవర్ల సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీఇచ్చినట్టు వారు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | నవంబర్ 19, 2024 | www.navatelangana.com

నిజాయితీ సేవా భావం వ్యక్తిని ఉన్నత స్థాయిలో నిలుపుతాయి

- పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్



నవతెలంగాణ-కల్చరల్

నిజాయితీ సేవా భావం వ్యక్తిని ఉన్నత స్థాయి లో నిలుపుతాయని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. బండారు సుబ్బా రావు వ్యాపార రంగం లో నిజాయితీగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో నిరంతరం ఆపన్నులకు సహాయం అందిస్తున్నారని అయన సమాజం లో ఉన్నత వ్యక్తిత్వం కల వారీగా నిలిపి వుంచుతాయని అభినందించారు. సీల్ వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు 69వ జన్మ దిన సందర్భంలో అయన కార్యాలయం లో అభినందన సమావేశం శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో జరిగింది. సంస్థ కార్యదర్శి ఆమని మాట్లాడుతూ ఎందరో కళాకారులను ప్రోత్సహిస్తూ తమ సంస్థకు వెన్ను దన్నుగా నిలిచిన సుబ్బారావు కళా హృదయుడు సేవా తత్పరత కల వారని కొనియడారు. పలువురు గాయనీ గాయకులు శిరీష అరుణ తదితర కళా కారులు సుబ్బారావు కొవిడ్ సమయంలో అవసరమైన కళా కారులకు జర్నలిస్ట్లలకు నిత్యావసర వస్తువులు అందజేయటం వికలాంగులకు కృత్రిమ అవయవాలకు సహకారం అందించటం వంటి సామాజిక బాధ్యతగా ఏండ్లుగా చేస్తున్నారని అభినందించారు. ఈ సందర్భం గా బండారు సుబ్బారావు దంపతులను సత్కరించి ఆదర్శ దంపతులు పురస్కారం సంస్థ పక్షాన అందజేశారు

పెరుగుతున్న ఈవీ వాహనాల కొనుగోళ్లు



- ఆకర్షిస్తున్న ప్రభుత్వ నూతన పాలసీ
- తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా 131 వాహనాల కొనుగోళ్లు
- నిబంధనల ప్రకారం పన్ను రద్దు చేసి.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి : జేటీసీ రమేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీని ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం నుంచి ఈ పాలసీ అమల్లోకి వచ్చింది. ఈవీ వాహనాలకు 2026 డిసెంబర్ 31 వరకు రిజిస్ట్రేషన్, రోడ్డు టాక్స్ చార్జీలను రద్దుచేస్తున్నట్టు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు జీవో నెంబర్ 41 విడుదల చేశారు. అందులో భాగంగా తొలిరోజు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 131 వాహనాల కొనుగోళ్లు జరగ్గా.. వాటిలో 121 ద్విచక్ర వాహనాలు, 6 కార్లు, ఒక గూడ్స్ క్యారేజ్ వాహనంతో పాటు మూడు ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలు ఉన్నాయని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి. రమేష్ ప్రకటించారు. వీటిని నిబంధనల ప్రకారం పన్నులు రద్దు చేసి.. రిజిస్ట్రేషన్లు పూర్తిచేసినట్టు చెప్పారు. ఇక ప్రభుత్వ నూతన ఈవీ పాలసీ ఆకర్షణీయంగా ఉండటంతో ఈ వాహనాల కొనుగోళ్లు భారీగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఇదిలావుంటే ప్రభుత్వ నూతన ఈవీ పాలసీ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఊబర్, ఓలా సహా ఇతర ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థల ప్రతినిధులతో చార్జింగ్ స్టేషన్ల ఏర్పాట్లపై రవాణాశాఖ ఉన్నతాధికారులు చర్చలు జరుపుతున్నారు. త్వరలో ఈ చర్చలు కొలిక్కివచ్చి రాష్ట్రంలో పెద్దఎత్తున చార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. తద్వారా ప్రజల్లోనూ ఎలక్ట్రిక్ వాహనాల పట్ల విశ్వాసం పెరగనుంది.



జేటీసీ సి. రమేష్

రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనెల 21న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన కార్యక్రమ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఎన్టీఆర్ స్టేడియంలో పోలీస్, ఆర్అండ్‌బీ, అగ్నిమాపక, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, జీహెచ్ఎంసీతో నిర్వహించిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవం వేడుకల్లో భారత రాష్ట్రపతి ఈనెల 21న పాల్గొంటున్నందున వారి పర్యటన సందర్భంగా శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై డీసీపీ సెంట్రల్ జోన్ ఆకాంక్ష్ యాదవ్, నిర్వాహకులతో కలసి సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఎక్కడ పొరపాట్లు జరగకుండా అప్పగించిన పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి అందుబాటులో ఉంచాలనీ, ప్రోటోకాల్ తప్పక పాటించాలని సూచించారు. దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొనే రోజున నిర్వాహకులు, శాఖల వారీగా పాల్గొనే సిబ్బంది వివరాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ పాత్ర కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫైర్ టెండర్స్ ఎక్కువమంది సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్, సౌండ్ ప్రూఫ్ జనరేటర్స్, ఆర్అండ్‌బీ శాఖ స్టేజ్ సర్టిఫికెట్, బ్యారిగేటింగ్, వ్యూ కట్టర్ ఏర్పాటు చేయాలన్నారు. జూ పార్క్ నుంచి బగ్గీలు సిద్ధంగా ఉంచాలనీ, జీహెచ్ఎంసీ ద్వారా తాగునీరు, పారిశుధ్య పనులు నిరంతరం జరగాలన్నారు. పారిశుధ్య పనులకు ఎక్కువ సిబ్బందిని నియమించాలన్నారు. అయిదు మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్ట్రీట్ లైటింగ్, లూస్ వైర్లు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అయిదు మెడికల్ స్టాల్స్‌తో పాటు అంబులెన్స్, దగ్గరలో ఉన్న ఆస్పత్రులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా స్టేజ్ ఏర్పాటుపై ఆర్అండ్‌బీ శాఖ ధ్రువీకరణ చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఎన్టీఆర్ గ్రౌండ్‌లో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకటాచారి, ఆర్డీవో రామకృష్ణ, జిల్లా అధికారులు, పోలీస్, జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రూప్-3 పరీక్షల నేపథ్యంలో సోమవారం బోడుప్పల్‌లోని సిద్ధార్థ పబ్లిక్ స్కూలు, ఉప్పల్ డిపోలోని ఒమేగా మహిళా డిగ్రీ కాలేజీలో పరీక్ష నిర్వహణను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరగాలనీ, పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయనీ, జిరాక్స్ షాపులు మూసి ఉన్నాయా..? అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.



శాఖాధిపతులను కలిసిన టీయూటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం సోమవారం రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఏడీ లింగయ్య, ఏఎస్‌పీడీ రాధారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ కేఎస్ఆర్‌సీ మూర్తి, హైదరాబాద్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు



పాఠశాల విద్య విజయ లక్ష్మీ హైదరాబాద్‌ను కలిశారు. ఈ సందర్భంగా వివిధ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయా అధికారులను కోరారు. అధికారులను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధార గణేష్, ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ రూహి, హైదరాబాద్ జిల్లా నాయకులు వై.స్నేహ, చిత్తలూరి వెంకటేశ్వరరావు, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకులు రాగుల వెంకటేశ్వర్లు, తదితరలు ఉన్నారు.

విద్యార్థుల్లో చదవాలన్న ఆకాంక్ష కల్పించాలి



- మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

విద్యార్థులు పెద్ద లక్ష్యాలను పుస్తకాల్లో రాసుకుని రోజూ మననం చేస్తూ ఆదిశగా కష్టపడితే గమ్యం చేరుకోవచ్చని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేటు, గ్లాస్, స్పూన్ సహా ఇతర స్టీల్ వస్తువులను దళిత సంక్షేమ సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. బాలాపూర్ మండలంలో టీచర్ల కొరత తీర్చేందుకు 30 మంది విద్యా వాలంటీర్లను తన కెఎల్ఆర్ ట్రస్టు ద్వారా ఇస్తానని హామీ ఇచ్చారు. ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో లీడ్ ఇండియాను సంస్థను స్థాపించి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువు పట్ల ఆసక్తి, ఆకాంక్ష పెరిగేలా చేశామన్నారు. మంచి విద్యతో ప్రపంచాన్ని జయించే శక్తి, పేదరికం పోగొట్టే శక్తి వస్తుందని పిల్లల్లో ప్రేరణ నింపారు. త్వరలో లీడ్ ఇండియా ద్వారా సర్కారు బడుల్లోనూ స్కిల్ ట్రెనింగ్ ఇస్తామని భరోసా ఇచ్చారు. దక్షిణ మధ్య రైల్వే మాజీ ఉన్నతాధికారి అప్పికట్ల ప్రశాంత్ భూషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రశాంత్ భూషణ్, గ్రెస్ ఫౌండేషన్ ప్రకాష్, బిందు సొసైటి పల్లె వీరాస్వామి, స్థానిక కార్పొరేటర్లు గజ్జల రామచందర్, బైగల్ల బాలమణి, భిక్షపతి చారి, ఓం ప్రకాశ్, శ్రీశైలం, భాస్కర్ రెడ్డి, బాల్ రెడ్డి, ఎంఈఓ కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



పీసీబీతో కలిసి పనిచేయనున్న హైడ్రా



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని చెరువులను పరిరక్షించడమే కాదు.. చెరువులు కాలుష్యం అవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్న హైడ్రా చెరువులను భౌగోళికంగా కాపడడమే కాకుండా పర్యావరణ హితంగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో కలసి పని చేయాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో పీసీబీ మెంబర్ సెక్రటరీ శ్రీ జి. రవి, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సమావేశమయ్యారు. పీసీబీలో జరిగిన సమావేశంలో ఇరు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చెరువుల పరిరక్షణ ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడడం, వరదనీటి కాలువలు, ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాలు పరిరక్షణయిలా హైడ్రా లక్ష్యాలనుహైడ్రా కమిషనర్ వివరించగా పీసీబీ పని తీరును మెంబర్ సెక్రటరీ జి. రవి వివరించారు. చెరువుల్లోకి, మురుగు, వరద నీటి కాలువలోకి పారిశ్రామిక ,వ్యర్థాలు, కాలుష్యం రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు అధికారులు చర్చించారు. కాలువల్లో పారిశ్రామిక వ్యర్థాలు డంప్ చేయకుండా ఇరు విభాగాల అధికారులతో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.చెరువులలో, కాలువల్లో పారిశ్రామిక వ్యర్థాలు కలుస్తున్నాయా అనే విషయం పై మీటర్లు పెట్టి ఆ కెమికల్ ఏ కంపెనీది అనే విషయాన్ని తెలుసుకునే వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అలాగే పారిశ్రామిక వర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి పీసీబీ నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటించేలా అవగాహన కల్పించాలని తీర్మానించారు. ఆ తర్వాత కూడా వారు వ్యర్థాలను కాలువల్లో కలిపితే ఆయా కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలనుకుంటున్నారు.

స్థానిక నివాసితులు, పర్యావరణ వేత్తలు, విద్యార్థులతో చెరువుల పరిరక్షణ కమిటీలు నియమించి, వారి భాగస్వామ్యంతో కాలుష్యానికి చెక్ పెట్టాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే నమోదైన కేసులు, ఫిర్యాదుల ఆధారంగా లోతుగా విచారించి నిందితులను కట్టడి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పర్యావరణాన్ని కాపాడి.. భవిష్యత్ తరాలకు మెరుగైన జీవనాన్ని అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం మేరకు ఇరు విభాగాలు సమన్వయంతో కలసి పని చేయాలని నిర్ణయం తీసుకున్నారు.



శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరం..

- నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మడి కొండ విట్టల్ రెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

శారీరకంగా దృఢత్వంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ముఖ్యమని నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మడికొండ విట్టల్ రెడ్డి అన్నారు. సోమవారం మీర్ పేట్ లోని నాగార్జున మాంటిసోరి ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో వార్షిక క్రీడోత్స వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ప్రో కబడ్డీ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఫైనల్స్‌లో విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నాగార్జున పాఠశాల జట్టు క్రీడాకారులను అభినందించారు. తమ పాఠశాలల్లో విశాలమైన ఆటస్థలాలు ఏర్పాటు చేసి అన్ని రకాల క్రీడల కోసం ప్రత్యేక కోచ్ లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జాతీయస్థాయి ప్రో కబడ్డీ పోటీలకు ఎంపికైన తమ పాఠశాల జట్టు మరింత ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల వార్షిక క్రీడోత్సవాల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ ఇతర క్రీడాంశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్ పర్సన్ రజనీ విఠల్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ డి. మహేష్, ఇన్చార్జులు దుర్గ, సంధ్య ప్రశాంతి, రాధిక, పీఈటీ లు అశ్విని, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలపిట్ట ఎస్టీపీపై ఈడీ సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఎస్టీపీల ప్రాజెక్టు, ప్యాకేజీ-3 లో భాగంగా నిర్మిస్తున్న పాలపిట్ట ఎస్టీపీ (7 ఎమ్మెల్డీల సామర్థ్యం) పై ఈడీ మయాంక్ మిట్టల్ సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎస్టీపీ సివిల్ పనులను సకాలంలో పూర్తి చేయాలని వారికి ఈడీ సూచించారు. పనులు వేగవంతంగా జరిగేందుకు అవసరమైతే కార్మికుల సంఖ్యను రెట్టింపు చేయాలన్నారు.. పనులు జరిగేటప్పుడు రక్షణ చర్యలు పాటించాలని ఆదేశిం చారు. సుందరీకరణ కోసం గార్డెనింగ్, ల్యాండ్ స్కేప్ పనులు చేపట్టాలన్నారు. ఈ నెల 25 లోపు ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఎస్టీపీ సీజీఎం పద్మజ, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

'తెలుగు భాషా ప్రేమికుడు సీపీ బ్రౌన్'



నవతెలంగాణ-కల్చరల్

మాతృ భాష ఆంగ్లం అయినప్పటికీ బ్రిటిష్ అధికారిగా తెలుగు నేల పై విధులు నిర్వహిస్తున్న సందర్భం లో సి పి బ్రౌన్ తెలుగు భాష పై ఆసక్తి తో భాషాభివృదికి విశేష కృషి చేశారని ప్రముఖ జర్నలిస్టు జయ సూర్య అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై గాన సభ నిర్వహిస్తున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా సీపీబ్రౌన్ యాదిలో సంస్మరణ సమావేశం నిర్వహించారు. జయ సూర్య మాట్లాడుతూ బ్రౌన్ వేమన శతక పద్యాలు సమగ్రంగా సేకరించి పరిస్కృతం చేసే నిమిత్తం ఎందరో పండితులను సంప్రదించారని గుర్తు చేశారు. తెలుగు భాషా పద కోసం కోసం తన ఆదాయం లో కొంత భాగం వెచ్చించి భాషా వేత్తల సలహాలు తీసుకుని బ్రౌన్ నిఘంటువు వెలువరించిన మహా నీయుడు అని వివ రించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన సభలో గుదిబండి వెంకట రెడ్డి సాహితీ వేత్త షహనాజ్ బేగం,కాంగ్రెస్ నాయకులు శ్రీ మణి గాన సభ సంయుక్త కార్యదర్శి చక్ర పాణి పాల్గొన్నారు

జూబ్లీహిల్స్‌లో అగ్నిప్రమాదం



- తప్పిన ప్రాణపాయం

నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ గురుబ్రహ్మనగర్‌లో సోమవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో విద్యుద్ఘాతం చోటుచేసుకుని ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సుమారు మూడు నుంచి నాలుగు ఇండ్లు పూర్తిగా, మరో రెండు ఇండ్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కూతవేటు దూరంలో ఉన్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. ఈ విషయం తెలిసిన స్థానిక కార్పొరేటర్ వెల్దండా వెంకటేష్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులను, అగ్నిమాపక సిబ్బందిని స్థానికులు అభినందించారు.

స్థానికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : కార్పొరేటర్

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 30 ఏండ్ల నుంచి వీరు ఇక్కడే నివసిస్తున్నారని తెలిపారు. ఇంకా ఎన్నేండ్లు గడిస్తే, ఎంత మంది ఎమ్మెల్యేలు మారితే వీరికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇప్పటికైనా ఈ ప్రజల గోడు విని,వీళ్లకి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇంకా ఎన్నేండ్లు ఈ ప్రజలు ఇండ్లు లేక,కరెంటు లేక ఇబ్బంది పడాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు కట్టించాలని కోరారు. అదేవిధంగా గత 2 సంవత్సరాల క్రితం ఫిలింనగర్‌లో దుర్గ భవన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో లక్ష్మి, హనుమంతులకు సంబంధించిన 4 కుటుంబాలకు ఇప్పటికీ నష్ట పరిహారం అందలేదనీ, ఇకనైనా వారికి కూడా న్యాయం జరిగేలా చూడాలని కార్పొరేటర్ కోరారు.

వి.వి.భా జాతీయ సదస్సుకు బీఎస్ఎమ్ తెలంగాణ బృందం



నవతెలంగాణ-ఓయూ

భారతీయ శిక్షణ మండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజన్ ఫర్ వికసిత్ జాతీయ సదస్సు ఎస్‌జీటీ విశ్వవిద్యాలయం, గురుగ్రాం,హర్యాన యందు నవంబర్ 15 నుండి 17 వరకు ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. విజన్ ఫర్ వికసిత్ భారత్ - 2047ను ప్రధాన అంశంగా నిర్వహించిన ఈ సదస్సులో దాదాపు 1200 ల పరిశోధన పత్రాలు సమర్పించారు. ఈ సదస్సుకు ముందు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ పరిశోధన పత్రాల పోటీలు నిర్వహించారు. అన్ని రాష్ట్రాల నుండి దాదాపు ఒక లక్షా అరవై వేల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. తెలంగాణలో రెండువేల మంది విద్యార్థులు నమోదు చేసుకోగా జాతీయస్థాయి పోటీకి ఎంపికైన పద్నాలుగు మంది పరిశోధకులు జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం, మెమెంటోలు అందుకున్నారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మోహన్ భగవత్ ఆర్ఎస్ఎస్ సర్ సంగచాలక్ ప్రసంగిస్తూ వికసిత్ భారత్ - 2047 లక్ష్యాన్ని చేరుకోవడం కోసం భారతీయ జ్ఞాన పరంపరతో కూడిన శాస్త్రీయ పరిశోధనలు అవసరమని ఉద్ఘాటించారు. ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా డాక్టర్.సోమ్‌నాథ్ ఇస్రో చైర్మెన్,డాక్టర్ కైలాష్ సత్యార్థి నోబెల్ పురస్కార గ్రహీత ప్రసంగించారు. సదస్సులో భాగంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ భారతీయ సనాతన,సాంస్కృతిక,శాస్త్రీయ పరిశోధన నమూనాలను పరిశోధకులు ఆసక్తిగా తిలకించారు. సదస్సులో భాగంగా గౌరవ అతిథులుగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,స్వామి రాందేవ్ బాబా, భారత నావికా దళ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి ప్రసంగించారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య వక్తగా భారతీయ శిక్షణ మండల్ అఖిల భారతీయ సంఘటన మంత్రి శంకరాణందమాట్లాడుతూ ఈ జాతీయ సదస్సు వికసిత్ భారత్‌కు ప్రారంభమన్నారు. సదస్సుకు దేశవ్యాప్తంగా ఉన్న పరిశోధనా సంస్థల డైరెక్టర్లు, చైర్మెన్లు వారితోపాటు దాదాపు 400 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. మూడు రోజుల సదస్సులో భాగంగా సాయంకాలం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా విశేషంగా ఆకట్టు కున్నాయి. తెలంగాణ రాష్ట్రం నుంచి బీఎస్ఎం అఖిల భారతీయ అధికారులు ప్రొ. వాయునందన్, ప్రొ.జై సింగ్, బీఎస్ఎం తెలంగాణ అధ్యక్షులు ప్రొ. శివరాజ్, కార్యదర్శి డా.ఉమా, ప్రాంత సంఘటణ మంత్రి దేవరాజ్ నైక్, యువ ఆయాం ప్రముఖ్ డాక్టర్.పూర్ణచందర్, అనుసంధాన్ ప్రముఖ్ డాక్టర్. సతీష్ రాయికింది, శాలేయ ప్రముఖ్ మనీష్ ఆనంద్ ప్రాతినిధ్యం వహించారు.

నిజాయితీ చాటుకున్న సతీష్ యాదవ్

- రోడ్డుపై దొరికిన రూ.2 లక్షలు పోలీసులకు అందజేత



నవతెలంగాణ-ఓయూ

లాలాపేటకు చెందిన సతీష్ అనే వ్యక్తి సోమవారం ఉదయం లాలపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయం రోడ్డు మీదుగా నడుచుకుంటూ వెళుతుండగా రెండు లక్షల రూపాయలు కనబడ్డాయి. వెంటనే స్థానిక కాంగ్రెస్ నాయకుడు కిషోర్ యాదవ్ కు సమాచారం అందజేసి ఆయన సహాయంతో లాలాగూడ పోలీసులను సంప్రదించాడు. అనంతరం సదరు రూ. 2 లక్షల రూపాయలు పోలీసులకు సతీష్ అప్పగించి తన నిజాయితీ చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కలమల రఘు బాబు, పోలీసులు.. సతీష్, కిషోర్ యాదవ్‌లను అభినందించారు.



సోమాజిగూడ డివిజన్ పరిధిలోనీ ఎల్లారెడ్డిగూడ, అంబేద్కర్ నగర్ ప్రాంతాలలో బహుజన్ సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమనికి విశేష స్పందన లభించిందని ఆ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు ఏదలా వెంకటేశ్వర్ రావ్,ఉపాధ్యక్షులు చెంది రాజు ముదిరాజ్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

సువర్ణ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ ఎండీ, డైరెక్టర్‌లపై ఫిర్యాదు

- సీసీఎస్‌లో ఫిర్యాదు చేసిన రిటైర్డ్ ఉద్యోగులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సువర్ణ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ ఎండీ శ్రీధర్ బొలినేని , డైరెక్టర్ దీప్తి బొలినేనిలపై హైదరాబాద్ సీసీఎస్ లో రిటైర్డ్ ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ఇన్వెస్ట్మెంట్ పేరిట మోసం చేశారని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. వెంచర్ లపై ఇన్వెస్ట్మెంట్ పేరుతో మోసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. బై బ్యాక్ ఇన్వెస్ట్మెంట్ పేరిట ఒకొక్కరి నుండి 30 లక్షల నుండి కోటి రూపాయల వసూలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిన్నర తరువాత ఇన్వెస్ట్మెంట్ పై 24 శాతం ఎక్కువ చెల్లిస్తామని సంస్థ ఎండీ శ్రీధర్ తెలిపారని అంటున్నారు. స్కీం కాలపరిమితి దాటినా తమ డబ్బులు చెల్లించకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్లు గడుస్తున్నా చెల్లని చెక్కులు ఇచ్చి తప్పించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు. ప్రముఖ హీరోలతో సంస్థ పేరును ప్రమోట్ చేయడం వల్ల నమ్మి మోసపోయామంటున్న బాధితులు తెలిపారు. సువర్ణ భూమి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ ఎండీ శ్రీధర్ , దీప్తి లపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని సీసీఎస్ పోలీసులను బాధితులు కోరుతున్నారు.

ఆరోగ్య ఇండియాకు సిరిధాన్యాలు అవసరం



- పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ
- ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ హెల్త్ టాక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్య ఇండియాకు సిరిధాన్యాలు అవసరమని మిల్లెట్స్ మ్యాన్ ఆఫ్ ఇండియా, పద్మశ్రీ అవార్డు గ్రహీత, సిరిధాన్యాల ప్రయోజనాన్ని భారత ప్రజలకే కాదు, ప్రపంచ ప్రజలకు పరిచయం చేసిన డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. దేశీయ ఆహార పద్ధతుల వలన కలిగే ప్రయోజనాలను హెల్త్ టాక్ పేరుతో 'ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా' సిబ్బందికి సోమవారం ఆయన వివరించారు. ఎస్కి, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సంయుక్తంగా సోమవారం నవంబర్ 18న కాలేజ్ ప్రాంగణంలోని కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ ఖాదర్ వలీ ముఖ్య అతిథిగా మాట్లాడారు.

బ్రిటిష్ కాలం నుండి ఈనాటి వరకు మనం ఇంకా పాత ఆహారపు అలవాట్లలోనే ఉన్నామని, ఇండో హరప్పా కాలంలో నాటి ప్రజలు చక్కటి ఆరోగ్య పద్ధతులు పాటించడం వలన వారు బలంగా ఆరోగ్యంగా ఎలాంటి వ్యాధులు లేకుండా బతికారన్నారు. మనిషికి నిత్యం కావలిసిన ఆహార పదార్థాలను సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉత్పత్తి చేసుకోవచ్చని, ఇందువలన మనిషి ఆరోగ్యాంగా ఉంటాడన్నారు. కొర్రలు, అందు కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు అనే అయిదు సిరిధాన్యాలు మనిషి జీవన విధానంలో బాగా పనికి వస్తాయని, అంతరించి పోతున్న ఐదు రకాల సిరిధాన్యాల పునరుద్ధరణ ఆరోగ్య ఇండియాకు అవసరం అన్నారు. కొర్ర బియ్యంతో గంజి తాగడమే కాదు, ఉప్మా, గారెలు, దోశలతో పాటుగా పరమాన్నం కూడా చేసుకుని తినవచ్చన్నారు. మధుమేహం రోగులకు ఇది బాగా ఉపయోగం ఉంటుందన్నారు. ప్రాచీన కాలం నుండే చైనాలో కొర్రలను పండిస్తున్నారని, సామలు, అరికెలు కూడా ఒక రకమైన తణ ధాన్యమని, సిరి ధాన్యాలలో వుండే ఔషధ గుణాల వల్ల మనిషిలో తరచుగా వచ్చే జబ్బులను నివారించవచ్చని, రసాయన ఎరువులు, పురుగుల మందుల వలన పంటలు, పర్యావరణం పాడయిపోతు న్నాయన్నారు. భారతదేశంలోమధుమేహం, ఊబకాయం, రక్తహీనత, క్యాన్సర్, వంటి అనేక రోగాలకు ప్రస్తుతం మనం తీసుకుంటున్న ఆహారమే కారణమని, నూతన వ్యవసాయం విధానాలతో సిరి ధాన్యాలను పండించడం వలన అనేక రోగాలను నిర్మూలించవచ్చన్నారు.



ఈ సందర్భంగా తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎస్కి గవర్నింగ్ కౌన్సిల్ చైర్మెన్ ఎం. శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ 2018 నుండి తాను తృణధాన్యాల ఆహారాన్నే తీసుకుంటున్నాని, తన వయసు ప్రస్తుతం 75 ఏండ్లని, తనకు బీపీ, షుగర్ లాంటివేమీ లేవని, డాక్టర్ ఖాదర్ వలీ ఆరోగ్య సూత్రాలనే తాను పాటిస్తున్నట్టు చెప్పారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ సిరిధాన్యాల ఆవశ్యకతను ప్రపంచానికి తెలియచేసిన డాక్టర్ ఖాదర్ వలీ దేశంలోని ప్రజలందరికీ సుపరిచితుడని, ఇంతటి గొప్ప వ్యక్తి, ఆరోగ్య ప్రదాత మన కాలేజీకి రావడం హెల్త్ టాక్ పేరుతో మనిషి ఆరోగ్యాన్ని సంరక్షించుకునే విషయంలో అనేక ఆరోగ్య సూచనలు చేసినందుకు వారికీ ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. చిరుధాన్యాల ప్రాధాన్యతను గుర్తించిన భారత ప్రభుత్వం దేశంలోని అనేక ప్రాంతాల్లో సదస్సులు నిర్వహిస్తున్నదని, ఐక్యరాజసమితి కూడా 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని రామేశ్వర్ రావు అన్నారు. సిరిధాన్యాల ప్రాధ్యానతను ప్రపంచానికి తెలియజేసిన శాస్త్రవేత్త, ఆరోగ్యం విషయంలో సిరిధాన్యాల ఆవశ్యకత గురించి అనేక పరిశోధనలు చేసిన వ్యక్తి డాక్టర్ ఖాదర్ వలీ ప్రపంచం గుర్తించిన వ్యక్తి అన్నారు. సమావేశంలో ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సిబ్బందితో వివిధ శాఖలకు చెందిన హెడ్స్ ఆఫ్ డిపార్ట్ మెంట్స్ పాటుగా కాలేజీలో జరుగుతున్న వివిధ శిక్షణ కార్యక్రమాలకు విచ్చేసిన అభ్యర్థులు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

లగచర్ల ఘటనపై నిజ నిర్ధారణ కమిటీ సమావేశం



నవతెలంగాణ-ఓయూ

లగచర్ల భూ బాధితుల నిజ నిర్ధారణ కమిటీ సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సమావేశమైంది. లగచర్ల ఫార్మా భూముల సేకరణలో గిరిజన రైతులపై పెట్టిన కేసులు, కలెక్టర్‌పైన జరిగిన దాడి, అదేవిధంగా లంబాడి మహిళల మీద కొందరు పోలీసు అధికారులు అసభ్యంగా ప్రవర్తించినట్టు వచ్చిన ఆరోపణలపైపై నిజ నిజనిర్ధారణ కమిటీ ఈ నెల 20న ఆ గ్రామంలో పర్యటించి వివరాలను సేకరించడానికి ప్రతినిధుల బందంతో వెళ్లనున్నట్టు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖ్య సంజీవ నాయక్ తెలిపారు.కమిటీలో పౌర హక్కుల సంఘంతో పాటు అన్ని గిరిజన సంఘాలు జేఏసీగా ఏర్పాటు అయిన విషయం తెలిసిందే. ఉదయం 8 గంటలకు మహావీర్ హాస్పిటల్ లకిడికాపూల్ అక్కడి నుంచి సమావేశమై బయలుదేరి అక్కడికి చేరుకుంటామని, ప్రభుత్వం ప్రతినిధుల బందాన్ని ఎలాంటి అడ్డంకం చెప్పకుండా ధర్మంగా సందర్శనకు సహకరించాల్సిందిగా ఈ సమావేశంలో కోరారు. బంజారా బిడ్డలైన కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యేలు రామచంద్రనాయక్, బాలు నాయక్ లు గాంధీభవన్ లో మీడియా సమావేశంలో పేర్కొన్న అంశాలు పూర్తిగా ప్రభుత్వాన్ని సమర్థించే విధంగా, ప్రభుత్వాన్ని ఆదుకునే పద్ధతుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జాతి ఆడబిడ్డల మీద జరిగిన అసభ్య కార్యక్రమం ఏదైతే అరెస్టు పేరు మీద అలజడి చేసినరో దానిమీద మాట్లాడకపోవడం చాలా బాధగలుగుతున్నదని, అక్కడ గిరిజనులకు 200 ఎకరాలు ఉంది 300 ఎకరాలే ఉంది అని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. గిరిజన భూములను లాక్కోడానికి అసభ్యంగా మహిళల పట్ల ప్రవర్తించడానికి తీవ్రంగా ఖండించాల్సింది పోయి ప్రభుత్వాన్ని సమర్థించే భజన కమిటీలో ఉండడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ చంద్రు నాయక్, విద్యార్థి సంఘ నాయకులు శ్రీను నాయక్, నిరుద్యోగ జేసి నాయకులు మూతిలాల్ నాయక్, ఓయూ డా.కొర్ర. ఈశ్వర్ లాల్ నాయక్ , ప్రవీణ్ నాయక్ ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు..



సెయింట్ మేరీస్ మేనేజ్మెంట్ కాలేజీలో ఎండీపీ

నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో సాఫ్ట్‌స్కిల్స్ ఫర్ పర్సనల్, ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ వారం రోజుల పాటు నిర్వహించే మేనేజ్మెంట్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్ (ఎండీపీ) సోమవారం ప్రారంభమైంది. మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజెస్ ద్వారా ఎంఎస్ఎఈ మంత్రిత్వ శాఖకు చెందిన డెవలప్మెంట్ కమిషనర్ విద్యార్థుల కేరీర్‌లో సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆంథోనీ వినయ్ అన్నారు. విద్యార్థుల టీమ్ వర్క్, చురుగ్గా వినడం, సమస్యల పరిష్కారం, విమర్శనాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. భవిష్యత్ నిపుణుల తయారీకి ఈ నైపుణ్యాలు ఎంతగానే ఉపయోపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫిలిప్పైన్స్‌కు చెందిన అమిందా బందం, అసోసియేష్ ఫ్యాకల్టీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

- కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ నగర కమిటీ విజ్ఞప్తి..
- వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

దళిత, గిరిజన బెస్ట్ అవైలబుల్ స్కీంలో భాగంగా రెండేండ్లుగా పెండింగ్‌లోని రూ.175 కోట్లు తక్షణమే విడుదల చేయాలని భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. సోమవారం నగర కమిటీ నాయకలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్ గువేరా , అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల మంది, గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం 25 వేలమంది చదువుకుంటున్నారనీ, ప్రతియేటా ఫీజులు చెల్లించాల్సిన ప్రభుత్వం రెండేండ్లుగా రూ.175 కోట్లు చెల్లించకపోవడంతో దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 8నెలలు చెల్లించలేదనీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల తమ చదువులు నష్టపోతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రయివేట్ స్కూళ్ల యాజమాన్యాలు పిల్లలకు వసతి ,భోజనాలూ పెట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు వారు చెప్పారు. ఈ పథకం కింద చదువుతున్న విద్యార్థుల



ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారనీ, ప్రభుత్వం వెంటనే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద బాకాయి పడ్డ 175కోట్లను చెల్లించి.. సమస్యను పరిష్కారించాలని వారు కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమాన్ నాయక్, సహాయ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ

సీతఫల్‌మండి డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద స్ట్రామ్ వాటర్ లైన్ పనులను, జోషి కాంపౌండ్‌లో సీసీ రోడ్డు పనులనుకార్పొరేటర్ డా. సామల హేమ సోమవారం పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండేందుకు పనులు త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జోషి కాంపౌండ్‌లో ఎలక్ట్రిసిటీ పోల్ ధ్వంసమైందని స్థానికులు ఫిర్యాదు చేయగా సంబధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 33 లక్షల వ్యయంతో ఈ సీసీ రోడ్డు పనులను చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు రాజా సుందర్ పాల్గొన్నారు.



దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మీసాల ఎల్లేష్ ఎన్నిక

నవతెలంగాణ-కంటోన్మెంట్

దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మీసాల ఎల్లయ్య ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మీసాల ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజులు ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ... డిసెంబర్ 10న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరిగే దళిత జర్నలిస్ట్‌ల మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు జర్నలిస్టుల ఐక్యత కోసం, వారి హక్కుల కోసం పోరాటం చేయాలని తెలిపారు. అంతకముందు మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని, దళిత జర్నలిస్ట్‌ల హక్కుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన ఫోరం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దిగారి స్వామి, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

సెక్రటేరియట్ మరో గేటు ఓపెన్‌కు ఏర్పాట్లు



తెలంగాణ సెక్రటేరియట్‌కు మళ్లీ వాస్తు లొల్లి ప్రారంభమైందని తెలుస్తోంది. వాస్తులో భాగంగా తెలంగాణ సెక్రటేరియట్ గ్రిల్స్ తొలగించి మరో గేటు ఓపెన్ చేయడానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నట్టు సమాచారం. అందులో భాగంగా సోమవారం నూతన గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం. నవతెలంగాణ-బంజారాహిల్స్

షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-మలక్పేట్

మలక్పేట్ నియోజకవర్గంలోని ముస్లింలకు షాదీ ముబారక్ పథకం క్రింద మంజూరైన చెక్కులను సోమవారం ఎమ్మెల్యే బలాల తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలైన ముస్లింలకు ఈ పథకం ద్వారా అందించే నగదు పెళ్లి ఖర్చులకు ఉపయోగపడతాయని తెలిపారు. 116 మందికి రూపాయలు 1,16.134.56/- విలువగల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ నిహారిక, ఎంఐఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-మలక్పేట్

మలక్పేట్‌లోని మెట్రో స్టేషన్ వాహనాల పార్కింగ్ ప్రాంతంలో సోమవారం గుర్తు తెలియని మృతదేహం కనిపించింది. మృతుడి వయసు 40 నుంచి 45 సంవత్సరాలు కలిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మద్యం మత్తులో చనిపోయి ఉంటాడని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు వారం రోజుల క్రితం చనిపోయినట్టుగా భావించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలి

- డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కారం చేయాలని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి విన్నపాలను డిప్యూటీ మేయర్ స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీదారుని సమస్యను పరిష్కారం చేయుటలో అలసత్వం చేయద్దని అధికారులను ఆదేశించారు. అర్జీ దారునికి నిర్దేశించిన కాల వ్యవధిలో పరిష్కారం చేయాలన్నారు. పరిష్కారం చేయడంలో జాప్యానికి గల కారణాలు సమస్య పరిష్కారం కాక పోవడానికి కారణాలను లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌తో పాటు అడిషనల్ కమిషనర్లు, సీసీపీతో పాటు తదితర అధికారులు ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు కే. శివకుమార్ నాయుడు, రఘు ప్రసాద్, సుభద్ర దేవి, యాదగిరి రావు స్నేహాట్ అశోక్, సత్యనారాయణ, వేణు గోపాల్ రెడ్డి, అడిషనల్ సీసీపీలు గంగాధర్, ప్రదీప్‌లు విన్నపాలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ వ్యాప్తంగా మొత్తం 117 విన్నపాలు వచ్చాయి, అందులో హెడ్ ఆఫీస్‌లో 46 విన్నపాలలో టౌన్ ప్లానింగ్ 26 ఇంజినీరింగ్ 05, టాక్స్ 09, యుబిడీ, శానిటేషన్, ఫైనాన్సు, హౌసింగ్ సంబంధించినవి ఒక్కొక్కటీ రాగా హెల్త్ 2 విన్నపాలు వచ్చాయి. కూకట్ పల్లి జోన్‌లో 38, సేరిలింగం పల్లి 7, ఖైరతాబాద్ 2, ఎల్.బి.నగర్ 07, చార్మినార్ 02, సికింద్రబాద్ 15 విన్నపాలు వచ్చాయి. ఈ ప్రజావాణిలో హౌసింగ్ యస్ఈలు కష్ణ రావు పీపీరావు, రాజేశ్వర్ రావు, డిప్యూటీ సీఈ పనస రెడ్డి, వాటర్ వర్క్స్, జీఎం సాయి రమణ, సీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకిల్ ఎస్టేట్ అధికారి శ్రీనివాసరెడ్డి జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, ఓయస్డీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో సమస్యలు లేకుండా చూడాలి



నవతెలంగాణ-చంపాపేట్

రోజురోజుకు పెరుగుతున్న జనాభా అనుగుణంగా నియోజకవర్గంలో సమస్యలు లేకుండా పరిష్కరించాలని ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ పరిధిలోని బైరామల్ గూడ పాత గ్రామంలో నూతన డ్రైయినేజీ నిర్మాణ పనుల్లో భాగంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులుతో కలసీ బస్తీలో సుడిగాలి పర్యటన చేపట్టారు. స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ఇక్కడ ప్రస్తుతం మళ్ళీ 8 ఇంచెల డ్రైయినేజీ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, గతంలో కూడా ఈ ప్రదేశంలో 8 ఇంచుల డ్రైయినేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందని, కావున ఆ డ్రైయినేజీ స్థానంలో 12 ఇంచులా డ్రైయినేజీ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడ నుంచి అధికారులకు ఫోన్ చేసి డ్రైయినేజీ సైజ్ పెంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కూడా అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, చీర శ్రీనివాస్, ఉమ మహేశ్వర్, రాజు, కల్పన, అనసూయ, సతిరెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



- 2కే రన్ పోస్టరావిష్కరణలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి కెరీర్‌పై దృష్టి పెట్టాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సూచించారు. తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21వ తేదీన నెక్లెస్ రోడ్డులో నిర్వహించనున్న డ్రగ్స్ రహిత తెలంగాణ 2కె రన్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువత, విద్యావంతులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు, అన్ని రకాల ప్రజసంఘాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. యువత మాదక ద్రవ్యాల మోహంలో పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుని తల్లి దండ్రులకు మానసిక క్షోభని మిగల్చడం సరికాదన్నారు. ప్రభుత్వం, అధికారులు డ్రగ్స్ పట్ల కఠినం వ్యవరిస్తున్నారని తెలిపారు. తెలంగాణ విద్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పెండెం తారక్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని యువతను చైతన్య పర్చాలనీ, రాష్ట్రాన్ని ఆరోగ్య, ఆనంద భరిత తెలంగాణగా మార్చడంలో పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ బిరుదు, కెరీర్ అశోక్, రాజబాబు, సాయినాథ్‌రెడ్డి, శ్యామ్, రాంప్రసాద్ బెల్లంకొండ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్‌లతో కలిసి పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మరుగుదొడ్ల నిర్మాణం పనులను త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజన తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలి



- కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్

నవతెలంగాణ-నాగోల్

విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం నాగోల్ డివిజన్ పరిధిలో నూతనంగా ప్రారంభమైన శ్రీసిద్ధార్థ మోడల్ హైస్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ తమ పిల్లలకు విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షతో పాఠశాలలకు పంపిస్తారని అటువంటి మీ తల్లిదండ్రుల ఆకాంక్షలకు తగ్గట్టుగా మంచి క్రమశిక్షణతో పట్టుదలతో చదవాలని, చదువుతోపాటు క్రీడల్లో రాణించి మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించి శ్రీ సిద్ధార్థ మోడల్ స్కూల్ మంచి పేరు తెచ్చుకోవాలని కార్పొరేటర్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



- డాక్టర్ ఖాదర్ వలీ

నవతెలంగాణ-దిల్‌సుఖ్ నగర్

సిరి ధాన్యాలు భుజించి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ ఖాదర్ వలీ సూచించారు. సిరి ధాన్యాలు భుజించండి- సంపూర్ణ ఆరోగ్యంతో జీవించండి అనే అంశంపై చిత్రా లేవుట్ కాలనీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పలు సూచనలు సలహాలు చేశారు. ఆహార సమతుల్యత లేకపోవడం వల్ల అనారోగ్యానికి గురౌతున్నామని ఆయన వివరించారు. చిరు ధాన్యాలు మనిషి నిత్యం ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పూర్వ కాలంలో శారీరక శ్రమ ఉండడం ప్రకృతి పరంగా దొరికిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు ఉండేదని వివరించారు. చిన్న పిల్లలు యువత ఎక్కువగా ఫాస్ట్ ఫుడ్, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల అనారోగ్యానికి భారినపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిరు ధాన్యాల్లో ఎటువంటి రసాయనాలు లేని వాటిని ఆహారంగా తీసుకోవడం ఉత్తమం అన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో సైతం చిరు ధాన్యాలకు క్రమంగా ఆదరణ పెరుగుతోందని ఇది మంచి శుభపరిణామం అన్నారు. కార్పొరేట్ వైద్యులు సైతం చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సూచిస్తున్నారని డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు. గ్రామీణ ప్రాంతవాసులకే పరిమితం అయిన చిరుధాన్యాలు ప్రస్తుతం పట్టణ, నగరాల్లో సైతం విస్తృతంగా వినియోగిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సదస్సును చిత్రా లేవుట్ కాలనీ సంక్షేమ సంఘం, తెలంగాణ విశ్రాంతి ఇంజినీర్ల సంఘం సంయుక్తంగా నిర్వహించారు. సదస్సులో శ్యాం ప్రసాద్ రెడ్డి, సముద్రాల ధనుంజయ, గోవింద్ రెడ్డి, చిత్రా లేవుట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెండ్యాల నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు రేగట్టి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శరత్, కిషోర్ రెడ్డి, లింగారెడ్డి, అంజన్ రావు, సునయన తదితరులు కాలనీ వాసులు హాజరయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. టీపీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఈర్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ శ్రీజన ఐఏఎస్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. జేపీఎస్ నుంచి గ్రేడ్ 4గా ప్రమోటైన వారి సర్వీస్ అంశంపై ఆమె దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. అందుకు సంబంధించిన జీవో కాపీని కూడా పొందుపర్చినట్లు తెలిపారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ డైరెక్టర్ శ్రీ జన స్పందిస్తూ జేపీఎస్ అపాయింట్మెంట్ 2019 ఏప్రిల్ 12 నుంచి సర్వీస్ కాలాన్ని పరిగమనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించనున్నట్లు ఆమె తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరుణ్, రాష్ట్ర నాయకులు మిట్టపల్లి లక్ష్మీనారాయణ, కవిత, వివిధ జిల్లాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం' హామీని అమలుచేయాలి



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను వెంటనే విలీనం చేయాలని, 2021 వేతన సవరణ 30 శాతం వెంటనే అమలు చేసి, వేతన సవరణ బకాయిలు, అలవెన్స్‌లు పెంచి చెల్లించాలని జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న కోరారు. టీజీఎస్ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర నాయకత్వం డిపోల పర్యటనలో భాగంగా సోమవారం హయత్ నగర్1,2 డిపోలని సందర్శించారు. ఈ సమావేశానికి ఆమనగంటి వెంకన్న అధ్యక్షతన జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ వెల్ఫేర్ కమిటీలను రద్దుచేసి ట్రేడ్ యూనియన్‌లను పునరుద్ధరించాలని ప్రభుత్వంకు ఆయన విజ్ఞప్తి చేశారు. సంపూర్ణ ఉద్యోగ భద్రత ప్రకటించాలని, చనిపోయిన మెడికల్ అండ్ ఫిట్ అయిన ఉద్యోగుల రెగ్యులర్ ప్రతిపాదికన ఉద్యోగాలు ఇవ్వాలని వివిధ కేసుల్లో అన్యాయంగా సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆఫీస్‌కి ఇవ్వాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించి 2017 పీఆర్సీ 21 శాతం అమలు చేయాలనీ, డిపోలలో పనిభారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. జేఏసీ కో కన్వీనర్ కత్తుల యాదయ్య మాట్లాడుతూ.. మేనేజ్మెంట్ అధిక పనిబారాలు కార్మికులపై మోపి ఉద్యోగు లకు లీవులు ఇవ్వకపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 5న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ సుద్దాల సురేష్, సత్యపాల్, రామ్ రెడ్డి, ఎస్.మల్లేష్, పి.అచ్చాలు, కేకే మూర్తి, పి.ఎస్ రావు, ఐబీపీ రెడ్డి, బాల నరసింహ, సతీష్, వెంకట్, బి.ఎస్.ఎస్ రెడ్డి, శ్రీధర్, స్వామి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గిగ్ ప్లాట్ ఫారం అధ్యక్షులుగా
సయ్యద్ అబ్దుల్ రౌఫ్ ఎన్నిక



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటికి చెందిన సయ్యద్ అబ్దుల్ రౌఫ్‌ను ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ విభాగం జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ చక్రవర్తి ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ తెలంగాణ గిగ్ ప్లాట్ ఫారం అధ్యక్షులుగా నియమించారు. సోమవారం గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సయ్యద్ అబ్దుల్ రౌఫ్‌ను తెలంగాణ గిగ్ ప్లాట్ ఫారం అధ్యక్షులుగా నియామకపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ అబ్దుల్ రౌఫ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవింగ్, ఆన్ లైన్ షాపింగ్ సరుకుల డెలివరీ తదితర పనులు చేసే వారికీ, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా, కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దష్టికి తీసుకోని వెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి ఇచ్చినందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రవీణ్ చక్రవర్తి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ గిగ్ ప్లాట్ ఫారం యూనియన్ అధ్యక్షులు షైక్ సలాఉద్దీన్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత



నవతెలంగాణ-చంపాపేట్

రోడ్డు ప్రమాదాలు-నివారణ అనే అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్ ఐపీఎస్ అన్నారు. సోమవారం వాహనాల రాకపోకలు సాగించే మార్గాల్లో నిర్లక్ష్యంగా ఉండకూడదని, జాగ్రత, భద్రతతో కూడిన ప్రయాణాలే సురక్షితమని అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు మనం అనుసరించినా.. ఎదుటివారితో చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలుపై అవగాహన, నిత్యం సర్వీస్‌లో ఉండి నేనున్నానని భరోసా కల్పిస్తున్న అవేర్నెస్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథులుగా హాజరై ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రోడ్లపైనడవడం చాలా ప్రమాదకరమని ఎన్నో ఘటనలు తెరపై టీవీ పేపర్లో చూస్తున్నామన్నారు. త్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేని ప్రయాణం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రోడ్డు భద్రత స్టాఫ్ లైన్, మైనర్ డ్రైవింగ్, సైబర్ క్రైమ్ డ్రగ్స్ వాటి గురించి సందేహాలు కూడా వివరిస్తూ అపసవ్య మార్గంలో వెళ్లడం తదితర ఉల్లంఘనలే ప్రమాదాలకు సంకేతాలని గమనించాలన్నారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బంది రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితులలో వాహనం నడప రాదని, మద్యం సేవిస్తే ఆటో లేదా ట్రాన్స్ఫర్ వాహనంలో వెళ్లాలని పేర్కొన్నారు. మద్యం మానేయడం చాలా మంచిదని దానివలన కుటుంబం, సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్ గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ ట్రాపిక్ అవగాహనలో కార్యక్రమంలో డ్రైవర్లు, బేగంపేట్ టిటిఐ ట్రాఫిక్ నార్త్ జోన్ ఏసిపి జి. శంకర్ రాజు, ట్రాఫిక్ సిఐ పాపయ్య, అయాన్, కృష్ణ, హీరో మోటర్ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాదిక్ సాగర్, సూపర్వైజర్ శ్రవణ్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమ అభివృద్ధికి కృషి



- సహకార సంఘం చైర్మెన్ భరత్ కుమార్

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రైతుసేవా సహకార సంఘం మరింత అభివృద్ధి చేయుటకు కృషి చేయనున్నట్లు సంఘం అధ్యక్షులు చేగూరి భరత్ కుమార్ అన్నారు. బాటసింగారం రైతుసేవా సహకార సంఘం పరిధిలోని బాటసింగారం గ్రామానికి చెందిన ఏసూరి గాలయ్య 2024 సెప్టెంబర్ 11 మృతి చెందిన విషయం విధితమే, ఈ మేరకు సహకార సంఘం చైర్మెన్ చేగూరి భరత్ కుమార్ చేతుల మీదగా మృతి చెందిన రైతు ఏసూరి గాలయ్య భార్య పొన్నమ్మకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం సోమవారం అందజేసి చేయూతనందిచారు. ఈ సందర్భంగా సంఘం చైర్మెన్ భరత్ కుమార్ మాట్లాడుతూ.. రైతు సేవా సంక్షేమ సంఘం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. అకాల మరణం చెందిన రైతుల కుటుంబాలకు బాసటగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఐలేష్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జగన్ నాయక్‌కు సన్మానం



నవతెలంగాణ-చంపాపేట్

హైదరాబాద్ జిల్లా యాకుత్‌పురా నియోజకవర్గం పరిధిలోని శారద ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపా ధ్యాయుల దినోత్సవం సంద ర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ సోమవారం డాక్టర్ విస్లావత్ జగన్ నాయక్‌కు సామాజిక సేవ అవార్డు అందజేసి ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ.. యువత సమాజ సేవలో ముందుండాలన్నారు. సమాజ అభివృద్ధి చెందాలని కొనియాడారు. రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే యువత అన్ని రంగాల్లో రాణించాలని గుర్తు చేశారు. సమాజ సేవలు సామాజిక ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గుర్తింపు లభిస్తుందని అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మెన్ పట్నం కమలాకర్, రాష్ట్ర నాయకులు జోజి, ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు అభిమానులు పెద్దలు తదితరుల సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కల్తీ వ్యాపారంపై దాడి



నవతెలంగాణ-మలక్‌పేట్

చాదర్ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జోరుగా అక్రమ కల్తీ వ్యాపారాలు సాగుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు యదేచ్ఛగా అమ్మకాలు జరుపుతున్నారు. కుళ్ళిన అల్లం వెల్లుల్లిపాయలను రసాయనాలతో కలిపి వ్యాపారం చేస్తున్నారు. ఎట్టకేలకు స్థానికులు సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఆహార పదార్థాల తనిఖీ అధికారిని ఆలేటి శృతి ఆధ్వర్యంలో వ్యాపారి ఇంటిపై దాడి చేశారు. నిలువ ఉంచిన అల్లం వెల్లుల్లి మురుగు వాసన రావడతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు వీటిని తింటే కడుపులోకి విషం వెళ్లినట్టని తెలిపారు. కల్తీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే మర్రి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో కొనసాగుతున్న ఆర్‌సీసీ పైపులైన్ నిర్మాణ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, నాయకులు, మహిళలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

శివకుమార్ చిత్రపటానికి నివాళి

నవతెలంగాణ-సిటీబ్యూరో



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో అటెండర్ (ఔట్ సోర్సింగ్) శనివారం కారు ప్రమాదంలో మరణించిన శివకుమార్ చిత్ర పటానికి సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి రామ్మోహన్‌తో కలిసి డీఆర్‌వో హరిప్రియ నివాళ్లర్పించి మాట్లాడారు. శివకుమార్ చాలా బాధ్యతగా విధులు నిర్వహించేవారనీ, అతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. శివ కుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్పీసీఐఎల్‌లో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని నిరసన



- ఎన్పీసీఐఎల్ కాంట్రాక్టర్‌పై లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-కాప్రా

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్పీసీఐఎల్) లో గత కొన్నేండ్లుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడంతో ఏఐటీయూసీ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని ఎన్పీసీఐఎల్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్. బోస్ మాట్లాడుతూ...న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ అధికారులకు సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. తొలగించిన కార్మికులను సత్వరమే విధుల్లోకి తీసుకోవాలని, వారు చేసిన పనికి జీత భత్యాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు ఏఐటీయూసీ నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్.శంకర్రావు,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర ,జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి సత్యప్రసాద్,ఏఐటీయూసీ నేతలు నారా నర్సింహ,లక్ష్మీ నారాయణ,నర్సింహా రావు, స్వామిదాస్, లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడలోని అన్నపూర్ణ ఎస్టేట్ వద్ద ఏబీకే ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహా పడి పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. పడిపూజ మహోత్సవానికి అయ్యప్ప స్వాములు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామస్మరణం చేశారు. భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

లోరా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ డబల్ బెడ్ రూమ్ డిగ్నిటీ కాలనీలో లోరా హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు అభినవ్, కారుణ్య అనీల్ ఆధ్వర్యంలో కాలనీలోని ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, జనరల్ చెకప్‌లతో పాటు కార్డియాలజీ, బీపీ, షుగర్, ఫిజియోథెరపీ, అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బోడ నరేష్, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, పాల్ రాజ్, బ్రహ్మయ్య, అంజయ్య, భాదల్, లక్ష్మీ, రజనిలతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

సుధీర్ కుమార్ ఐపీఎస్‌కు శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-కాప్రా



ఉప్పల్‌నియోజకవర్గం మీర్‌పేట్-హౌసింగ్ బోర్డ్ డివిజన్ ఏఎంఆర్ ప్లానెట్‌లో సుధీర్ కుమార్ ఐపీఎస్‌ను బీఆర్ఎస్ నాయకులు గొల్లూరి అంజయ్య తన స్నేహితులతో కలిసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రమోషన్‌పై వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి నూతన డీఐజీగా బాధ్యతలు చేపట్టబోతున్న సందర్భంగా సుధీర్ కుమార్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు



- కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు జరుతుందని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్‌కు చెందిన నాలిక జయకు మంజూరైన రూ.60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును లబ్దిదారులకు వజ్రేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి బాధిత కుటుంబాలకు వరం లాంటిదన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని తెలిపారు. ఆయన ప్రజలకు ప్రజా పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ , తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి , అద్రాస్ పల్లి మాజీ సర్పంచ్ యాదగిరి , మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వలందాస్ మురళి గౌడ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు పెండం లక్ష్మీనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు పిన్నింటి ధర్మారెడ్డి స్థానిక వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు నాలిక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారమే సీఐటీయూ లక్ష్యం

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్
- మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ (సీఐటీయూ) యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం ఆందోళనలు, పోరాటాలు చేస్తూ కార్మికులకు అండగా ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ అన్నారు. మల్కాజిగిరి ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో సోమవారం మల్కాజిగిరి సర్కిల్ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన, మున్సిపల్ వర్కర్స్ జీవితాలలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించడంలో సంబంధిత మున్సిపల్ ఉన్నతాధికారులు చిత్తశుద్ధిగా పనిచేయడం లేదన్నారు. మున్సిపల్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేల వేతనం ఇవ్వాలని, కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలన్నారు. పని భారం పెరిగినందున కొత్తగా మున్సిపల్ వర్కర్స్‌ను తీసుకోవాలన్నారు. కార్మికులందరికీ (11రకాల) కిట్స్ ఇవ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ ఇన్సూరెన్స్, ఉపాధి, భద్రత కల్పించి ప్రతి కార్మికులకు హెల్త్ కార్డు జారీ చేయాలన్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీలో డాక్టర్లు, మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. అనంతరం సీఐటీయూ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఎల్లవేళలా పనిచేస్తుందని, మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ యూనియన్ 20 ఏండ్లుగా అనేక ఆందోళన, పోరాటాలు చేసి కొన్ని హక్కులను సాధించుకున్నామని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలు తప్ప మరొక మార్గం లేదన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ నాయకులు నాగరాజు మాట్లాడుతూ.. యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు.

మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నూతన కమిటీ ఎన్నిక

గౌరవ అధ్యక్షులుగా ఎస్. శ్రీనివాస్, అధ్యక్షులుగా బంగారు నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా జె. వెంకన్న, బి. అనురాధ, ఎస్. అంజమ్మ, కార్యదర్శిగా కొలిపాక నాగరాజు, కోశాధికారిగా పి. కిషోర్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఆర్ రేణుక, మహేష్, రేణుక, సంయుక్త కార్యదర్శులుగా బి. స్వర్ణలత, ఎస్. నర్సింగరావు, కృష్ణ, ఎం. పద్మ, కమిటీ సభ్యులుగా ఎం. శాంత, ఎస్. స్వరూప, పద్మ కృష్ణ, నర్సింగరావు, జి. రేణుక, ఆర్. ప్రమీల, జి. వేణు, దేవమ్మ, పి. రేణుక, ఎస్. జ్యోతి, వి. భారతి, ఎం. రేణుక, యాదగిరి, బి. వరలక్ష్మి, డి. పెంటమ్మ, కే. భాగ్య, మురళి, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మల్కాజిగిరి మండల నాయకురాలు ఎర్రోళ్ల సుమిత్ర, మహిళా సంఘం నాయకురాలు నాగమణి, మల్కాజిగిరి మున్సిపల్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రాపురం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ- అల్వాల్

అల్వాల్‌లోని 134వ డివిజన్ చంద్రాపురం సకాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం చంద్రాపురం కాలనీలో పలు అంతర్గత రోడ్లకు మరమ్మతు పనులను మాజీ ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీవాసులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడం కోసం అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ రజిని, కాలనీ ప్రెసిడెంట్ సీతారామారావు, శ్రీనివాత సరావు, పవన్ కుమార్, ఆదిత్య ఆనంద్ రావు కృష్ణ మూర్తి, రజిని, నాయకులు శరణ్‌గిరి, చంద్ర ప్రకాష్ రెడ్డి, యాదగిరి గౌడ్, వీఎస్ రాజు, ప్రేమ్ కుమార్, జావిద్, విజయ రామారావు, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్టు



10 కిలోల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-అల్వాల్

గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసిన ఘటన సోమవారం అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. అల్వాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బోయిన్‌పల్లి, అస్మత్‌పేట్ ప్రాంతానికి చెందిన శేఖర్, రవి నాయక్, మధుసూదన్‌లు అల్వాల్‌లోని గ్రీన్‌ఫీల్డ్ కాలనీలోని నారాయణ స్కూల్ పక్కన ఖాళీ ప్రదేశంలో గంజాయి విక్రయిస్తున్నారే పక్కా సమాచారంతో పోలీసులు దాడి పట్టుకున్నారు. వారి వద్ద 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారు ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుంచి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నారు. కాగా గంజాయి అమ్మేవారితో పాటు కొనుగోలు చేయడానికి కళ్యాణ్, రాజు, నరేష్‌లు పోలీసులు అరెస్టు చేశారు. వారందరూ బోయిన్‌పల్లి, అస్మత్‌పేట్ ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి



- కార్పొరేటర్ శ్రవణ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో అందజేసిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులను కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరై పలువురు తీసుకువచ్చిన ఫిర్యాదులను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సర్వేపై మీటింగ్ పేరుతో ఉదయం 10:30 గంటలకు ప్రారంభించాల్సిన ప్రజావాణి కార్యక్రమం గంట ఆలస్యంగా మొదలైందని, అప్పటివరకు ప్రజలను బయట నుంచో పెట్టారని, తన చొరవతో వారిని లోనికి పంపించారని తెలిపారు. సఫిల్ గూడ రైల్వే గేట్-ఉత్తమ్ నగర్, సఫిల్ గూడ-కృపా కాంప్లెక్స్ తదితర మెయిన్ రోడ్లను వెంటనే మరమ్మతులను చేపట్టాలని కోరారు. చాణక్యపురి, ఇతర కాలనీలలో ప్రభుత్వ స్థలాలను జియోటాగ్ చేసి, ప్రహరీ గోడను ఏర్పాటు చెయ్యాలని, అక్రమ నిర్మాణాలపై చర్యలు చెప్పట్టాలని, ఓపెన్ స్థలాలలో శానిటైజేషన్, క్లీనింగ్ చెప్పట్టాలన్నారు.

ప్రజావాణిలో కనిపించని టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు..

కాగా ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్‌లో ఈఈ మినహా మిగతా అధికారులు గైహాజరయ్యారు. కార్యక్రమంలో డీసీ రాజు, ఈఈ లక్ష్మణ్, మహేశ్వరి, దయానంద్, మంజుల పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-జవహర్‌నగర్



జవహర్ నగర్‌లోని 33/11కేవీ బాలాజీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ డెంటల్ కాలేజ్ పరిధిలో మరమ్మతుల కారణంగా లక్ష్మీ నగర్, సేవాలా తండా, ఆర్మీ డెంటల్ కాలేజ్, సీఎస్ఐ చర్చి మల్కారం, భగత్ సింగ్ కాలనీ, భాగ్యనగర్, మామిడి తోట, కిస్తాపూర్, కృష్ణపురి కాలనీ, గబ్బిలాల్‌పేట్, శాంతి నగర్, రాజీవ్ గాంధీ నగర్, చెన్నాపురంలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని, బాలాజీ నగర్ సబ్ స్టేషన్ ఏఈ సాంబ శివరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

రామ్ గ్రూప్ దేశవ్యాప్త రికార్డు

- 50 రోజుల్లో 200 ఎంజీ విండ్సర్ వాహనాల అమ్మకం



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే అత్యధిక ఈవీ వాహనాలు కేవలం 50 రోజుల్లో 200 విండ్సర్ ఈవీ కార్లు అమ్మిన సంస్థగా రామ్ గ్రూప్ రికార్డు సృష్టించింది. నవంబర్ 17వ తేదీన 100 ఎంజీ విండ్సర్ ఈవీ వాహనాల బహుళ వితరణతో ఎలక్ట్రిక్ వాహన విభాగంలో కీలకమైన మైలురాయిని సాధించింది. ఈ విజయాన్ని దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అత్యధిక అమ్మకాలు ఉన్న ఒకే డీలర్‌షిప్‌కి రికార్డ్‌గా పేర్కొనవచ్చు. ఈ అద్భుతమైన రోజున రామ్ గ్రూప్ కొంపల్లిలోని విజయోత్సవ వేడుకలను నిర్వహించింది. దీనికి ముఖ్య అతిథులుగా జేఎస్‌డబ్ల్యూ ఎంజీలో దక్షిణ జోనల్ సేల్స్ హెడ్ సౌరవ్, రామ్ గ్రూప్ సీఈఓ అభినంద్, రామ్ గ్రూప్ ఎంజీ, సీఈఓ శివ తేజ వర్మ హాజరయ్యారు. ఈ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరిగిన డిమాండ్‌పై ప్రాముఖ్యతను చాటారు. ఈ సందర్భంగా అభినంద్ మాట్లాడుతూ హైదరాబాద్ మాత్రమే కాకుండా, దేశంలో ఈవీ మార్కెట్‌ను నడిపించడం పట్ల సంతోషంగా ఉన్నామన్నారు. "1800 పైగా ప్రస్తుత బుకింగ్, 300 కారు రవాణా సామర్థ్యంతో, పెరిగిపోయే డిమాండ్‌ను తీర్చాలని ప్రయత్నిస్తూ విండ్సర్ ఈవీలకు మంచి భవిష్యత్‌ను చూడవచ్చు అని సౌరవ్ చెప్పారు. "మేం తెలంగాణలో పెరుగుతున్న వినియోగదారు డిమాండ్‌ను తీర్చడానికి నెలకు 800 నుంచి వెయ్యి వాహనాలను అందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. అక్టోబర్‌లో విండర్సర్ ఈవీ నిష్పత్తి విభాగంలో అత్యధిక మార్కెట్ షేర్‌ను సాధించింది. ఈ అసాధారణ స్పందన సుతార ఇంటర్‌మోడల్ మోబిలిటీ పరిష్కారాల వైపు స్పష్టమైన మార్పును దాటిస్తుంది. తెలంగాణలో అతి పెద్ద డీలర్‌షిప్‌గా గుర్తించబడ్డ రామ్ గ్రూప్, ఎలక్ట్రిక్ వాహన విప్లవంలో ముందుండగలిగే విధంగా ఉంది.

ఉప్పల్ అడహక్ కమిటీ మెంబర్‌గా నీరుకొండ సతీష్ బాబు



నవతెలంగాణ-కాప్రా

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనుమతితో తెలంగాణ తెలుగు దేశం పార్టీ జనరల్ సెక్రటరీ బక్కని నర్సింహులు సూచనతో మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఉప్పల్ నియోజకవర్గ అడహక్ కమిటీ మెంబర్‌గా నీరు కొండ సతీష్ బాబును నియమించారు. సోమవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ బాబుకు, బక్కని నర్సింహులుకు, కంది కంటి అశోక్ కుమార్ గౌడ్‌లకు నీరుకొండ సతీష్‌బాబు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- ఎల్బీనగర్ జోన్‌కు పర్యవేక్షణ అధికారి సిహెచ్ ప్రియాంక ఐఏఎస్



నవతెలంగాణ - చర్లపల్లి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా చేపట్టాలని జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ ఇన్‌చార్జి డిప్యూటీ సెక్రటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఐఏఎస్ సీహెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసేందుకు డిప్యూటీ సెక్రటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఐఏఎస్ సిహెచ్ ప్రియాంక జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్‌లోని కాప్రా సర్కిల్ పరిధిలో మల్లాపూర్ వార్డులోని భవానీ నగర్, ఎస్వీనగర్ లో సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్, జగన్, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ దామోదర్, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ కె.ఆనంద్, బిల్ కలెక్టర్ ముకేశ్ ఇతర సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాల్లో డాక్టర్లు, మందులు, టెస్టింగ్ పరికరాలు కరువు



- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ - చర్లపల్లి

బస్తీ దవఖానాల్లో డాక్టర్లు, సరైన మందులు, టెస్టింగ్ పరికరాలు లేక వెలవెలబోతున్నావని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో బస్తీ ప్రజలకు బస్తీలోనే వైద్యం అందాలనే లక్ష్యంతో బస్తీ దవాఖానా లను ఏర్పాటు చేశారని తెలిపారు. సోమవారం ఆమె మట్లాడుతూ.. నాచారంలో ఉన్న రెండు బస్తీ దవాఖానా ల్లో, రైతు బజార్‌లో ఉన్న దవాఖా నాకు ప్రతిరోజు 60 నుంచి 80 మంది పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని చెప్పారు. అలాంటి ఈ దవాఖానాలో కొద్ది నెలలుగా డాక్టర్లు లేకపోవడంతో స్టాఫ్ నర్స్ మాత్రమే పేషంట్లను చూస్తుండడంతో పేషెంట్లు రావడం లేదన్నారు. తక్షణమే డాక్టర్‌ను నియమించాల ని మేడ్చల్ జిల్లా అధికారిని కోరారు. పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డా.శ్రీకాంత్‌ను కొద్ది రోజుల క్రితం డిప్యూటేషన్ మీద రైతు బజార్‌లోని బస్తీ దవఖానాలో నియమించారని చెప్పారు. మూడు రోజుల క్రితం ఇందిరానగర్‌లో ఉండే బీఆర్ఎస్ నాయకుడు గౌసోద్దీన్ అనారోగ్యం తో బస్తీ దవాఖానాకు వస్తే బీపీ మిషన్, నేబులైజేషన్ మిషన్ లేకపోవడం దారుణం అన్నారు. కాగా సోమవారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ బీపీ మెషిన్, నేబిలైజేషన్ మిషన్‌ను బస్తీ దవఖానాలోని సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, విట్టల్ యాదవ్, దాసరి కరుణ, రాజబాబు, ప్రీతిరెడ్డి, సంజన్న, కట్ట బుచ్చన్న గౌడ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలోని వివక్షను ఎదిరించి ఓ యక్షగాన కళాకారిణిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ కళారూపాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయురాలిగా మారారు. సాంప్రదాయక కళారూపాన్ని రక్షించేందుకు ఔత్సాహికులను ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నారు. తండ్రి ప్రోత్సాహంతో చిన్నతనం నుండి తాను నేర్చుకున్న కళను బతికించుకునేందుకు, మరింత భిన్నంగా ప్రపంచానికి చూపించేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. ఆమే ప్రముఖ యక్షగాన కళాకారిణి ప్రియాంక కె మోహన్. యక్షగానాన్ని స్వయంగా ప్రదర్శిస్తూ.. నేర్పించే అతికొద్ది మంది మహిళల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఆమె పరిచయం నేటి మానవిలో...



కళలోని భిన్న కోణాలు ఆవిష్కరిస్తాం...



బెంగుళూరులో పెరిగిన ప్రియాంక చిన్నప్పటి నుండి యక్షగాన లోకంలోనే పెరిగారు. ఎందుకంటే ఆమె ఇల్లు యక్షగాన కళాకారులకు కేంద్రం. తండ్రి కె మోహన్, దక్షిణ కర్ణాటకలోని ఉడిపి జిల్లాలోని సాలిగ్రామ నుండి 1970ల ప్రారంభంలో బెంగుళూరుకు మారారు. అప్పటికే ఈ ప్రాంతంలో యక్షగానం వేళ్లూనుకుని ప్రజాదరణ పొందుతుంది. సాంప్రదాయ నృత్యం, నాటకం నృత్యం, సంగీతం, పాట, సంభాషణలు, రంగురంగుల దుస్తులతో ఆ ప్రాంతం కళకళలాడేది.

కళల్లో శిక్షణ ఇచ్చేందుకు

కె మోహన్ అప్పట్లో యక్షగాన ప్రోత్సాహికుడు. కళారూపాన్ని ప్రోత్సహించిన కుటుంబం నుండి వచ్చినవారు. టౌన్ హాల్, రవీంద్ర కళాక్షేత్రతో పాటు బెంగుళూరు నగరంలోని ఇతర సాంస్కృతిక కేంద్రాలలో ప్రదర్శనలు ఇవ్వడానికి దక్షిణ కన్నడ నుండి కళాకారులను తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించేవారు. 1981లో యక్షగానాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు విద్యార్థులకు కళల్లో శిక్షణ ఇచ్చేందుకు యక్షదేగుల అనే సంస్థను అధికారికంగా నమోదు చేశారు. 'మా రెండు పడకల ఇంటిలో అనునిత్యం 20-30 మంది కళాకారులు ఉండేవారు. మా అమ్మా, అమ్మమ్మ వాళ్ళకి వండి పెట్టేవారు. ఇలా నేను కళాకారుల మధ్యలో పెరిగాను' అంటూ ప్రియాంక ఓ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు.

నిరుత్సాహపరిచారు...

ప్రియాంకకు కేవలం ఆరేండ్ల వయసులో ఉన్నప్పుడు కె.మోహన్ తన కుమార్తెలిద్దరికీ కళారూపాన్ని నేర్పించాలని నిర్ణయించుకున్నారు. అయితే అప్పట్లో యక్షగానం అంటే కేవలం మగవారు మాత్రమే ప్రదర్శించేవారు. దాంతో చాలా మంది అతన్ని నిరుత్సాహపరిచారు. కానీ ఆయన మాత్రం తన నిర్ణయానికే కట్టుబడ్డారు. యక్షగానాన్ని ఏదో ఒక విధంగా తన కూతుళ్లు ముందుకు తీసుకెళ్లగలరనే నమ్మకంతో ఆయన ఉన్నాడు. 'నేను, నా చెల్లెలు నేర్చుకోవడం ప్రారంభించాము. తక్కువ కాలంలోనే ఇరుగుపొరుగు నుండి ఇతర పిల్లలు కూడా చేరారు. 25 ఏండ్లుగా మా నాన్న స్థాపించిన ఈ సంస్థలో ఎవరి దగ్గర రుసుము వసూలు చేయలేదు' అని ఆమె గుర్తుచేసుకున్నారు. అక్కచెల్లెళ్లు ఇద్దరూ పాఠశాల చదువు పూర్తి చేసే సమయానికి సుమారు 300 ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతిరోజు పాఠశాల తర్వాత తరగతులు, రిహార్సల్స్, ఆపై ప్రదర్శనలు ఉండేవి.

యవ్వనంలో సమస్యలు

యుక్త వయసుకు వచ్చిన తర్వాత ప్రియాంక అనేక అడ్డంకులు ఎదుర్కొన్నారు. ఆమె అభ్యాసం కూడా అంత సులభం కాలేదు. ప్రదర్శనల్లో పాల్గొనడానికి కూడా ఎన్నో అవాంతరాలు ఎదురయ్యేవి. దాంతో ఆమె చదువుపై దృష్టి పెట్టారు. 10వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విరామం ఇచ్చారు. కానీ ఆ విరామం కూడా విజయానికి దారితీసింది. 'నేను కళకు విలువ ఇవ్వడం, కళను వేరే దృష్టితో చూడటం ఆ సమయంలోనే ప్రారంభించాను. ఈ కళ గురించి మరింత తెలుసుకోవాలని, అన్వేషించాలనే కోరిక కలిగింది' అంటూ ఆమె పంచుకున్నారు. ఇంటర్ చదువుతున్న రెండేండ్లలో సంస్థలోని పాత ఆర్టిస్టులలో ఒకరు ఆమెను బోధన ప్రారంభించమని అడిగారు. మొదట ఆమె నమ్మలేకపోయారు. కళాకారురాలిగా తనను తాను నిరూపించుకోవడం చాలా కష్టం. కానీ బోధన పూర్తిగా దీనికి భిన్నమైన ప్రపంచం. ఇలా సందేహాలు ఉన్నప్పటికీ ఆమె కేవలం 19 ఏండ్ల వయసులో 2008లో యక్షగానం నేర్పడం ప్రారంభించారు.

అంగీకరించేందుకు సమయం పట్టింది

నేర్పడం అనేది కళ, విద్య పట్ల ఆమెకున్న మక్కువను మరింత ముందుకు తీసుకువెళ్లింది. క్లాస్‌రూమ్‌లో రెండింటినీ ఏకీకృతం చేయడానికి ఆమె టీచ్ ఫర్ ఇండియాలో చేరారు. ఇప్పటి వరకు ప్రియాంక యక్షగానంలో 2,000 మందికి పైగా శిక్షణ ఇచ్చారు. ఈ రంగంలో ఉన్న అతికొద్ది మంది మహిళా గురువులలో ఆమె ఒకరు. ఒక మహిళను గురువుగా ప్రజలు అంగీకరించడానికి కొంత సమయం పట్టిందని, అయితే తన తండ్రి కారణంగా తన ప్రయాణం సులభమైందని ఆమె పంచుకున్నారు. 'ఒక మహిళగా తనను తాను నిరూపించుకోవడానికి చాలా కష్టపడాలి. పూర్వరంగానికి, యక్షగానంలోని ఇతర అంశాలకు కొత్త కోణాన్ని అందించిన 50-60 మంది పిల్లలతో నేను ఒక ప్రదర్శనను నిర్వహించడంతో నా ప్రయాణం ఓ మలుపు తిరిగింది. దీని తర్వాత కళాకారుల సంఘంలో నా పట్ల ఓ మంచి మార్పును నేను చూశాను' అని ఆమె వివరించారు. కళాకారిణిగా ఆమె సుభద్ర, ద్రోణ, అభిమన్యుతో పాటు అనేక పురుష, స్త్రీ పాత్రలను ప్రదర్శించారు. ప్రియాంక హాస్య పాత్రలను ఇష్టపడతారు. ఎందుకంటే అవి వేదికపై ఆమెలోని భిన్నమైన భాగాన్ని తీసుకువస్తాయి.

హద్దులు ఉల్లంఘించకుండా...

'యక్షగానం చెడుపై మంచి అనే సందేశాన్ని కలిగి ఉంది. దేవాలయాలలో కళారూపాన్ని ప్రదర్శించినప్పుడు ఆచారబద్ధంగా, కొన్ని ప్రక్రియలను అనుసరిస్తుంది. ఒక స్త్రీ మేళాలో భాగం కావడం నిషిద్ధం. అయితే ఆచారాలకు వెలుపల చాలా ఆవిష్కరణలు వచ్చాయి. కోవిడ్‌కు ముందు సామాజిక కారణాల గురించి మాట్లాడటానికి యక్షగానాన్ని ఉపయోగించడానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కింద యక్షదేగుల ఎంప్యానెల్ చేయబడింది. హెచ్1ఎన్1 విజృంభించినప్పుడు గ్రామాలను సందర్శించి వాటి గురించి మాట్లాడుకునేవాళ్లం. జీఎస్టీ గురించి మాట్లాడేందుకు ఇటీవల ఆదాయపు పన్ను శాఖ మమ్మల్ని సంప్రదించింది. యక్షగానాన్ని ఆవిష్కరించిన తొలితరం వ్యక్తుల్లో మా నాన్న ఒకరు' అని ప్రియాంక పంచుకున్నారు. ■

భిన్నమైన కళారూపాల కోసం...

కళారూపానికి సంబంధించిన హద్దులు, సాంప్రదాయాలు బద్దలు కొట్టకూడదని ప్రియాంక భావిస్తున్నారు. 'మేము ఈ కళారూపాలను మరింత సందర్భోచితంగా, ఆకాంక్షించేలా ఎలా చేయాలి అనే దానిపై దృష్టిపెట్టాము' అని ఆమె అంటున్నారు. యక్షదేగుల భారతదేశం, విదేశాలలో 7,000 ప్రదర్శనలను ప్రదర్శించినప్పటికీ ప్రతిసారీ నిర్వాహకులు రుసుముపై చర్చలు జరుపుతున్నారని ఆమె చెప్పారు. అయితే కాంతారా సినిమా విడుదల యక్షగాన కళాకారులకు ప్రాధాన్యం పెరిగిందేకు సహాయపడింది. కేవలం యక్షగానమే కాకుండా ప్రస్తుత తరానికి మరింత సందర్భోచితంగా ఉండేలా విభిన్నమైన కళారూపాలను రూపొందించేందుకు ప్రియాంక సామాజిక సంస్థలో తన ఉద్యోగానికి స్వస్తి చెప్పారు.

మా గోస వినండి !

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించారనీ, రైతులకు నోటీసులు ఇచ్చి, వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారని అన్నారు. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం తమ హయాంలో 14 వేల ఎకరాల భూమిని సేకరించామనీ, ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ అంశాలను రాజ్యసభలో లేవనెత్తుతామన్నారు. కందుకూరు, యాచారంలో పర్యటించి రైతుల్లో కాంగ్రెస్ నేతల్లో విషం నింపారన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంత ఆందోళన జరిగితే రేవంత్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తారా? అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీకి మూటలు పంపుతున్నందుకు రేవంత్ ఐదేండ్లు ముఖ్యమంత్రిగా ఉంటారనీ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశం తమకు లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఐదేండ్లు ఉంటే మేం పదేండ్లు అధికారంలో ఉంటామన్నారు.

ట్రిబుల్ ఆర్‌లో ముందడుగు

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై రిపోర్టులు తయారు చేసి ప్రభుత్వ అనుమతికి పంపేందుకుగాను ప్రత్యేకంగా కన్సల్టెంట్‌ను నియమించు కునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రాజెక్టు పనులు త్వరితగతిన చేపట్టడానికి ఈ నియామకం తోడ్పడుతుందని ఆర్అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. ప్రత్యేక కార్యదర్శితోపాటు ప్రభుత్వంతోనూ కన్సల్టెంట్ ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేయడానికి వీలవుతుందని అంటున్నారు. ఇదిలావుండగా ఈ కన్సల్టెంట్ నియామకం కోసం టెండర్లు పిలవాలనీ, ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు అధికారమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో ప్రాజెక్టు డైరెక్టర్‌కు సహకరించేందుకు ప్రత్యేకంగా మూడు విభాగాలను ఏర్పాటు చేస్తూ సర్కారు ఉత్తర్వులిచ్చింది. పర్యావరణ విశ్లేషకుడు, సాంకేతిక విశ్లేషకుడు, పరిపాలనా పరమైన పోస్టులను కొత్తగా మంజూరు చేసింది. డీఎఫ్‌వో, ఒక చీఫ్ ఇంజినీర్, రెండు ఏఈఈ, ఒక అకౌంటెంట్ పోస్టులతో డిప్యూటేషన్ పద్ధతిలో నియమించుకునేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం వేర్వేరుగా మూడు జీవోలు, ఒక సర్క్యులర్ విడుదల చేసింది.

గాజాలో 24గంటల్లో 111మంది మృతి

భారీగా పెరుగుతున్న నిర్వాసితులు

బీరుట్‌పై కొనసాగుతున్న దాడులు

హిజ్బుల్లా మీడియా అధికారి, మరో ఎనిమిదిమంది వైద్యసిబ్బంది బలి

గాజా, బీరుట్ : అడ్డూ అదుపు లేకుండా గాజాలో కొనసాగుతున్న దాడుల్లో గత 24 గంటల్లో 111మంది పాలస్తీనియన్లు మరణించారు. 158మంది గాయపడ్డారని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. గత నెల రోజుల కాలాన్ని పరిశీలించినట్లైతే ఆదివారం (17వ తేదీ) అత్యంత దారుణమైన రీతిలో దాడులు జరిగినట్లు వఫా వార్తా సంస్థ ప్రకటించింది. గాజాలో ఇజ్రాయిల్ ఆర్మీ జారీ చేసే ఆదేశాల కారణంగా కొత్తగా నిర్వాసితులయ్యే వారి సంఖ్య పెరుగుతోందని డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఎంఎస్ఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటివరకు గాజా దాడుల్లో మరణించిన వారి సంఖ్య 43,922కి చేరగా, గాయపడిన వారి సంఖ్య 1,03,898కి పెరిగింది. గాజా నగరంలోని తమ క్లినిక్ ఒకటి అటువంటి నిర్వాసితులతో నిండిపోయిందన్నారు. ఇప్పటికే లక్షా 40వేల మంది వున్నారని, ఇంకా ప్రతి రోజూ కొత్తగా వస్తూనే వున్నారని ఎంఎస్ఎఫ్‌కి చెందిన అమండె బెజెరాలె చెప్పారు. రోజుకు కనీసం 300మంది గాయాలతో వస్తున్నారన్నారు. అలాగే చాలామంది సరైన చికిత్స, మందులు లేకుండా ముదిరిపోయిన రోగాలతో బాధపడుతున్నారని చెప్పారు. ఉత్తర గాజాలో జాబాలియా, బెయిట్ లాహియా, బెయిట్ హనూన్ వంటి ప్రాంతాల్లో తమ సిబ్బంది అనేకమంది చిక్కుకుపోయారని, అక్కడి భయానక పరిస్థితులు వారు వివరిస్తుంటే తీవ్రంగా ఆందోళన చెందుతున్నామని చెప్పారు. ఉత్తర గాజాకు సరైన మొత్తంలో మందులు కూడా చేరడం లేదన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో పది మందిని ఇజ్రాయిల్ సైనికులు అదుపులోకి తీసుకున్నారు.

ఢిల్లీ కాలుష్యంపై చర్యలకు జాప్యమా..?

న్యూఢిల్లీ : ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది. ఢిల్లీ, నేషనల్ క్యాపిటల్ రీజియన్(ఎన్‌సీఆర్)లో 12వ తరగతి వరకు అన్ని పాఠశాలలనూ మూసివేయాలని ఆదేశించింది. కాలుష్యం నియంత్రణకు ఎన్‌సీఆర్‌లోని రాష్ట్రాలు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు ఏం చేశారంటూ సర్వోన్నత న్యాయస్థానం ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ పరిధిలో కాలుష్యాన్ని నివారించేందుకు కఠిన చర్యలు అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని మండిపడింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్ఏపీ) అమలు చేయకపోవటంపై సుప్రీంకోర్టు తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. యాక్షన్ ప్లాన్ కింద కాలుష్య నియంత్రణ చర్యలను అమలు చేయటానికి కొంత తక్షణ అవసరమని ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌కు సుప్రీంకోర్టు చెప్పింది. నాలుగో విడత ఎలాంటి ఆదేశాలు అడగకుండా తొలగించొద్దని కఠినమైన ఆదేశాలు ఇచ్చింది. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 300 కంటే ఎక్కువ పెరిగిపోతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-4ని తప్పనిసరిగా అమలు చేయాలని ఎన్‌సీఆర్ రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. మూడు రోజులు ఆలస్యం ఎందుకైందని అడిగింది. ఆంక్షలను పర్యవేక్షించేందుకు తక్షణమే టీమ్‌లను ఏర్పాటు చేయాలని సూచించింది. జీఆర్‌పీలో పేర్కొన్న చర్యలపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తదుపరి విచారణ వరకు నివారణ చర్యలను కోర్టుకు సమర్పించాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘనలపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని ఆదేశించింది. ఏక్యూఐ 450 కంటే తక్కువకు పడిపోయినప్పటికీ.. కోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యాక్షన్ ప్లాన్ అమలు కొనసాగుతుందని స్పష్టం చేసింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం ఇందుకు సమ్మతి తెలుపుతూ నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది. కాలుష్యం లేని వాతావరణంలో జీవించటం ప్రజల హక్కు అనీ, ఈ మేరకు పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వానికి తెలిపింది. అయితే, పిటిషనర్ తరపు న్యాయవాది విద్యార్థుల తరగతులపై కోర్టు దృష్టికి తీసుకువెళ్లగా.. 12 తరగతి వరకు తరగతులను నిలిపివేయాలని చెప్పింది.

కాల్చేస్తున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

కోరింది. భద్రతా బలగాలు ఇంఫాల్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. సెక్రెటేరియట్, రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యాలయం, రాజ్‌భవన్‌లకు దారి తీసే రోడ్లు, ఎమ్మెల్యేల ఇండ్లకు భద్రతను పెంచాయి. భద్రతా బలగాల కాల్పుల్లో పది మంది కుకీ యువకుల మృతి తర్వాత జిరిబామ్‌లోని ఒక క్యాంపు నుంచి ఆరుగురు తప్పిపోయారు. దీంతో ఇది కొత్త నిరసనలకు దారి తీసింది.

సాధ్యమైనంత త్వరగా శాంతి భద్రతల పునరుద్ధరణ

మణిపూర్‌లో నెలకొన్న భద్రతా పరిస్థితులు, సైనిక బలగాల మోహరింపుపై వరుసగా రెండో రోజైన సోమవారం కూడా కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమీక్ష జరిపారు. సాధ్యమైనంత త్వరలో మణిపూర్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అత్యంత సున్నితంగా ఉన్న పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఐదు వేలమంది పారా మిలటరీ బలగాలను మణిపూర్‌కు తరలిస్తున్నట్టు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. మణిపూర్‌లో మోహరించిన సైనిక బలగాల పరిస్థితి సమీక్షించిన తర్వాత అక్కడ భద్రత సవాలుగా మారిన దృష్ట్యా అదనంగా ఐదు వేల మంది సైనికులతో కూడిన 50 కంపెనీల భద్రతా సిబ్బంది మోహరించాలని కేంద్రం నిర్ణయించినట్టు సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. జిరిబమ్ జిల్లాలో తలెత్తిన హింస, ఘర్షణలు ఇతర ప్రాంతాలకు విస్తరించిన నేపథ్యంలో ఈ నెల 12న రాష్ట్ర బలగాలకు అదనంగా కేంద్ర బలగాలను పంపాలని ఆదేశాలు వెలువడ్డాయి. సీఏపీఎఫ్‌కు చెందిన 20 కంపెనీలు, సీఆర్పీఎఫ్‌కు చెందిన 15 కంపెనీలు, బీఎస్ఎఫ్‌కు చెందిన ఐదు కంపెనీలను కేంద్ర హోం శాఖ తరలించిన సంగతి తెలిసిందే. వీటికి తాజా బలగాలు అదనం కానున్నాయి. త్వరలో తరలించే కంపెనీల్లో 35 సీఆర్పీఎఫ్, 15 బీఎస్ఎఫ్‌కు చెందినవి ఉన్నాయి. సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ ఎ.డి.సింగ్, కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు చెందిన సీనియర్ అధికారులు ప్రస్తుతం రాష్ట్రంలోనే ఉన్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో మొత్తంగా 218 సీఏపీఎఫ్ కంపెనీల బలగాలు వున్నాయి. హింస, విధ్వంసకర చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠినమైన చర్యలుంటాయని కేంద్ర హోం శాఖ హెచ్చరించింది. ఇప్పటివరకు ఇంఫాల్ లోయలో జరిగిన జాతుల ఘర్షణల్లో 220 మందికి పైగా మరణించారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

నాయకత్వాన్ని మారిస్తేనే బీజేపీకి మద్దతు : కె సంగ్మా

హింసాకాండతో అశాంతి నెలకొన్న మణిపూర్‌లో నాయకత్వాన్ని మార్చే వరకూ బీజేపీకి మళ్లీ మద్దతు ఇచ్చేది లేదని ఎన్‌పీపీ అధ్యక్షులు, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కె సంగ్మా సోమవారం స్పష్టం చేశారు. మణిపూర్‌లో హింసాకాండను పరిష్కరించటంలోనూ, సాధారణ పరిస్థితులు నెలకొల్పటంలోనూ విఫలమైనందుకు బీరేన్‌సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు ఆదివారం ఎన్‌పీపీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం సంగ్మా మాట్లాడుతూ.. 'మణిపూర్‌లో ఏడాదికి పైగా హింసాకాండ కొనసాగుతున్నదనీ, అయినా పరిస్థితులు అదుపులోకి వస్తాయని ఆశించామనీ, కానీ గతవారంలో పరిస్థితి మరింత దిగజారిందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో బీరెన్ సింగ్ ప్రభుత్వంతో కలిసి ముందుకు వెళ్లలేమని చెప్పారు. బీరెన్‌సింగ్‌పై తమ నాయకులు విశ్వాసం కొల్పోయారని అన్నారు.

జీ 20 సదస్సు షురూ

(మొదటిపేజీ తరువాయి)



సుస్థిర అభివృద్ధి, అంతర్జాతీయ సపరిపాలనకు సంస్కరణలు వంటి అంశాలు ప్రధానంగా చర్చిస్తున్నారు. ఆఫ్రికన్ యూనియన్‌ను కొత్తగా గ్రూపులోకి తీసుకున్న తర్వాత జరుగుతున్న మొదటి సదస్సు ఇది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికే ఈ సదస్సు కోసం రియో డీ జెనీరో చేరుకున్నారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆయన నైజీరియాలో పర్యటించి సోమవారం రియో చేరుకున్నారు. ఈ మేరకు విదేశాంగ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. విమానాశ్రయంలో మోడీకి స్వాగతం పలికిన చిత్రాలు కూడా పంచుకుంది. పలువురు ప్రపంచ నేతలతో అర్థవంతమైన చర్చలు జరిపేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానంటూ ప్రధాని మోడీ కూడా ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సదస్సు ముగిసిన అనంతరం ఆయన గుయానా అధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు ఆ దేశం వెళతారు. గత 50ఏళ్ల పై కాలంలో భారత ప్రధాని గుయానాలో పర్యటించడం ఇదే తొలిసారి. భారతీయ వారసత్వంపై బ్రెజిల్ నిర్మించబడిందని ఈ పర్యటనకు ముందు మోడీ వ్యాఖ్యానించారు. "ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్" అన్న మన దార్శనికతను కొనసాగించేలా చర్చలు జరగాలని కోరుకుంటున్నానని చెప్పారు. అనేక దేశాల నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు, పరస్పరం అభిప్రాయాలు పంచుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటానని చెప్పారు.

రియోలో ఘన స్వాగతం

మోడీ రియో చేరుకోగానే అక్కడి భారతీయులు ప్రధానికి సంస్కృత మంత్రాలతో స్వాగతం పలికారు. ఆయనను స్వాగతిస్తూ సాంస్కృతిక కళా రూపాలను కూడా ప్రదర్శించారు. రియోలో గుర్తుంచుకోదగిన రీతిలో తనకు స్వాగతం లభించిందని, బ్రెజిల్‌లో భారతీయ సంస్కృతి వెల్లివిరిసిందని మోడీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వారి స్వాగత సత్కారాలు తన మనసును తాకాయని, ఖండాంతారాల మీదుగా మనల్ని కట్టిపడేస్తున్న వారి ప్రేమాభిమానాలు ఆ స్వాగతంలో ప్రతిబింబించాయని పేర్కొన్నారు.

సీఎంకు గద్దర్ కూతురు వెన్నెల కృతజ్ఞతలు

నవతెలంగాణ -హైదరాబాద్



తనపై ఎంతో నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి గద్దర్ కూతురు వెన్నెల హృదయపూర్వక కతజ్ఞతలు తెలియజేశారు. ఈమేరకు ఆదివారం ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, పార్లమెంటు సభ్యులు మల్లు రవి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క కొండా సురేఖ, జూపల్లి కష్ణారావు, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు వివేక్, వినోద్‌తోపాటు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జీ సునీతా మహేందర్‌రెడ్డి ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్టు చెప్పారు. అలాగే కాంగ్రెస్ పెద్దలు తన కుటుంబాన్ని అభిమానించే పార్టీ కార్యకర్తలందరికీ కతజ్ఞతలు తెలిపారు ముఖ్యంగా తమ కుటుంబానికి అండగా నిలుస్తున్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కే వేణుగోపాల్ , కొప్పుల రాజు, జాతీయ కాంగ్రెస్ నేతలందరికీ ఆమె మనస్ఫూర్తిగా కతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. తనకిచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను, వత్తి కళాకారులను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తానని అభిప్రాయపడ్డారు.

ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. గ్రూప్-3 పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,401 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రూప్-3 పరీక్షలు ఆదివారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం మొదటి విడతలో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీఎస్ పేపర్-1, మధ్యాహ్నం రెండో విడతలో హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పేపర్-2కు పరీక్షలు జరిగాయి. సోమవారం ఉదయం ఒకే విడతలో ఎకానమి, డెవలప్‌మెంట్ పేపర్-3 పరీక్షను టీజీపీఎస్సీ నిర్వహించింది. తెలంగాణ తొలి గ్రూప్-3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022, డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

30లోగా సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

సమాచారాన్ని సేకరిస్తున్నామని వెల్లడించారు. సర్వేకు రాజకీయాల తో ఎలాంటి సంబంధం లేదనీ, గవర్నర్ నుంచి మొదలుకుని ముఖ్యమంత్రి, మంత్రులం దరూ తమ పేర్లు నమోదు చేసుకున్నారని గుర్తు చేశారు. 2024 కుటుంబ సర్వే ఓ చారిత్రాత్మక కార్యక్రమమనీ, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు విపక్ష నేతలందరూ సర్వేలో పాల్గొనాలని సూచించారు. 2014లో అప్పటి సర్కార్ చేపట్టిన సర్వే వివరాలను త్వరలో బయట పెడతామని మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. ఆ రోజు జరిగిన సర్వేలో గుర్తించిన భూములు, ఇతర ప్రభుత్వ ఆస్తుల సమాచారం ఆధారంగా బీఆర్ఎస్ నేతలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన తప్పులపై చట్టప్రకారం ముందుకెలుతామే తప్ప ఎవరిపై కక్షపూరిత చర్యలుండ వని స్పష్టం చేశారు. అయితే తగిన సమయంలో బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ శాసన సభ్యులు గణేశ్ పాల్గొన్నారు.

21న లగచర్లకు వెళ్తాం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడుతూ లగచర్ల పరిసర గ్రామాల్లో అధికారులపై దాడి తర్వాత భయానక వాతావరణం ఉందన్నారు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి బీఆర్ఎస్‌కు చెందిన వారినే జైలుకు పంపించారని అన్నారు. ఎవరినీ ఆ గ్రామాల్లోకి వెళ్లనివ్వడం లేదన్నారు. ఎందుకంత నిర్బంధమని అడిగారు. నిర్బంధ చర్యలను ప్రభుత్వం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. గ్రామాలనే జైళ్లలాగా మార్చారనీ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని కోరారు. సమస్యను ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించాలని సూచించారు. ఈనెల 21న లగచర్లకు వెళ్లి బాధిత రైతాంగాన్ని కలిసి వాస్తవ పరిస్థితులను పరిశీలించి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వారికి న్యాయం చేయాలని కోరతామన్నారు.

ఇబ్రహీంపట్నంలో గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలను సేకరించిందని చెప్పారు. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పాదయాత్ర చేపట్టామని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫార్మా సిటీని రద్దు చేస్తామనీ, ఆ భూములను రైతులకు తిరిగి ఇస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఇంకా ఆ భూమిని రైతులకివ్వలేదని చెప్పారు. ఇప్పుడు ఫార్మాసిటీకి చెందిన 15 వేల ఎకరాలకు మరో 15 వేల ఎకరాలు కలిపి మొత్తం 30 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీని నిర్మిస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని వివరించారు. విదేశీ సంస్థలకు ఆ భూములను కట్టబెట్టడం కోసమేనని విమర్శించారు. ఇది ఎంత వరకు సమంజసమని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, దామగుండం రాడార్ స్టేషన్ ఏర్పాటు, గ్రూప్-1 వివాదం, ఫార్మాసిటీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల అభిప్రాయాలను తీసుకోవడం లేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని చెప్పారు. ఇది ఏ రకమైన ప్రజాస్వామ్యమో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచించాలని కోరారు. లగచర్లకు వెళ్లిన వారిని అరెస్టు చేస్తున్నారని అన్నారు.

వామపక్ష నేతలకు రైతులను కలిసే అవకాశం ఇవ్వాలనీ, లేకుంటే రాష్ట్రవ్యాప్త సమస్యగా మారుతుందని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే భూసేకరణ సమస్యలను



శాంతియుతంగా పరిష్కరించాలని కోరారు. లగచర్ల దాడి వెనుక కుట్ర కోణం దాగి ఉందా? లేదా? అనే అంశంపై పరిశీలించాల్సి ఉందన్నారు. భూములు కోల్పోయే వారిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన రైతులున్నారని వివరించారు. వ్యవసాయానికి పనికిరాని భూములనే పరిశ్రమలకు తీసుకోవాలని సూచించారు. భూసేకరణ కోసం 2013 చట్టం ప్రకారమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు భూసేకరణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందన్నారు. అది రైతులను దోపిడీ చేయడమేనని అన్నారు. ఎకరా భూమి మార్కెట్ విలువ రూ.50 లక్షలుంటే, ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తే ఎలా?అని ప్రశ్నించారు.

రేవంత్‌రెడ్డిపై కేసీఆర్, కేటీఆర్ ఏం కుట్ర చేశారో కానీ, ప్రజలపై ప్రభుత్వం కుట్ర చేయొద్దని కోరారు. రైతులు క్షేమంగా ఉండాలని చెప్పారు. మత విశ్వాసాలను వ్యతిరేకించబోమని అన్నారు. మత విశ్వాసాలున్న ప్రజల కోసం కమ్యూనిస్టులు పనిచేయాలని అన్నారు. భక్తుల్లో కూడా తమ సంఘం ఉండాలన్నారు. పూజారుల సంఘం పెడతామని చెప్పారు. తిరుపతిలో పూజారుల సంఘం, ఇతర కార్మిక సంఘం ఏర్పాటు చేసి హక్కుల కోసం పోరాటం చేశామని గుర్తు చేశారు. మతాన్ని వ్యక్తిగతంగా చూడాలని కోరారు. లౌకికవాదం అంటే పరిపాలనా, రాజకీయాల్లోకి మతాన్ని తీసుకురావొద్దని సూచించారు. కమ్యూనిస్టు రాజ్యాల్లోనూ మతాలున్నాయని గుర్తు చేశారు. మూసీ పరిధిలో ఆక్రమించిన వాటిని తొలగిస్తే అభ్యంతరం లేదన్నారు. కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు కొనుక్కున్న ఇండ్లను కూల్చడం సరైంది కాదన్నారు.

చట్టబద్ధంగా మున్సిపల్ అధికారులు అనుమతి ఇచ్చారనీ, విద్యుత్, నల్లా కనెక్షన్లున్నాయని వివరించారు. వాటికి అనుమతిచ్చిన ఒక్క అధికారిపైనా చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజల వల్ల మూసీ కాలుష్యం కావడం లేదనీ, ఫార్మా పరిశ్రమల వల్లేనని అన్నారు. నష్టపరిహారం, డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇచ్చిన తర్వాతే పేదల ఇండ్లను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం భూమిని కోల్పోయిన రైతులు ఇంకా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు.

మూసీ ప్రక్షాళనను రియల్ ఎస్టేట్ దందాగా మార్చొద్దు: వీరయ్య



మూసీ ప్రక్షాళన పేరుతో 12 వేల పేదల ఇండ్లను ఇరువైపులా తొలగించడం సరైంది కాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం,హోటళ్లు నిర్మించడం కోసమే ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తున్నదా అనే అనుమానా లకు తావివ్వ కూడదని సూచించారు. మూసీ పక్కన ఒక్క ఇల్లునూ తొలగించడానికి వీల్లేదన్నారు.రెండువైపులా పెద్దగోడలు నిర్మించాలని సూచించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఘట్‌కేసర్ నుంచి సూర్యాపేట వరకు వ్యవసాయం చేస్తున్నారని వివరించారు. ఆహార పదార్థాలు,నీరు కలుషితమవుతున్నాయని అన్నారు.మూసీ ప్రక్షాళన, సుందరీకరణను రియల్ ఎస్టేట్ దందాగా మార్చొద్దని డిమాండ్ చేశారు.

పరిశ్రమలకు వ్యతిరేకం కాదు : జూలకంటి



రామన్నపేట వద్ద అదానీ సంస్థ సిమెంటు పరిశ్రమను నెలకొల్పడం కోసం భూమిని కేటాయించడాన్ని పార్టీలకతీతంగా రైతులంతా ఏకమై వ్యతిరేకించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి చెప్పారు. పర్యావరణం దెబ్బతింటుందని ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఆ ప్రాజెక్టు వద్దంటూ ప్రజలు, రైతులు ప్రతిఘటిస్తున్నారని వివరించారు. వ్యవసాయ భూములు కాకుండా, వ్యవసాయేతర భూముల్లో పరిశ్రమలను పెట్టాలని సూచించారు. పరిశ్రమలకు తాము వ్యతిరేకం కాదన్నారు. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్ ధర ప్రకారమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, రైతులు నష్టపోకుండా ట్రిబుల్‌ఆర్ భూసేకరణను చేపట్టాలని కోరారు.



తిలక్ వర్మ కెప్టెన్సీలో..

హైదరాబాద్ టీ20 జట్టు ఎంపిక

నవతెలంగాణ-హైదరాబాద్ : సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌కు హైదరాబాద్ తిలక్ వర్మ సారథ్యంలో బరిలోకి దిగుతోంది. గత సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హైదరాబాద్.. నెట్‌రన్‌రేట్ వ్యత్యాసంతో క్వార్టర్‌ఫైనల్ బెర్త్ కోల్పోయింది. జాతీయ జట్టు తరఫున వరుస సెంచరీల ఊపుమీదున్న తిలక్ వర్మ రెండో సీజన్‌లో హైదరాబాద్ పగ్గాలు అందుకోనున్నాడు. సోమవారం ఉప్పల్ స్టేడియంలో సమావేశమైన సీనియర్ సెలక్షన్ కమిటీ టీ20 సీనియర్ మెన్ జట్టును ఎంపిక చేసింది. హైదరాబాద్ మ్యాచులు రాజ్‌కోట్ వేదికగా ఈ నెల 23 నుంచి డిసెంబర్ 5 వరకు జరుగనున్నాయి. రాహుల్ సింగ్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

హైదరాబాద్ టీ20 జట్టు : తిలక్ వర్మ, రాహుల్ సింగ్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, సివి మిలింద్, రవితేజ, బుద్ధి రాహుల్, మికిల్ జైస్వాల్, ప్రతీక్ రెడ్డి (వికెట్ కీపర్), రాహుల్ రాదేశ్ (వికెట్ కీపర్), శరణు నిశాంత్, రక్షణ్ రెడ్డి, తనయ్ త్యాగరాజన్, అనికెత్ రెడ్డి, అమన్ రావు.

సమస్య ఏదైనా మాకు చెప్పండి!

బీసీసీఐకి పీసీబీ చైర్మెన్ సూచన



ఇస్లామాబాద్ : 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు భారత జట్టు పాక్ గడ్డపై కాలుమోపుతుందా లేదా అనే ఉత్కంఠ కొనసాగుతుంది. భద్రతా కారణాలతో భారత జట్టు పాక్‌లో పర్యటించలేదని ఇటీవల ఐసీసీకి బీసీసీఐ లేఖ రాసింది. బీసీసీఐ అభ్యంతరాలను పీసీబీకి ఐసీసీ తెలియజేయలేదని తెలుస్తోంది. ' అన్ని జట్లు పాక్‌కు వచ్చేందుకు సుముఖంగా ఉన్నాయి. భారత్‌కు అభ్యంతరాలు ఉన్న విషయం మాకు తెలియదు. ఐసీసీ నుంచి ఎటువంటి సమాచారం లేదు. బీసీసీఐ అభ్యంతరాలు ఏమైనా చెప్పి ఉంటే మాకు చెప్పాలని ఐసీసీకి లేఖ రాశాం. సమస్య ఏదైనా బీసీసీఐ మాతో మాట్లాడితే.. మావైపు నుంచి పరిష్కారానికి ప్రయత్నం చేస్తాం. భారత జట్టు పాక్‌కు వస్తుందనే ఆశావహ దృక్పథంతో ఉన్నామని' పీసీబీ చైర్మెన్ మోషిన్ నక్వీ తెలిపాడు.

గెలుపు లేకుండానే..!

2024ను ముగించిన బ్లూ టైగర్స్
1-1తో భారత్, మలేషియా పోరు డ్రా



నవతెలంగాణ-హైదరాబాద్

2024 ఏడాదిని భారత ఫుట్‌బాల్ విజయం లేకుండానే ముగించింది. ఆదివారం హైదరాబాద్‌లోని జీఎంసి బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో మలేషియాతో జరిగిన ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్‌ను భారత్ 1-1తో డ్రా చేసుకుంది. 90 నిమిషాల పూర్తి ఆటతో పాటు ఐదు నిమిషాల అదనపు సమయంలోనూ భారత్, మలేషియాలు స్పష్టమైన ఆధిక్యం సాధించలేదు. మ్యాచ్ 19వ నిమిషంలో మలేషియా ఆటగాడు పౌలో జోష్ గోల్ కొట్టగా.. 39వ నిమిషంలో రాహుల్ బెకు భారత్‌కు గోల్ అందించి స్కోరు సమం చేశాడు. ఈ మ్యాచ్‌తో ఈ ఏడాదిలో భారత ఫుట్‌బాల్ జట్టు సీజన్ ముగిసింది. వచ్చే ఏడాది మార్చిలో ఏఎఫ్‌సి ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లోనే టీమ్ ఇండియా మళ్లీ బరిలోకి దిగనుంది. దీంతో భారత జట్టు చీఫ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి విజయం కోసం ఎదురుచూస్తున్న మనాలో మార్కెజ్‌కు సైతం నిరాశ తప్పలేదు.

గోల్ వేటలో హోరాహోరీ : భారత్, మలేషియా మ్యాచ్ ప్రథమార్థం హోరాహోరీగా సాగింది. బ్లూ టైగర్స్ సహజంగానే ఆరంభంలో దూకుడు చూపించారు. ఫారుఖ్ చౌదరి, సందేశ్‌లకు చింగల్‌సేన జతకలవటంతో మలేషియాపై ఎదురుదాడి చేశారు. కానీ గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సంధు అంచనా తప్పటంతో భారత్ తొలి గోల్ కోల్పోయింది. ఆట 19వ నిమిషంలో డైరెక్ట్ హిట్‌ను అంచనా వేయటంలో గుర్‌ప్రీత్ సింగ్ సంధు విఫలమయ్యాడు. ఫలితం మలేషియాకు తొలి గోల్ అలవోకగా దక్కింది. గోల్‌పోస్ట్ ముంగిట ఎటువంటి ప్రతిఘటన లేకుండా... పౌలో జోష్ గోల్ ఎగరేసుకుపోయాడు. దీంతో మలేషియా 1-0తో ముందంజ వేసింది. వెనుకంజ వేసినా.. బ్లూ టైగర్స్ వెనక్కి తగ్గలేదు. హాఫ్ టైమ్ సమీపిస్తుండగా ఆతిథ్య జట్టు సైతం గోల్ ఖాతా తెరిచింది. కార్నర్ నుంచి ఫెర్నాండేజ్ అందించిన సూపర్ పాస్‌ను మలేషియా డిఫెండర్లను కాచుకుని మరీ రాహుల్ బెకూ గోల్ కొట్టాడు. మలేషియా గోల్ పోస్ట్ ముంగిట కండ్లుచెదిరే హెడర్‌తో భారత్‌కు గోల్ అందించాడు. దీంతో ఇరు జట్ల స్కోర్లు 1-1తో సమం అయ్యాయి. ప్రథమార్థం ఆఖర్లో రెండు నిమిషాల ఇంజూరీ సమయంలోనూ గోల్స్ ఏమీ నమోదు కాలేదు. దీంతో 1-1తో అర్థభాగం ఆటలో భారత్, మలేషియా సమవుజ్జీలుగా నిలిచాయి. ద్వితీయార్థంలో ఇరు జట్లు గోల్ అవకాశాలు సృష్టించుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. భారత గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ రెండుసార్లు అద్భుతంగా ప్రత్యర్థిని అడ్డుకున్నాడు. 90 నిమిషాల అనంతరం ఇంజూరి సమయంలో భారత్ గోల్ కోసం చేసిన ప్రయత్నం సైతం ఫలించలేదు. దీంతో ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ డ్రాగా ముగిసింది

ఆస్ట్రేలియా క్లీన్‌స్వీప్

3-0తో పాక్‌పై టీ20 సిరీస్ వశం



హోబర్ట్ : వన్డే సిరీస్ ఓటమికి ఆస్ట్రేలియా ప్రతీకారం తీర్చుకుంది. టీ20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి లెక్క సరి చేసింది. హోబర్ట్‌లో సోమవారం జరిగిన మూడో టీ20లో 7 వికెట్ల తేడాతో ఆసీస్ ఘన విజయం సాధించింది. 3-0తో టీ20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. ఆసీస్ బౌలర్లు మెరువటంతో తొలుత పాకిస్థాన్ 18.1 ఓవర్లలో 117 పరుగులకు కుప్పకూలింది. బాబర్ ఆజామ్ (41), హసీబుల్లా ఖాన్ (24), షహీన్ షా అఫ్రిది (16) పాక్‌కు గౌరవప్రద స్కోరు అందించారు. ఛేదనలో ఆసీస్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ (61 నాటౌట్, 27 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు) ధనాధన్ అజేయ అర్ధ సెంచరీ సాధించాడు. జేక్ ఫ్రేజర్ (18), జోశ్ ఇంగ్లిశ్ (27) సైతం రాణించారు. దీంతో 11.2 ఓవర్లలోనే ఆసీస్ 118/3 పరుగులు చేసింది. మార్కస్ స్టోయినిస్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

నవచిత్రం

అందర్నీ ఎంటర్‌టైన్ చేసే సినిమా



హీరో విశ్వక్ సేన్, దర్శకుడు రవితేజ ముళ్లపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'మెకానిక్ రాకీ'. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించారు.
ఈ చిత్రం ఈనెల 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా వరంగల్‌లో చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో ఈ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. 'మెకానిక్ రాకీ' ట్రైలర్ 2.0 లాంచ్ చేసిన ఈ వేడుకలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధులు పాల్గొన్నారు.
హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ,సినిమా చూశాను. చాలా బాగా వచ్చింది. ఈ సినిమా హిట్ అయినా ఫ్లాప్ అయిన మళ్లీ సినిమా తీస్తాను. నాకు తెలిసింది ఒకటే సినిమా. అంతే ప్రాణం పెట్టి ఈ సినిమా తీశాం. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి కారణం అభిమానులు, ప్రేక్షకులే. నాకు ఇంత మంచి లైఫ్ ఇచ్చినందుకు థ్యాంక్స్. ఈనెల 21న పెయిడ్ ప్రీమియర్స్ ఉంటాయి. ఈ పెయిడ్ ప్రీమియర్స్‌కి రండి. నేను చేసిన పది సినిమాల అనుభవంతో చెబుతున్నాను. ఇది చాలా మంచి సినిమా. ఒక ఐదు నిమిషాలు కూడా బోర్ కొట్టదు. సినిమా చూడండి. మీరు బాగుందని చెప్తే, 22 నుంచి మిగతా ఆడియన్స్ చూస్తారు' అని అన్నారు.

ఆద్యంతం ఉద్వేగభరితం



కళా సృష్టి ఇంటర్నేషనల్, మణిదీప్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మహిపాల్ రెడ్డి దర్శకత్వంలో జి.శంకర్, ఎల్.మధు నిర్మించిన చిత్రం 'ఉద్వేగం'.
త్రిగుణ్, దీప్సిక జంటగా నటించిన ఈ చిత్రంలో శ్రీకాంత్, భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివకృష్ణ, అంజలి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్ర టీజర్‌ని డైరెక్టర్ ఆర్జీవి విడుదల చేశారు. ఈ నెల 22వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది.
ఈ సందర్భంగా పరుచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ, 'సినిమాలో నాయకుడికి ఎంత ప్రాముఖ్యత ఉంటుందో ప్రతి నాయకుడికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంటుంది. దర్శకుడు మహిపాల్ రెడ్డి నన్ను ఒప్పించి ఈ సినిమా చేయించుకున్నాడు. హీరో చాలా అద్భుతంగా నటించాడు. చిన్న సినిమాగా కాకుండా ఒక మంచి సినిమాగా ప్రేక్షకులు దీన్ని చూసి విజయం చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని చెప్పారు.

భిన్న కాన్సెప్ట్‌తో 'హరుడు'



మైత్రీ బాక్సాఫీస్, మైత్రీ ఆర్ట్స్ బ్యానర్స్‌పై డాక్టర్ లక్ష్మణరావు డిక్కల, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'హరుడు'. శ్రీహరి, హెబ్బా పటేల్, వెంకట్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్నారు.
షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి తాజాగా లీడ్ రోల్ చేస్తున్న శ్రీహరి ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్‌ను డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ విడుదల చేశారు.
పోస్టర్, గ్లింప్స్ సినిమాపై ఆసక్తి రేకెత్తిస్తున్నాయని, ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందంటూ చిత్ర బృందాన్ని ఆర్జీవీ అభినందించారు.
ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ, 'మా ఫస్ట్ పోస్టర్, టీజర్ ఆర్జీవీ చేతుల మీదుగా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రొడ్యూసర్ లక్ష్మణరావు ఈ సినిమాని ప్యాషనేట్‌గా నిర్మించారు. అవుట్‌పుట్ బాగా వచ్చింది. అందరికీ సినిమా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.
'సినీ నిర్మాణరంగంలోకి శ్రీహరి ప్రోద్భలంతో అడుగుపెట్టాం. మా బ్యానర్ విజయవంతంగా సాగాలని ఆశిస్తున్నా. మా పోస్టర్ రిలీజ్ చేసినందుకు ఆర్జీవీకి కృతజ్ఞతలు' అని నిర్మాత లక్ష్మణరావు చెప్పారు. సలోని, అలీ, సుమన్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి సినిమాటోగ్రాఫర్ : ఆనంద్, ఎడిటర్ : మారుతి ఉప్పు, మ్యూజిక్ : మణి జీనా.

అత్యంత వైభవంగా 'పుష్ప 2' ట్రైలర్ రిలీజ్ వేడుక



'బీహార్ అందిస్తున్న ప్రేమను నేను తట్టుకోలేకపోతున్నాను. నేను ఇదే తొలిసారి బీహార్ రావడం. పుష్ప ఎవరి దగ్గర తగ్గడు. కానీ మొదటిసారి మీ ప్రేమానురాగాలు ముందు తగ్గుతున్నాడు. పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటున్నారా, ఇప్పుడు వైల్డ్ ఫైర్' అని హీరో అల్లుఅర్జున్ అన్నారు.
మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన సినిమా 'పుష్ప 2'. 'పుష్ప 1'కు సీక్వెల్‌గా ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.
ఈనేపథ్యంలో బీహార్ రాజధాని పాట్నాలో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ వేడుక ఘనంగా జరిగింది. సుమారు మూడు లక్షల మందికి పైగా ఓ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొనడం పాట్నా చరిత్రలో ఎన్నడు జరగని పెద్ద ఈవెంట్‌గా కొత్త రికార్డు సృష్టించింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ సేన సాహెబ్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా నిర్మాత నవీన్ మాట్లాడుతూ, 'పాట్నా ప్రజలందరికీ నమస్కారం. ఇంతటి అభిమానాన్ని మేము పాట్నా నుండి అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఇంతటి విజయవంతమైన ప్రయాణం కావడానికి ముఖ్య కారణం అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్' అని అన్నారు.
'మేము ఇప్పటికి ఎన్నో చిత్రాలను చేశాం. ఎన్నో ఈవెంట్స్ కూడా చేశాం. కానీ ఒక ట్రైలర్ లాంచ్ ఇలా విడుదల చేయడం అనేది మొదటిసారి. పాట్నా నుండి ఇంతటి అభిమానాన్ని మేము ఊహించలేదు. గత పది సంవత్సరాల్లో ఇంతటి పెద్ద ఈవెంట్ చూడటం ఇదే తొలిసారి' అని మరో నిర్మాత రవిశంకర్ చెప్పారు. డిస్ట్రిబ్యూటర్ అనిల్ తడాని మాట్లాడుతూ, 'ఈ చిత్రం ఇంతటి జనాదరణ పొందడం ఎంతో సంతోషకరంగా ఉంది. అల్లు అర్జున్ ఇటువంటి చరిత్రను సృష్టించారు. ఇదే నేను థియేటర్లో కూడా చూడాలనుకుంటున్నాను' అని తెలిపారు. 'ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని పాట్నాలో నిర్వహించడం నాకు ఎంత సంతోషంగా ఉంది. బీహార్ ప్రభుత్వం తరపున అలాగే ముఖ్యమంత్రి తరపున చిత్ర బృందానికి మా కృతజ్ఞతలు. ఎవరైన మా రాష్ట్రానికి అతిథిగా వచ్చినప్పుడు వారికి మా ప్రేమానురాగాలు చూపించడంలో ముందుంటాము' అని బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ సేన సాహెబ్ చెప్పారు. హీరోయిన్ రష్మిక మందన్న మాట్లాడుతూ, 'ఈ చిత్రం కోసం రెండు సంవత్సరాల మీ ఎదురుచూపులు, మీరు ఊహించిన దానికి మించి ఉంటుంది అని నేను చెప్పగలను. ఇంతమంది అభిమానులు పుష్ప ప్రపంచంలోకి రావడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఈ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. ట్రైలర్‌లో మీరు చూసింది కొంచెమే.. సినిమాలో విషయంలో చాలా ఉంది' అని అన్నారు.

> 'పుష్ప1'కు ప్రేమను అందించిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. గత కొద్ది సంవత్సరాలుగా దేశంలోనే అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాగా 'పుష్ప 2' ఉండటం, ఆ చిత్రంలో నేను ఒక భాగం కావడం నాకు ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. 'పుష్ప1' ఇంతటి విజయం సాధించడానికి ముఖ్య కారణం ప్రేక్షకులే. ఈ సినిమా కూడా అందరి అంచనాలకు మించి ఉంటుంది.
> **- హీరో అల్లు అర్జున్**

పక్కా మాస్ డ్రామాతో 'జీబ్రా'

సత్య దేవ్, డాలీ ధనుంజయ్ నటించిన మల్టీ స్టారర్ 'జీబ్రా'.
ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మించారు.
ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రం ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- ఓ కొత్త ప్రపంచాన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు ఆర్టిస్టిక్ ఎలిమెంట్స్‌ని బ్లెండ్ చేయడం కొన్ని కథలకే కుదురుతుంది. 'జీబ్రా'లో అది కుదిరింది. ఇందులో అన్ని ఎమోషన్స్ ఆర్గానిక్‌గా బ్లెండ్ అయ్యాయి. మాస్ ఎలిమెంట్స్, బ్యాంకింగ్ జోనర్, మనీ లాండరింగ్, కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్‌తో సినిమా అద్భుతంగా వచ్చింది.



ఈశ్వర్ కార్తీక్

- బ్యాంకింగ్ వరల్డ్‌లో కొన్ని మిస్టేక్స్ జరుగుతుంటాయి. అవి లైమ్ లైట్‌లో పెట్టి ప్రేక్షకులకు చూపించాలనే ఆలోచన వచ్చింది. బ్యాంకింగ్, మనీ లాండరింగ్ ఇలా రెండు వరల్డ్స్ బ్లెండ్ చేసి ఈ కథ రాశాను. ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా ఇంటెలిజెంట్‌గా ఉంటుంది. కానీ రైటింగ్ సింపుల్‌గా ఉండటంతో ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది.
- ఫైనాన్సియల్ క్రైమ్ చుట్టూ ఉండే కథ ఇది. బ్లాక్ అండ్ వైట్ సూచించే యానిమల్‌గా 'జీబ్రా' టైటిల్‌ని పెట్టడం జరిగింది. కొన్ని ట్రూ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకొని ఈ కథ రాశాను. ఇది మాస్ డ్రామా.
- ఈ కథకి సత్యదేవ్, డాలీ ధనుంజయ్ అద్భుతంగా న్యాయం చేశారు. వీరిద్దరి పాత్రలు ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి. కథానుగుణంగా ఎక్కడా రాజీపడకుండా మా నిర్మాతలు ఈ సినిమా నిర్మించారు.

సత్యభామగా అలరిస్తా..

యువ కథానాయకుడు అశోక్ గల్లా నటించిన రెండవ సినిమా 'దేవకి నందన వాసుదేవ'. అర్జున్ జంధ్యాల దర్శకుడు. ప్రశాంత్ వర్మ కథ అందించారు.
నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఈ సినిమా ఈనెల 22న థియేటర్లలోకి రానుంది.
ఈ సందర్భంగా హీరోయిన్ మానస వారణాసి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..

- మిస్ ఇండియా టైటిల్ గెలిచిన తర్వాత సినిమాల మీద ఆసక్తితో కొన్ని అడిషన్స్ ఇచ్చాను. ఈ సినిమాకి సెలెక్ట్ అయ్యాను. ఇలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఇది కమర్షియల్ డివైన్ థ్రిల్లర్.



- ఇందులో నా క్యారెక్టర్ పేరు సత్యభామ. పల్లెటూరి అమ్మాయి. ఆ బాడీ లాంగ్వేజ్, స్లాంగ్‌ని ఓన్ చేసుకోవడం కూడా ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఈ సినిమా విజయనగరం బ్యాక్ డ్రాప్‌లో ఉంటుంది. సత్యభామ వెరీ ప్లే ఫుల్, లవ్ బుల్, మిస్టీరియస్ గర్ల్. ఎలాంటి కష్టం వచ్చినా ధైర్యంతో నిలబడే అమ్మాయి. ఇది పర్సనల్‌గా నాకు చాలా నచ్చిన క్యారెక్టర్. కథలో నా పాత్ర వెరీ స్ట్రాంగ్‌గా ఉంటుంది. కథలో నాది చాలా కీ రోల్. హీరో అశోక్ వెరీ ప్రొఫెషనల్. ఆయన పాత్ర చాలా బాగుంటుంది.
- భీమ్స్ మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. మ్యూజిక్‌తో సినిమాని మరో లెవల్‌కి తీసుకెళ్లారు. ఇప్పటికే పాటలు సూపర్ హిట్ అయ్యాయి. మా నిర్మాత బాలకృష్ణ సినిమాకి ఏం కావాలో అవన్నీ లేదనకుండా సమకూర్చారు. ప్రస్తుతం యువీ క్రియేషన్‌లో తెలుగు, తమిళంలో 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా చేస్తున్నాను.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పూడూర్ కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

- విద్యాసంవత్సరం వృథా అవుతుందని ఆందోళనతో పాఠశాల ఆవరణలో విద్యార్థినుల నిరసన
- ఇండ్లకు వెళ్తామంటున్న విద్యార్థులు
- ఆరు నెలలుగా టీచర్ల కోసం ఎదురుచూపు



నవతెలంగాణ-పూడూర్

వికారాబాద్ జిల్లా పూడూర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. విద్యా సంవత్సరం పూర్తికావస్తున్నా పాఠశాలలో పూర్తి స్థాయిలో సిబ్బంది లేరు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ రెండేండ్లకు సంబంధించి కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారు. మిగతా ఉపాధ్యాయులు వస్తున్నారని చెప్తున్నారు తప్ప ఇప్పటివరకు రాలేదు. దాంతో ఇది ఇలాగే కొనసాగితే తమ విద్యాసంవత్సరం నాశనం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థినులు నిరసన తెలిపారు. ఉపాధ్యాయులు రాకపోతే తాము ఇండ్లకు వెళ్లి పోతామని, తమ టీసీలు ఇవ్వాలని ఉపాధ్యాయుల ఎదుట మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఆరు నెలలు గడుస్తున్నా ఒక్క టీచర్ కూడా రావడం లేదన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నా ఇప్పటివరకు పాఠాలు చెప్పడం ప్రారంభం కాకపోతే పరీక్షలు ఎలా రాయాలని ప్రశ్నించారు. గత నెల దసరా పండుగ అయిపోగానే పూర్తిస్థాయిలో అధ్యాపకులు వస్తారని చెప్పినా ఇప్పటివరకు ఎవరూ రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులు ఇండ్లకు వెళ్లిపోతామని మొండికేయడంతో ఎస్ఓ ఫాతిమా స్పందించి జీసీడీఓ శ్రీదేవితో మాట్లాడారు. ఆమె విద్యార్థులతో మాట్లాడి రేపటిలోగా ఉపాధ్యాయులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

నల్లగొండ మెడికల్ కాలేజీలోనూ ర్యాగింగ్

- ఐదుగురు విద్యార్థుల సస్పెన్షన్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలోనూ ర్యాగింగ్ కలకలం రేపింది సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ఫోన్లో వేధించి ర్యాగింగ్ చేసినట్టు బాధితులు కళాశాల ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. దీంతో రంగంలో దిగిన యాంటీ ర్యాగింగ్ బృందం విచారణ చేపట్టింది. యాంటీ ర్యాగింగ్ బృందం సభ్యులుగా ఉన్న నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి విచారణ జరిపి కళాశాల ప్రిన్సిపాల్‌కు నివేదిక అందజేశారు. కేరళ రాష్ట్రానికి చెందిన మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులను సీనియర్ విద్యార్థులు వేధించింది వాస్తవమేనని తేలింది. దాంతో కళాశాల ప్రిన్సిపాల్ సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో అభినవ్, మణిదీప్‌ను ఆరు నెలలు, బాలరాజు నగేష్‌ను మూడు నెలల పాటు, శరత్‌ను నెలరోజుల పాటు సస్పెండ్ చేసినట్టు తెలిసింది. ఈ ఘటనలో సీసీ కెమెరా ఫుటేజ్‌లు, విద్యార్థులు మాట్లాడుకున్న ఆడియో క్లిప్పింగ్స్ ఆధారాలుగా నిలిచాయి.

త్వరలో విడుదల కానున్న లెబనాన్ స్వాతంత్ర్య పోరాట యోధుడు అబ్దుల్లా

పారిస్ : యూరప్‌లో సుదీర్ఘ కాలం రాజకీయ ఖైదీగా వున్న సామ్రాజ్యవాద వ్యతిరేక, పాలస్తీనా అనుకూల లెబనాన్ స్వాతంత్ర పోరాట యోధుడు జార్జెస్ ఇబ్రహీమ్ అబ్దుల్లాను విడుదల చేయాలని ఫ్రెంచ్ కోర్టు ఈ నెల 15న ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు ఆయన డిసెంబరు 6న విడుదలవుతారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అబ్దుల్లా ఫ్రాన్స్ వదిలి వెళ్ళిపోవాలి, మళ్లీ ఎన్నడూ తిరిగి రాకూడదు. కాగా ఈ విడుదల ఆదేశాలు తాము సాధించిన న్యాయపరమైన, రాజకీయ విజయంగా అబ్దుల్లా తరపు న్యాయవాది జేన్ లూయిస్ చాలన్‌సెట్ వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్ష కార్యకర్తలు, న్యాయవాదులు, మానవ హక్కుల సంఘాలు ఈ నిర్ణయం కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై..

బహిరంగ చర్చకు సిద్ధమా?

- మాజీ మంత్రి హరీశ్‌రావుకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ సవాల్
- సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశానికి హాజరు



నవతెలంగాణ-సంగారెడ్డి

పదేండ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ 11 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని మాజీ మంత్రి హరీశ్‌రావుకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అధ్యక్షతన సంగారెడ్డిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు గణేష్‌గడ్డ నుంచి సంగారెడ్డి వరకు భారీ ర్యాలీ నిర్వహించి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే రూ.18 వేల కోట్ల రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంపు లాంటి పథకాలు అమలు చేసినట్టు చెప్పారు. త్వరలో రైతుబంధు పథకాన్ని కూడా అమలు చేస్తామని ప్రకటించారు. తెలంగాణ వచ్చిన తర్వాత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని, వాటి వడ్డీల కింద నెలకు రూ.10వేల కోట్లు కడుతున్నట్టు చెప్పారు. కేసీఆర్ పదేండ్లలో 50వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 11 నెలలల్లోనే 50 వేల ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. మరోసారి కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. హరీశ్‌రావు, ఇతర నాయకులు పక్కచూపులు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్‌లో తండ్రి, కొడుకు, కూతురు తప్పా ఎవరూ మిగలరని తెలిపారు.

దేశ చరిత్రలో ఎన్నడూ చేయని విధంగా కుల గణన : మంత్రి దామోదర రాజనర్సింహా

దేశ చరిత్రలో ఎన్నడూ చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తున్నదని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవానికి వైద్య సేవలు అందించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం తెచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. 1375 రకాల చికిత్సలను కొత్తగా ఆరోగ్య శ్రీలో చేర్చినట్టు చెప్పారు. జాబ్ క్యాలెండర్ కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూ కాంగ్రెస్ పార్టీనే గెలిచే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే సంగారెడ్డి తో పాటు మెదక్, సిద్దిపేట జిల్లాలోనూ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐసీసీ చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు గిరిధర్ రెడ్డి, నీలం మధు, గాలి అనిల్ కుమార్, మాజీ మంత్రి చంద్రశేఖర్, సీడీసీ చైర్మెన్ రామ్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్ తోపాజి అనంత కిషన్ నాయకులు పాల్గొన్నారు.

మెయినాబాద్‌లో బీజేపీ ఎంపీల అరెస్టు, విడుదల

- లగచర్ల వెళ్తున్న డీకే అరుణ, ఈటల రాజేందర్‌ను అడ్డుకున్న పోలీసులు
- అరెస్టు చేసి నార్సింగి పీఎస్‌కు తరలింపు
- పోలీసుల తీరుపై ఎంపీల ఆగ్రహం
- పేదల భూములు లాక్కుంటూ.. సీఎం తమ్ముళ్ల దౌర్జన్యం : బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ
- కంది జైల్లో ఉన్న లగచర్ల బాధితులతో ములాఖత్





నవతెలంగాణ-మొయినాబాద్, సంగారెడ్డి

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఫార్మా భూ బాధితులను సోమవారం పరామర్శించడానికి వెళుతున్న బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్‌ను రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ 144 సెక్షన్ ఉన్న కారణంగా వెళ్లొద్దని పోలీసులు స్పష్టం చేశారు. దాంతో పోలీసుల తీరుపై ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గంలో తిరగనివ్వరా అంటూ పోలీసులపై మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రత్నం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిత్త వాతావరణం చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే పోలీసులు ఇద్దరు ఎంపీలను అక్కడి నుంచి నార్సింగి పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా చచ్చిపోయిందా అని ప్రశ్నించారు. కొడంగల్ రేవంత్‌రెడ్డి జాగిరా అని నిలదీశారు. సెక్షన్ 151 కింద నాయకులను అడ్డుకునే రైట్ ఉందని పోలీసులు స్పష్టం చేయడంతో పోలీసుల తీరును ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు.

కంది జైల్లో ఉన్న లగచర్ల బాధితులతో ఎంపీల ములాఖత్

సంగారెడ్డి జిల్లా కంది జైల్లో ఉన్న లగచర్ల బాధితులతో సోమవారం బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా డీకే అరుణ విలేకరులతో మాట్లాడుతూ.. లగచర్ల గ్రామం తన పార్లమెంట్ పరిధిలో ఉన్నప్పటికీ సందర్శించేందుకు ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. అక్కడి పరిస్థితులు నిజానిజాలు బయట ప్రపంచానికి తెలియకుండా ఆపేందుకు ముఖ్యమంత్రి ఎందుకంత తాపత్రయపడుతున్నారని అన్నారు.

ఘటన జరిగిన రోజు రాత్రి ముఖ్యమంత్రి తమ్ముడు, కాంగ్రెస్ కార్యకర్తలు రైతులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుంచి భూములు గుంజుకున్న విషయం వాస్తవం కదా అని ప్రశ్నించారు. గర్భిణీ మహిళా భర్తను కూడా తీసుకువచ్చి అందరిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రైతులను జైల్లో పెట్టి విచక్షణా రహితంగా కొట్టడం దారుణమన్నారు. రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తదని, వారి కుటుంబాలను కూడా కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, రాజేశ్వర్ రావ్ దేశ్పండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, డాక్టర్ రాజు గౌడ్, వెంకట నరసింహారెడ్డి సుభాష్ రెడ్డి, కొండాపు రంజగన్, ద్వారక రావి, మీనా గౌడ్, మందుల నాగరాజ్, దోమల విజయ్ కుమార్, మండల అధ్యక్షులు సదానంద్ చారి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్‌లో ర్యాగింగ్‌తో వైద్య విద్యార్థి మృతి

గాంధీనగర్ : ర్యాగింగ్ పేరుతో సీనియర్ల వేధింపులకు ఓ వైద్య విద్యార్థి బలైన ఘటన గుజరాత్‌లో జరిగింది. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పటాన్ జిల్లాలోని ధార్‌పూర్‌లోని జీఎంఇఆర్ఎస్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రికి చెందిన హాస్టల్‌లో ఈ ఘటన జరిగింది. సహ విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగా హాస్టల్‌కు వచ్చిన అనిల్ మెథానియా (18) తనని తాను పరిచయం చేసుకున్నాడు. అనంతరం ర్యాగింగ్ పేరుతో మూడు గంటల పాటు కదలకుండా నిలబడాల్సిందిగా సీనియర్లు ఆదేశించారు. కొంతసేపు తర్వాత అనిల్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతనిని ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా మరణించినట్టు వైద్యులు తెలిపారు. యాంటీ ర్యాగింగ్ బృందం ఈ ఘటనపై విచారణ చేపట్టిందని, సీనియర్లు వేధించినట్టు తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆస్పత్రి డీన్ డాక్టర్ హార్దిక్ షా తెలిపారు. విద్యార్థి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం పంపామని అన్నారు. అయితే ప్రమాదవశాత్తు మృతిగా కేసు నమోదు చేసినట్లు బలిసానా పోలీస్‌స్టేషన్‌కి చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.జూనియర్ విద్యార్థులను సుమారు మూడు గంటల పాటు నిల్చుని ఒక్కొక్కరిగా తమను తాము పరిచయం చేసుకోవాలని ఎనిమిది మంది సీనియర్ విద్యార్థుల బృందం వేధింపులకు గురిచేసినట్లు ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న మరో విద్యార్థి తెలిపారు. అనిల్ స్పృహతప్పి పడిపోయినట్లు తన మామయ్య నుండి ఫోన్ వచ్చిందని, ఆస్పత్రికి చేరుకునేసరికి చనిపోయినట్లు వైద్యులు తెలిపారని అనిల్ సోదరుడు ధర్మేంద్ర మెథానియా పేర్కొన్నారు.

ఇక రష్యాతో ప్రత్యక్ష యుద్ధమే !

- రంగంలోకి అమెరికన్ క్షిపణులు

వాషింగ్టన్ : మరో రెండు నెలల్లో దిగిపోనున్న బైడెన్ ప్రభుత్వం ఉక్రెయిన్ యుద్ధాన్ని మరింత ఎగదోసే చర్యలను ముమ్మరం చేసింది. శక్తివంతమైన అమెరికన్ దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యాపై ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అనుమతి ఇచ్చింది. అమెరికా అందించే దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యా నగరాలపై ఉపయోగించేందుకు అనుమతించడమంటే యుద్ధాన్ని మరింత విస్తరింపజేయడమే. ఈ చర్య ద్వారా ఉక్రెయిన్ యుద్ధం విస్తరింపజేయడమే అమెరికా ధ్యేయమని బైడెన్ ప్రభుత్వం చాటదలచుకుంది. అధికార బదలాయింపు ప్రక్రియ సాఫీగా సాగించే విషయమై అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌తో సమావేశమైన తర్వాత కొద్ది రోజులకే బైడెన్ ఈ చర్య తీసుకోవడం గమనార్హం.

శంకర్‌పల్లిలో భారీ చోరీ

- కౌన్సిలర్ ఇంట్లో 133 తులాల బంగారం, 80 తులాల వెండి అపహరణ
- కూతురి పెండ్లికి తెచ్చిన ఆభరణాలు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు. మున్సిపల్ కౌన్సిలర్ రాధాబాలకృష్ణ ఇంట్లో సుమారు 133 తులాల బంగారం, 80 తులాల వెండిని అపహరించారు. ఈ ఘటన ఆది వారం అర్ధరాత్రి జరిగింది. శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్ రాధాబాలకృష్ణ కూతురి వివాహం ఈ నెల 20వ తేదీన జరగనుంది. ఇందుకోసం బంగారం, వెండి ఆభరణాలు తీసుకొచ్చారు. ఆదివారం ఇంట్లో మెహందీ ఫంక్షన్ జరిగింది. పెండ్లి కూతురికి బంగారం, వెండి ఆభరణాలు పెట్టాలని చూస్తే 133తులాల బంగారం, 80 తులాలు వెండి ఆభరణాలు,రెండున్నర లక్షల రూపాయల నగదు కనిపించలేదు. దాంతో వెంటనే వారు శంకర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని నార్సింగి ఏసీపీ రమణగౌడ్, సీఐ హరిప్రసాద్‌రెడ్డి, శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. క్లూస్ టీమ్ ద్వారా ఆధారాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

బాలిక హత్య కేసులో నిందితుల అరెస్ట్

- ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తే ప్రధాన నిందితుడు
- స్నేహితుడితో కలిసి హత్య చేసిన చింటు
- వివరాలు వెల్లడించిన మియాపూర్ సీఐ క్రాంతి



(ఫైల్)

నవతెలంగాణ-మియాపూర్

ఇటీవల ఇంట్లో నుంచి వెళ్లిపోయి హత్యకు గురైన బాలిక కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన వ్యక్తే ప్రధాన నిందితుడిగా గుర్తించారు. అతనితో పాటు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధిం చిన వివరాలను మియాపూర్ సీఐ క్రాంతికుమార్ మీడియాకు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా మియాపూర్ పీఎస్ పరిధిలోని టేక్ అంజయ్యనగర్‌కి చెందిన ఐశ్వర్య(17)కు ఉప్పుగూడ ప్రాంతానికి చెందిన చింటూ అలియాస్ విగ్నేష్‌తో ఇన్‌స్టాగామ్‌లో పరిచయం ఏర్పడింది. ఇది కాస్తా ప్రేమగా మారింది. 20 రోజుల కిందట ఐశ్వర్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత తరచూ ఇంట్లో వారికి ఫోన్ చేసి మాట్లాడేది. ఈ నెల 8వ తేదీ నుంచి ఐశ్వర్య నుంచి కుటుంబ సభ్యులు ఫోన్ రాలేదు. దాంతో వారు మియాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. చింటు అనే వ్యక్తిపై తమకు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ నెల పదో తేదీన తాము పెండ్లి చేసుకున్నట్టు బాలిక కుటుంబ సభ్యులకు చింటు ఫొటోలు పోస్టు చేశాడు. కానీ, చింటు తన స్నేహితుడు సాకేత్, సాకేత్ భార్య కల్యాణితో కలిసి ఐశ్వర్యను హత్య చేశారు. పథకం ప్రకారం తుక్కుగూడలోని ఓ ఇండ్రస్టియల్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ కంపెనీ పరిసర ప్రాంతంలో ఐశ్వర్యను హత్య చేశారు. సోమవారం ఐశ్వర్య మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు.. చింటుతోపాటు అతనికి సహకరించి సాకేత్, కల్యాణిని అరెస్టు చేశారు. తదుపరి విచారణ జరుగుతుందని, పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని సీఐ తెలిపారు. మియాపూర్ పోలీసులు వేగంగా స్పందించి ఉంటే తమ అమ్మాయి బతికి ఉండేదని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాలిక అదృశ్యం విషయం కూడా గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక యువజన సంఘం నాయకుడు కలగజేసుకున్న తరువాతే పోలీసులు స్పందించినట్టు సమాచారం.

చురుగ్గా నిమ్జ్ భూ సేకరణ



నవతెలంగాణ-న్యాల్‌కల్

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని న్యామతబాద్‌లో నిమ్జ్ భూసేకరణ ప్రక్రియ చురుగ్గా కొనసాగుతున్నది. వారం రోజులుగా పట్టా, గౌటాన్ 400 ఎకరాలకు పైగా భూములను సేకరించినట్టు సంబంధిత అధికారులు చెప్పారు. సోమవారం జరిగిన సర్వేలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రావు, సర్వేయరు లాల్‌సింగ్, నర్సింలు, రైతులు నాగేష్, శివశంకర్ తదితరులున్నారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయసుపై ధ్రువీకరించని కేంద్రం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏండ్లకు పెంచుతున్నట్టు వచ్చిన వార్తలపై కేంద్రప్రభుత్వం ఇంకా ధ్రువీకరించలేదు. తమకు ఇప్పటివరకూ ఎటువంటి సమాచారం అందలేదని సంబంధిత అధికారులు, ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి.

బిజినెస్

వృద్ధి 6.3 శాతమే..! : మోర్గాన్ స్టాన్లే




న్యూఢిల్లీ : భారత జీడీపీ అంచనాలకు గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లే కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో దేశ వృద్ధి 6.3 శాతానికే పరిమితం కావొచ్చని 2025 ఇండియా ఎనామిక్ అవుట్‌లుక్ రిపోర్ట్‌లో వెల్లడించింది. 2024-25లో భారత జీడీపీ 6.7 శాతానికి పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం 7 శాతంగా అంచనా వేసింది. ద్వితీయార్థంలో 6.7-6.8 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని పేర్కొంది. వచ్చే 2026-27లోనూ భారత జీడీపీ 6.5 శాతంగా ఉండొచ్చని మోర్గాన్ స్టాన్లే గ్రూప్ రీసెర్చ్ ఇండియా చీఫ్ ఎకనామిస్ట్ ఉపాసన చ్రచ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ వ్యయాలు, వ్యవసాయ రంగంలో వృద్ధి ఉండొచ్చన్నారు. అంతర్జాతీయంగా టారిఫ్ విధానాలకు సంబంధించి అనిశ్చిత్తి నెలకొన్న నేపథ్యంలో ఎగుమతుల వృద్ధిపై ప్రభావం ఉండొచ్చని భావిస్తున్నామన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ కీలక వృద్ధి రేటు 40 నెలల కనిష్టానికి పడిపోయిన విషయాన్ని మోర్గాన్ స్టాన్లే గుర్తు చేసింది. డిసెంబర్‌లో జరగనున్న ఆర్‌బీఐ ఎంపీసీ భేటీలోనూ వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చని అంచనా వేసింది. టారిఫ్ విధానాల ప్రభావంతో గ్లోబల్ కమోడిటీ ధరలు పెరగొచ్చని పేర్కొంది.

20 జిల్లాల్లో నెట్‌వర్క్ అప్‌గ్రేడ్ : విఐ వెల్లడి

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లోని 20 జిల్లాల్లో నెట్‌వర్క్‌ను మెరుగుపర్చినట్లు వొడాఫోన్ ఐడియా (విఐ) తెలిపింది. హైదరాబాద్, విజయ వాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దు టూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450 పైగా సైట్లలో సమర్థమంతమైన 900 మెగా హెడ్జెస్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపింది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల విఐ వినియో గదారులు మెరుగైన నెట్‌వర్క్ అనుభవాన్ని పొందగలుగుతారని పేర్కొంది.

భారంగా బ్యాంక్‌ల వడ్డీ రేట్లు

- తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి : ఎస్‌బీఐ కాన్‌క్లేవ్‌లో మంత్రి సీతారామన్



ముంబయి : ప్రస్తుతం బ్యాంక్‌ల వడ్డీ రేట్లు రుణ గ్రహీతలపై భారంగా ఉన్నాయని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వ్యాపారాలు విస్తరించడానికి ప్రయత్నిస్తున్న వేళ మరింత సరసమైన రేట్లు అవసరమని పేర్కొన్నారు. సోమవారం ముంబయిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిజినెస్ అండ్ ఎకనామిక్ కాన్‌క్లేవ్‌లో మంత్రి మాట్లాడుతూ.. అధిక వడ్డీ రేట్లు ఎంత ఒత్తిడితో కూడుకున్నవని.. తగ్గించడానికి బ్యాంక్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు అభివృద్ధి, సామర్థ్యాలు పెంచుకోవాలని భావిస్తున్న వేళ వడ్డీ రేట్లు సరసమైనవిగా ఉండాలన్నారు. దేశీయ, ప్రపంచ సవాళ్లను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందన్నారు. మితిమీరిన ఆందోళన పడాల్సిందేమీ లేదన్నారు. సరఫరా, డిమాండ్‌లో నెలకొన్న అస్థిరత వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతోందన్నారు. బ్యాంక్‌లు తప్పుడు ఉత్పత్తులను విక్రయించరాదని.. వాటి కట్టడిపై దృష్టి సారించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. అనైతిక పద్ధతులను ప్రోత్సహించకుండా ఉండటానికి సిబ్బంది ప్రోత్సాహకాలను జాగ్రత్తగా రూపొందించాలన్నారు.

ఎస్‌బీఐ నుంచి మరో 500 శాఖలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వచ్చే మార్చి ముగింపు నాటికి మరో 500 శాఖలను ఏర్పాటు చేయనుందని మంత్రి సీతారామన్ అన్నారు. ఎస్‌బీఐ 100వ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి .. 1921లో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేసి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐబీఐగా ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీన్ని 1955లో ఎస్‌బీఐ మార్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 22,500 శాఖలను కలిగి ఉండగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 23వేలుకు చేర్చనున్నట్లు తెలిపారు. 1921లో ఎస్‌బీఐ కేవలం 250 శాఖలను మాత్రమే కలిగి ఉంది. ప్రస్తుతం ఆ సంఖ్య 90 రెట్లు పెరిగింది. దేశంలో 65,000 పైగా ఎటీఎం కేంద్రాలను కలిగి ఉంది. 50 కోట్ల పైగా ఖాతాదారులు కలిగిన ఎస్‌బీఐ దేశ మొత్తం డిపాజిట్లలో 22.4 శాతం వాటాను కలిగి ఉంది.

2.2 కోట్ల అనుమానస్పద లావాదేవీల కట్టడి : మీషో వెల్లడి

హైదరాబాద్ : ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ మీషో గడిచిన 12 నెలల్లో 2.2 కోట్ల మోసపూరిత లావాదేవీలను నిరోధించినట్లు మీషో వెల్లడించింది. తన 'ట్రస్ట్ అస్యూరెన్స్ రిపోర్ట్' రెండవ ఎడిషన్‌ను సోమవారం ఆవిష్కరించింది. ఇది తమ సంస్థ భద్రత, వినియోగదారు విశ్వాసాన్ని పెంపొందించడానికి నిరంతర ప్రయత్నాలకు దోహదం చేస్తుందని పేర్కొంది. ఇది 13 లక్షల మోసపు ఆర్డర్‌లను నిరోధించడంలో సహాయపడిందని మీషో జనరల్ మేనేజర్ సౌరభ్ పాండే పేర్కొన్నారు. పన్నెండు కేసుల్లో ఎఫ్‌ఐఆర్‌ను కూడా నమోదు చేశామన్నారు.

ఎవెక్సియా రెవెన్యూలో వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో రూ.0.69 కోట్ల నికర లాభాలు నమోదు చేసినట్లు ఎవెక్సియా లైఫ్‌కేర్ తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.0.20 కోట్ల లాభాలు ఆర్జించింది. అదే సమయంలో రూ.10.48 కోట్లుగా ఉన్న అమ్మకాలు.. గడిచిన క్యూ2లో 154.87 శాతం వృద్ధితో రూ.26.71 కోట్ల విక్రయాలు చేసింది.

రాతీ స్టీల్‌కు రూ.7 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రాతీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ (ఆర్ఎస్‌పిఎల్) 6.94 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1.79 కోట్ల లాభాలు ప్రకటించింది. అదే సమయంలో రూ.148.94 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో రూ.121.84 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది.



రామ్‌రాజ్ కాటన్ బ్రాండ్ అంబాసీడర్‌గా అభిషేక్ బచ్చన్

హైదరాబాద్ : రామ్‌రాజ్ కాటన్ తన బ్రాండ్ అంబాసీడర్‌గా బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్‌ను నియమించుకుంది. దీంతో భవిష్యత్తులోని తమ ప్రకటనల్లో అభిషేక్ కనబడనున్నారని ఆ సంస్థ ఫౌండర్ కెఆర్ నాగరాజన్ తెలిపారు.

ఇన్వెస్టర్లకు హార్డ్విన్ ఇండియా బోనస్ షేర్లు

Hardwyn
Since 1965
Perfection Redefined

ముంబయి : స్మాల్ క్యాప్ కంపెనీ హార్డ్విన్ ఇండియా తమ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లను ప్రకటించింది. 2024-25 సెప్టెంబర్ త్రైమాసిక (క్యూ2) ఫలితాల సందర్భంగా 2:5 షేర్లను అందించనున్నట్లు తెలిపింది. దీంతో రికార్డ్ తేది నాటికి ఐదు షేర్లు కలిగిన ఇన్వెస్టర్లకు అదనంగా రెండు షేర్లను కేటాయిం చనుంది. గడిచిన క్యూ2లో 173 శాతం పెరిగి రూ.4.04 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1.48 కోట్ల లాభాలు నమోదు చేసింది.